
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
శుక్రవారం 18 ఆగస్టు 2017 | 16



టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గురువారం పట్టణంలో విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అడిగారు. మహిళలు ఆయనకు హారతి ఇచ్చి తిలకం దిద్ది అపూర్వ స్వాగతం పలికారు.



వ్యూహాలకు పదును

నంద్యాల ఉప సమరం వ్యూహాలతో వేడెక్కుతోంది. ఓటరు తీర్పునకు గడువు ఇంక ఆరు రోజులే. మరో నాలుగు రోజుల్లో ప్రచార పర్వానికి తెర పడుతుంది. ఈ సమయం ఎంతో కీలకం. అభ్యర్థులు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. ముఖ్యనాయకులు మాత్రం తెర వెనుక మంత్రాంగం నడుపుతున్నారు. వైసీపీ అధినేత జగన్ పగలు రోడ్‌షోలో ప్రచారం చేస్తూనే.. రాత్రి పూట కీలక నాయకులతో రహస్యంగా భేటీ అవుతున్నారు. సీఎం చంద్రబాబు పాలనలో బిజీగా ఉంటూనే.. అమరావతి కేంద్రంగా వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇందులో భాగంగానే మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డిని గురువారం పార్టీలోకి ఆహ్వానించారు. నంద్యాల ఉప సమరంలో వైసీపీ రాజకీయ సలహాదారు పీకే వ్యూహాలు ఫలిస్తాయా? చంద్రబాబు అనుభవం, అభివృద్ధి గెలిపిస్తాయా? ఎక్కడ చూసినా వీటిపైనే చర్చ సాగుతోంది.




దూసుకు పోతున్న ప్రధాన పార్టీలు.. ఇంటింటి ప్రచారంలో అభ్యర్థులు

ఓటర్లను ఆకర్షించే ఎత్తుల్లో వ్యూహకర్తలు.. అమరావతి నుంచి చంద్రబాబు

జగన్ రహస్య భేటీల ఆంతర్యమేమిటో?.. నంద్యాలలో పీకే వ్యూహం ఫలించేనా?

చాపకింద నీరులా అధికారపార్టీ.. ప్రచారానికి గడువు నాలుగు రోజులే

6



16

చంద్రబాబు పర్యటన ఖరారు

రేపటి నుంచి రెండు రోజులు నియోజకవర్గంలో ప్రచారం

రోడ్‌షోలు, ప్రసంగాలతో బిజీబిజీ

ఏర్పాట్లు చేస్తున్న నాయకులు



గంగులకు పార్టీ కండువా వేసి టీడీపీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబు

గంగుల చేరికతో టీడీపీలో పెరిగిన ధీమా

2

టీడీపీకి కలిసి వస్తుందని పరిశీలకుల అంచనా

నంద్యాల, గోస్పాడులో ప్రతాపరెడ్డికి పట్టు

శిల్పా భూ కబ్జాదారు

దళితులకు అన్యాయం చేశారు.. ఉప ఎన్నికలో తగిన బుద్ధి చెప్పాలి

డిపాజిట్ కూడా దక్కకూడదు.. దళిత సంఘాల పిలుపు

నంద్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన

వివరాలు మెయిన్‌లో..



7



నంద్యాల అభివృద్ధి నాకు వదిలేయండి

సీఎం వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు కాలేదు

వైసీపీ అధినేత జగన్

మృత్యు కుహరాలు

నోర్లు తెరుచుకున్న బోర్లు

మూసేయడంలో నిర్లక్ష్యం

కథనం 16లో..

వాన లోటు.. డ్రిప్పుకు పోటు

2

లక్ష్యం 20,500 హెక్టార్లు

12,218 హెక్టార్లకే దరఖాస్తులు



వాన లోటు.. డ్రిప్పుకు పోటు

కర్నూలు(అగ్రికల్చర్): వరుసగా మూడేళ్ల నుంచి వర్షాభావం వల్ల జిల్లాలో బోర్లు అడుగంటుతున్నాయి. అయితే పంటల సాగుకు డ్రిప్పు పరికరాలు విని యోగించమని రైతులను ఒప్పించేందుకు ఏపీఎంఐపీ అధికారులు ఇబ్బందిపడుతున్నారు. దేనికంటే బోర్లు ఎండిపోయిన తరుణంలో డ్రిప్పు వల్ల మాత్రం ఏం ప్రయోజనమని రైతులు వాస్తవ దృష్టితో అంటున్నారు. ఈ సంవత్సరం జిల్లాలో 20,500 హెక్టార్ల పొలంలో డ్రిప్పు పరికరాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. దీంతో డ్రిప్పు ఏర్పాటు చేసుకోమని మాత్రం రైతులను బతిమిలాడాల్సి వస్తోందని ఏపీఎంఐపీ అధికారులు వాపోతున్నారు. ఏ గ్రామానికి వెళ్లినా బోర్లలో నీళ్లు లేవు.. డ్రిప్పు పరికరాలు ఏర్పాటు చేసుకొని ఏం చేస్తామని రైతులు డ్రిప్పు అధికారులు అంటున్నారు. జిల్లాకు ఇచ్చిన లక్ష్యం ప్రకారం 20,500 హెక్టార్లలో డ్రిప్పు ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ ఇప్పటి దాకా 12,218 హెక్టార్లలో మాత్రమే ఏర్పాటు చేయడానికి దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెబుతున్నారు. ఇందులో కూడా ఎన్ని హెక్టార్లకు డ్రిప్పు ఏర్పాటయ్యేదీ ఇప్పుడే చెప్పలేమని అంటున్నారు. డ్రిప్పు వ్యవసాయం చేయడానికైనా వర్షాలు కురిసి బోర్లకు సమృద్ధిగా నీరు రావాలి కదా? లేకపోతే డ్రిప్పు ఏర్పాటుకు రైతులు ఎందుకు సిద్ధపడతారని అధికారులు అంటున్నారు.

జిల్లాలో డ్రిప్పు లక్ష్యం.. వివరాలు

కంపెనీ	లక్ష్యం (హెక్టార్లు)	దరఖాస్తులు అందిన విస్తీర్ణం
ఇపీసీ	700	443.16
జెయిన్	3000	1934.5
ఎంటిల్	500	436.9
ప్రీమియర్	800	610.16
రుంగాట్	500	136.15
నాగార్జున	500	414.97
గోదావరి	1000	608.41
ఫినోలెక్స్	1500	1098
సిగ్నెట్	1500	848.3
అక్షయ	1000	913
కెప్టెన్	500	212
మిగిలినవి	10700	8000
మొత్తం	20500	12218

బోర్లలో నీటి నిల్వ తగ్గుతోంది

వర్షాభావం వల్ల బోర్లలో నీటి నిల్వ తగ్గుతోంది. ఈ కారణం వల్లనే రైతులు డ్రిప్పు ఏర్పాటుకు ముందుకు రావడం లేదు. అయితే భవిష్యత్తులో బోర్లకు నీళ్లొస్తాయని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

- శ్రీనివాసులు, పీడీ

చంద్రన్న రైతు క్షేత్రాలపై అవగాహన కల్పించండి

వ్యవసాయ శాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ

కర్నూలు(అగ్రికల్చర్): రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేలా చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. సమగ్ర పంటల సాగులో రైతును శాస్త్రీయ పరంగా నిష్ణాతుడిని చేసి ఆచరించాల్సిన శాస్త్రీయ పద్ధతులను నిర్ధారించే పరిజ్ఞానాన్ని అందించడం, ఆర్థికంగా నిర్ణయాత్మక శక్తిని పెంచడం పర్యావరణాన్ని కాపాడటం వంటి ప్రాధాన్యతలు రైతుక్షేత్రం ముఖ్య ఉద్దేశాలని జేడీ తెలిపారు. ప్రతి మండలంలో వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణాధికారి 10 హెక్టార్ల చొప్పున మండలంలోని ముఖ్యమైన పంటను ఎంచుకొని రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తామని జేడీ తెలిపారు. పంట దిగుబడులు సాధించేందుకు మెలకువలు నేర్పడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ఇందులో జింక్ సల్ఫేట్ జిప్సం పురుగు మందులు, సేంద్రీయ ఎరువులను 50 శాతం సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని జేడీ తెలిపారు.

ప్రశాంత్ కిశోర్ ఎక్కడున్నారో జగన్ చెప్పాలి

- జగన్‌ను ఆదర్శంగా తీసుకోమని విజయమ్మ చెబుతారా?
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య

కర్నూలు(కార్పొరేషన్): జగన్ నియంత పోకడలు నచ్చక ప్రశాంత్‌కిశోర్ పారిపోయారనీ, ఇప్పుడు ఆయన ఎక్కడున్నదీ జగన్ చెప్పగలరా? అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ వర్లరామయ్య అన్నారు. గురువారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వైసీపీ రాజకీయ సలహాదారుగా వచ్చిన ప్రశాంత్ కిశోర్ కొద్ది రోజుల్లోనే జగన్ నియంతృత్వ ధోరణి నచ్చక పారిపోయారని వర్లరామయ్య అన్నారు. జగన్ హైదరాబాద్‌కు వస్తే తన సీఎం పదవికి ముప్పు వస్తుందని వైఎస్ భయపడి బెంగుళూరులోనే ఉంచేవారని రామయ్య తెలిపారు. జగన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోమని తల్లి విజయమ్మతో గానీ, బాబాయి వైఎస్ వివేకానందరెడ్డితోగానీ జగన్ చెప్పించగలరా? అని రామయ్య ప్రశ్నించారు.



మాట్లాడుతున్న వర్లరామయ్య

ఆయన లాంటి అవినీతిమయమైన, నేరపూరిత జీవితాన్ని ఆదర్శంగా తీసుకోమని ఎవ్వరూ చెప్పరని రామయ్య అన్నారు. జగన్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని వర్ల రామయ్య తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు అల్లాబకాష్, బాబురాజ్, మహేశ్ గౌడ్, నంద్యాల నాగేంద్ర, హనుమంతరావు చౌదరి పాల్గొన్నారు.

ఎన్నిక నిష్పక్షపాతంగా నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్

కర్నూలు(న్యూసిటీ): నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎస్. సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్ జెట్టీ, నంద్యాల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సీఈవో మాట్లాడుతూ పోలింగ్ ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నిక సంఘం సూచించిన ఆదేశాల మేరకు ప్రతిష్ట ఏర్పాట్లతో పోలింగ్ ప్రక్రియను లైవ్ వెబ్ క్యాస్టింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బీఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, ఐడియా లేదా జియో నెట్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్ట్ చేయాలన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంప్ ఏర్పాటు చేయాలని, యుద్ధ ప్రాతిపదికన సిమెంట్ కాంక్రీట్ ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. దీంతో పాటు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్ల జాబితాపై ఫిర్యాదుల మేరకు విచారించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అధిక వర్షాలు, వరదలు సంభవించినా పోలింగ్ ప్రక్రియకు అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న భన్వర్‌లాల్, పాల్గొన్న అధికారులు

సరిహద్దు ప్రాంతాల్లోని చెక్‌పోస్టులను పటిష్టం చేసి అక్రమ మద్యం, నగదు రవాణాను సీజ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాలన్నారు. అనంతరం కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఓటర్ల జాబితాపై ఈనెల 5వ తేదీ వరకు స్వీకరించిన దరఖాస్తులు, ఫిర్యాదులను పరిశీలించాలన్నారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 250 పోలింగ్ స్టేషన్లకుగానూ 191 పోలింగ్‌స్టేషన్లలో బీఎస్ఎన్ఎల్, 64 పోలింగ్ స్టేషన్లలో ఎయిర్ టెల్, జియో ద్వారా లైవ్ వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. మొదటి విడత ఇంజనీరింగ్ విద్యార్థులకు వెబ్‌కాస్టింగ్ శిక్షణ పూర్తయిందని సీఈఓలు తెలిపారు. ఓటరు స్లిప్‌ల పంపిణీ 85 శాతం పూర్తయిందని, మిగిలినది శుక్రవారం సాయంత్రంలోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 77 పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్‌ల ర్యాంప్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈవీఎం, వీవీప్యాట్‌లకు సంబంధించి 7 మంది టెక్నిషియన్ల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చామని, పోలింగ్ రోజు మరో 25 మంది టెక్నీషియన్లు హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. ఎస్పీ గోపినాథ్ జెట్టీ మాట్లాడుతూ ఇప్పటికే 2 కంపెనీల కేంద్ర పోలీస్ బలగాలను నంద్యాలకు పంపామన్నారు. మరో 6 కంపెనీల పోలీస్ బలగాలను సోమవారం జిల్లా కేంద్రానికి చేరుకుంటాయన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెండో జేసీ రామస్వామి, అధికారులు పాల్గొన్నారు.

గంగుల చేరికతో పెరిగిన గెలుపు ధీమా

- టీడీపీకి కలిసి వస్తుందని పరిశీలకుల అంచనా
- గోస్పాడు మండలంతో పాటు .. నంద్యాల పట్టణంలో గంగుల ప్రతాపరెడ్డికి ప్రత్యేక పట్టు

నంద్యాల: నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యుడు, ఆళ్ళగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల ప్రతాప్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలోకి చేరడం ఉప ఎన్నిక గెలుపులో ఆ పార్టీకి కలిసి వచ్చే అవకాశం ఉంది. టీడీపీ, వైసీపీలు నంద్యాల ఉప ఎన్నికను సవాల్‌గా తీసుకున్నాయి. పట్టణంలో, గ్రామాల్లో వాడి, వేడిగా ప్రచారం సాగుతోంది. వైసీపీ అధ్యక్షుడు జగన్ ఏకంగా ప్రచారం చివరి రోజు వరకు నంద్యాలలోనే ఉంటానని ప్రకటించారు. నిత్యం రోడ్‌షోలు, జనంతో సమావేశాల్లో ఆయన బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో గంగుల టీడీపీలో చేరారు. దీంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ఎన్నికల నోటిఫికేషన్ రాకమునుపు నంద్యాల టికెట్ విషయంపై కొందరు గంగుల ప్రతాప్‌రెడ్డిని నేరుగా జగన్ వద్దకు తీసుకెళ్ళారు. అయితే పార్టీలో చేరిక విషయంపై తేలకపోవడం, ఆ తర్వాత శిల్పా మోహన్‌రెడ్డి టీడీపీ నుంచి బయటకు రావడం, వైసీపీలో చేరి అభ్యర్థిగా పోటీకి నిలబడటం చకచకా జరిగిపోయాయి. నంద్యాలలో విజయం సాధించేందుకు టీడీపీ, వైసీపీలు ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులకు గాలం వేస్తూ వచ్చాయి. 1991లో నంద్యాల ఎంపీగా గంగుల ప్రతాపరెడ్డి దాదాపు 1.87 లక్షల భారీ మెజార్టీతో గెలుపొందారు. అంతకు ముందు 1980లో తన తండ్రి తిమ్మారెడ్డి మరణంతో జరిగిన ఉప ఎన్నికలో ప్రతాపరెడ్డి మొదటిసారిగా ఆళ్ళగడ్డ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1985లో, 2004లో కూడా గంగుల ప్రతాపరెడ్డి ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఫ్యాక్షన్ రాజకీయాల పుట్టినిల్లుగా పేరుగాంచిన ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో భూమా, గంగుల కుటుంబాల మధ్యే అన్ని ఘర్షణలు నడిచాయి. 2014 ఎన్నికలకు ముందు ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితుల వల్ల గంగుల ప్రభాకర్‌రెడ్డి టీడీపీలో చేరారు. అప్పటికి వైసీపీ నేతలుగా భూమా నాగిరెడ్డి, భూమా శోభానాగిరెడ్డి ఉన్నారు. శోభానాగిరెడ్డి మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా ఎన్నికలో పోటీ చేయాలని గంగుల ప్రభాకర్‌రెడ్డి భావించినప్పటికీ అధినాయకత్వం గత సాంప్రదాయం ప్రకారం పోటీకి నిలపలేదు. భూమా అఖిలప్రియ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2016లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన భూమా నాగిరెడ్డి, భూమా అఖిల ప్రియ టీడీపీలోకి చేరారు. దీంతో ఆళ్ళగడ్డలో గంగుల, భూమావర్గాలు రెండూ అధికార తెలుగుదేశం పార్టీలో కొనసాగాయి. అయితే భూమా చేరిక అనంతరం తమను పట్టించు కోలేదంటూ అసంతృప్తితో గంగుల ప్రభాకర్ రెడ్డి టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వైసీపీలో చేరిన వెంటనే ఆ పార్టీ అధినాయకత్వం గంగుల ప్రభాకర్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తుపై తన అనుచర గణంతో సమావేశమవుతూ వచ్చారు. భూమా మరణానంతరం నంద్యాల ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వైసీపీ అభ్యర్థిగా గంగుల ప్రతాపరెడ్డిని పార్టీలో చేర్చుకొని అవకాశం ఇవ్వవచ్చని జోరుగా ప్రచారం జరిగింది. ఇందుకు జగన్‌తో ప్రతాపరెడ్డి భేటీ కావడం కూడా కారణం. అయితే టీడీపీకి గుడ్‌బై చెప్పిన శిల్పాను వైసీపీ తమ అభ్యర్థిగా నిలబెట్టడంతో గంగుల ప్రతాప్‌రెడ్డి వ్యవహారం మరుగునపడింది.

టీడీపీకి కలిసి వస్తుందని పరిశీలకుల అంచనా..

నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో గంగుల ప్రతాప్‌రెడ్డి ఊహించని విధంగా టీడీపీలోకి చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. 2004 నుంచి 2009 వరకు ఆళ్ళగడ్డ ఎమ్మెల్యేగా గంగుల ప్రతాప్ రెడ్డి వ్యవహరించారు. అదే సమయంలో ప్రస్తుతం నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలం అప్పట్లో ఆళ్ళగడ్డ పరిధిలో ఉండేది. ఎమ్మెల్యేగా గంగుల ప్రతాపరెడ్డి హయంలో గోస్పాడు అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించారు. గోస్పాడు మండలం నుంచి గంగుల ప్రతాపరెడ్డి తన ముఖ్య అనుచరులకు నామినేటెడ్ పదవులు ఇప్పించడంలో కూడా సక్సెస్ అయ్యారు. అలాగే గంగుల ప్రతాప్ రెడ్డి నంద్యాల పట్టణంలోని వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. సీఎం సమక్షంలో గంగుల ప్రతాప్‌రెడ్డి, ఆయన సోదరుడు సుదర్శన్‌రెడ్డి, కుమారులు ఫణి కృష్ణారెడ్డి, భరత్‌రెడ్డి, కాటన్ బోర్డు మాజీ మెంబర్ చింతకుంట్ల శ్రీనివాస రెడ్డి, సీనియర్ నేత సీపీ రామకృష్ణారెడ్డి టీడీపీలో చేరారు. వీరిలో భూమా కుటుంబానికి సీపీ రామ కృష్ణారెడ్డి, చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి సమీప బంధువులు కావడం, ఉప ఎన్నికలో గోస్పా డు మండలంలో తమకు మరింత కలిసి వచ్చే అంశమని టీడీపీ శ్రేణులు అంచనా వేస్తున్నాయి.



గంగుల ప్రతాప్‌రెడ్డి

గంగుల చేరికను మంత్రి అఖిలప్రియ వ్యతిరేకించకపోవడం, పార్టీలో తన ప్రాధాన్యత, భవిష్యత్ మొత్తం సీఎం చంద్రబాబు నాయుడు చూసుకుంటారని ధీమా వ్యక్తం చేయడంతో ఉప ఎన్నికలో టీడీపీ విజయం నల్లేరుపై బండి నడకేనని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

కానిస్టేబుళ్లు పోలీసుశాఖకు పునాది

● రాయలసీమ ఐజీ ఇక్బాల్



మాట్లాడుతున్న రాయలసీమ రేంజ్ ఐజీ ఇక్బాల్

కర్నూలు: కానిస్టేబుళ్లు పోలీసుశాఖకు పునాదుల్లాంటి వారని రాయలసీమ రేంజ్ ఐజీ ఇక్బాల్ పేర్కొన్నారు. నగర సమీపంలో దిన్నెదేవరపాడు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో 2017-18 బ్యాచ్‌కు చెందిన 173 మందికి 9 నెలల శిక్షణను ఆయనతో పాటు ఎస్పీ గోపినాథ్ జెట్టీ గురువారం ప్రారంభించారు. ట్రైనీ కానిస్టేబుళ్ల విద్యార్హతలు, లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. బాధితులు పోలీస్‌స్టేషన్లను ఆశ్రయించినప్పుడు వారితో మర్యాదగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులను వెంటనే దగ్గరలోని ఆస్పత్రుల్లో చేర్పించిన వారికి ఏ ఇబ్బందులు ఉండవన్న భావన ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ షేక్షావలి, డీఎస్పీ రమణమూర్తి, డీటీసీ వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రాజు, సీఐలు మహేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, ఆర్ఐ శివారెడ్డి, ఎస్సైలు, ఆర్ఎస్సై రమేష్, డీటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

దౌర్జన్యంగా పొలం దున్నేశారు

● పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

డోన్(రూరల్): మండలంలోని చిన్నమల్కాపురం గ్రామ సమీపంలో ఉన్న తన పొలంలో వేసిన మొక్కలను ట్రాక్టర్‌తో దౌర్జన్యంగా దున్నేశారని ఆ గ్రామ రైతు ఎరుకలరెడ్డి వాపోయారు. తన పొలంలో టేకు, కానుగ మొక్కలను వేశానని బాధితుడు తెలిపారు. కూలీలను పెట్టి 200 దాకా మొక్కలు నాటామని, తనకు గిట్టని వ్యక్తి గురువారం తెల్లవారుజామున ఎవరూ లేని సమయంలో ట్రాక్టర్ పెట్టి మొక్కలను దున్నేయడంతో రూ. 30వేల దాకా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. దీనిపై రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎరుకలరెడ్డి తెలిపారు.



దున్నేసిన మొక్కలను చూపుతున్న బాధితుడు

వేర్వేరు చోట్ల రూ.3.12 లక్షల స్వాధీనం

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికలో భాగంగా పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో రూ.3.12 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం స్థానిక మూలమఠం చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో ఆత్మకూరుకు చెందిన సునీల్ కుమార్ వద్ద ఉన్న రూ. 2.47 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. నగదుకు ఎలాంటి బిల్లులు లేకపోవడంతో పంచనామా నిర్వహించి ఎస్ఎస్‌టీ టీంఎస్ ఆర్‌బీసీ ఏఈ షబరీస్‌కు ముట్టజెప్పారు. మండలంలోని అబాండం తాండకు చెందిన వైసీపీ నాయకుడు శ్రీనివాసరెడ్డి ఇంట్లో తాలుకా పోలీసులు దాడులు నిర్వహించారు. రూ.65 వేలను వైసీపీ కరపత్రాలు, బ్యానర్లు, జెండాలను స్వాధీనం చేసుకొని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి మల్లికార్జునకు అప్పజెప్పారు. దాడుల్లో తాలుకా ఎస్ఐ రమేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



నగదును ఎన్నికల అధికారులకు అప్పగిస్తున్న పోలీసులు

ఉప ఎన్నిక బందోబస్తుకు కేంద్ర బలగాలు: డీఎస్పీ



కవాత్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాల పోలీసులు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల బందోబస్తుకు కేంద్ర బలగాల సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారని నంద్యాల డీఎస్పీ గోపాలకృష్ణ తెలిపారు. గురువారం ప్రత్యేక కేంద్ర బలగాల సిబ్బంది పట్టణ వీధుల్లో కవాత్ నిర్వహించారు. కవాత్‌లో సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య



భారతి (ఫైల్)

కర్నూలు: కర్నూలు గణేష్‌నగర్‌లో భారతి (24) అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. భారతికి 2015లో బెళగల్ మండలం కొత్తకోటకు చెందిన చక్రవర్తితో పెళ్లైంది. వీరి మధ్య మనస్పర్థలు రావడంతో ఈ ఏడాది జనవరిలో విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి భారతి గణేష్‌నగర్‌లో తన తల్లిదండ్రుల దగ్గర ఉంటోంది. గురువారం తల్లి లక్ష్మీదేవి ఆసుపత్రికి వెళ్లింది. తిరిగి మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూసేసరిని ఇంట్లో భారతి ఉరి వేసుకొని కనిపించింది. స్థానికుల సహాయంతో భారతిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మూడో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా విడాకులు తీసుకున్న తర్వాత భారతి పరధ్యానంగా ఉండేదని తల్లి లక్ష్మిదేవి పోలీసులకు చెప్పారు.

'ప్రాణాంతక వ్యాధికి ఎంఆర్‌తో రక్షణ'

బండిఆత్మకూరు: ప్రాణాంతక వ్యాధి మీజిల్స్, రూబెల్లా (తట్టు) వ్యాధికి ఎంఆర్ వ్యాక్సిన్ ద్వారా రక్షణ పొందవచ్చునని డాక్టర్లు నటరాజ్, కాంతారావు నాయక్ సూచించారు. గురువారం స్థానిక జ్యోతి హైస్కూల్‌లో కరస్పాండెంట్ బలరామిరెడ్డి నేతృత్వంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ వేయించ వచ్చన్నారు. వ్యాక్సిన్ పట్ల ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యాక్సిన్ ఈ నెల 30వ తేదీ వరకు వేస్తారని, తల్లిదండ్రులు వారి పిల్లలకు విధిగా వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆయాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'బ్రాహ్మణ కార్పొరేషన్ చంద్రబాబు పుణ్యమే'


మాట్లాడుతున్న భరద్వాజ శర్మ

బండిఆత్మకూరు: రాష్ట్రంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని నంద్యాల టీడీపీ నాయకులు చిట్టిబొట్ల భరద్వాజశర్మ, అనుపూరు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. గురువారం వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బ్రాహ్మణుల గురించి ఎవరూ పట్టించుకోలేదని, ప్రస్తుత సీఎం చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి ఆత్మ బంధువుగా నిలి చారని కొనియాడారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రస్తుత చైర్మన్ వేమూరి ఆనంద సూర్య అప్పట్లో వస్తున్నా మీ కోసం పాదయాత్రలో బ్రాహ్మణుల సమస్యలను విన్నవించటం వల్లనే నేడు కార్పొరేషన్ ఇచ్చారని పేర్కొన్నారు. పదవి కోల్పోయిన ఐవైఆర్ కృష్ణారావు ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేయటం తగదని హితవు పలికారు. నంద్యాల ఉప ఎన్నికలో బ్రాహ్మణుల ఓటు అడిగే అర్హత ఒక్క ఆనందసూర్యకు మాత్రమే ఉందని, బ్రాహ్మణులు తమ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి గెలిపించుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు శ్యామారావు, భానుమూర్తి, సూర్యనారాయణ, రఘునాథ్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఓటుతో రాయలసీమ పౌరుషం చూపించాలి: బైరెడ్డి

నంద్యాల టౌన్: నంద్యాల ఉప ఎన్నికలో ఓటుతో రాయలసీమ పౌరుషం చూపించాలని రాయలసీమ పరిరక్షణ సమితి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గోస్పాడు మండలం యాళ్లూరులో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమకు అన్యాయం చేస్తున్న టీడీపీ, వైసీపీ అభ్యర్థులకు ఓటుతో బుద్ధి చెప్పి రాయలసీమ పౌరుషం రుచి చూపించాలన్నారు. రాయలసీమ జలదోపిడీకి గురి అవుతున్నదని, శ్రీశైలం రిజర్వాయర్ నీటి జలాలు దిగువ ప్రాంతానికి తీసుకుని వెళ్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థి పుల్లయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి


విలేఖరులతో మాట్లాడుతున్న కిల్లి కృపారాణి

నంద్యాలరూరల్: రాష్ట్రానికి, దేశానికి ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీయే దిక్కు అని మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి అన్నారు. బుధవారం మండలంలోని కానాల గ్రామంలో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మతో కలసి ఆమె ఉప ఎన్నిక ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అబ్దుల్ ఖాదర్‌ను గెలిపించాలని కోరారు. గ్రామంలోని విజయశేఖర రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం, వైసీపీలు కేంద్రంలో ఉన్న అధికార బీజేపీ తొత్తులని విమర్శించారు. ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లే అని అన్నారు. గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ఉప ఎన్నికలు వచ్చే సరికి నంద్యాల అభివృద్ధి చంద్రబాబుకు కనిపించిందా? అని ప్రశ్నించారు. ఈ ప్రచారంలో వారి వెంట కాంగ్రెస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, కర్నూలు జిల్లా అధ్యక్షురాలు లక్కసాగరం లక్ష్మి, ఎన్ఎస్‌యూఐ కర్నూల్ నాగ మధు యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారత

నంద్యాల: కాంగ్రెస్ తోనే దేశంలో మహిళా సాధికారిత సాధ్యమని కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి అన్నారు. గురువారం నంద్యాల కాంగ్రెస్ అభ్యర్థి జి. అబ్దుల్ ఖాదర్‌ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచా రంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు, స్త్రీ నిధి ద్వారా తక్షణ రుణాలు అందజేసిందని గుర్తు చేశారు. ఆడపిల్లల సంక్షేమం కోసం బంగారు తల్లి పథకాన్ని అమలు చేసిందని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ, టీడీపీలు మరోసారి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి జి.అబ్దుల్ ఖాదర్‌ను గెలిపించాలని ఆమె కోరారు. ప్రచారంలో ఉప ఎన్నిక ఇన్‌చార్జి డాక్టర్ ఎన్ తులసిరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం, మాజీ ఎమ్మెల్యేలు కోట్ల సుజాతమ్మ, కమలమ్మ, మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మశ్రీ పాల్గొన్నారు.

నీతి, ధర్మం గురించి జగన్ మాట్లాడటమా?

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి


ఎన్నికల ప్రచారంలో మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి నీతి, ధర్మం, విలువల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం రాత్రి నంద్యాల మండలం చాబోలు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నైతిక విలువలకు కట్టుబడిన పార్టీ టీడీపీ అని, సాంప్రదాయానికి విరుద్ధంగా పోటీ పెట్టడమే కాకుండా విలువల గురించి జగన్ మాట్లాడుతుండటాన్ని చూసి జనం నవ్వుకుంటున్నారని అన్నారు. భూమా నాగిరెడ్డి చనిపోకముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన పనులనే తాము చేపడుతున్నామని, ఉప ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాదని అన్నారు. నంద్యాల ప్రజలు శాంతికాముకులని అన్నారు. శిల్పా బ్రదర్స్‌కు ఎవరైనా అడ్డు వస్తే వారిపై అక్రమ కేసులు, రౌడీషీట్లు, ఎస్సీ, ఎస్టీ కేసులు, దొమ్మి కేసులు పెట్టించి వేధించిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని అన్నారు. నంద్యాల ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలిచేందుకు ప్రజలందరూ తమ ఓటుతో తీర్పు నివ్వాలని, వైసీపీని ఓటుతోనే తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. చాబోలు గ్రామానికి చెందిన 300 మంది మైనార్టీలు, ఎస్సీ కాలనీకి చెందిన యువత టీడీపీలో చేరగా వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ నౌమాన్ పాల్గొన్నారు.

జగన్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరు: ఎమ్మెల్యే అనిత


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిత

నంద్యాల: ముఖ్యమంత్రి చంద్రబాబును ఉరి తీయాలి, కాల్చి చంపాలని మాట్లాడిన వ్యక్తి ఓటమి భయంతో ఇంటింటికీ తిరిగి ఓట్లు అడుగుతుంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని టీడీపీ ఎమ్మెల్యే అనిత వైసీపీ అధ్యక్షుడు జగన్‌పై విమర్శలు గుప్పించారు. గురువారం టీడీపీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ జగన్ అనే ఒక దొంగ మిగతా వారిని దొంగలని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 16 నెలలు జైలులో ఉన్న ఒక ఆర్థిక నేరస్థుడు, దొంగ తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని అడుగుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సాంప్రదాయాలకు, విలువలకు, నిజాయితీకి, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనమని, టీడీపీ నాయకులకు బయట ఎలా మాట్లాడాలో చంద్రబాబు నేర్పించిన తీరు భవిష్యత్ తరాలకు కూడా మార్గదర్శకంగా ఉందన్నారు. పీతల సుజాత దళితురాలు కాబట్టి మంత్రి పదవి నుంచి తీసేశారని, చంద్రబాబును దళిత ద్రోహిగా వైసీపీ నాయకులు మాట్లాడటంలో అర్థమే లేదన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ ఏ కులానికి వస్తారు.. ఆయన మంత్రి కాదా అని ప్రశ్నించారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి నంద్యాల ప్రజలు తిరుగులేని తీర్పు ఇవ్వబోతున్నారని ఎమ్మెల్యే అనిత పేర్కొన్నారు.

'అభివృద్ధిని చూసి ఓటు వేయండి'


ప్రచారం నిర్వహిస్తున్న వెంకటస్వామి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి టీడీపీకి ఓటు వేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిడతల వెంకటస్వామి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో మాలమహానాడు ఆధ్వర్యంలో టీడీపీకి మద్దతు తెలుపుతూ బొమ్మలసత్రం, మండలంలోని పోలూరు, కాంతినగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పిడతల వెంకట స్వామి మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం పాటు పడుతుందని, అన్ని సామాజిక వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందని అన్నారు. సీఎం చంద్రబాబు సమక్షంలో నంద్యాల నందనవనంగా తయారవుతుందని తెలిపారు. అభివృద్ధి నిరోధక వ్యక్తి శిల్పా మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర, జిల్లా అధికార ప్రతినిధులు, మహిళ, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజలు టీడీపీ వైపే ఉన్నారు: ఎమ్మెల్సీ ఫరూఖ్


మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): టీడీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్య క్రమాలతో ప్రజలు టీడీపీ వైపే మొగ్గు చూపుతున్నారని ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూఖ్ అన్నారు. టీడీపీ నాయకుడు, నంది గ్రూపు సంస్థల ఎండీ సజ్జల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల మినీ లారీ అసోసియేషన్ నాయ కులు, సభ్యులు టీడీపీకి మద్దతు ప్రకటించిన సందర్భంగా ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. గురువారం స్థానిక చామకాల్వ సెంటర్‌లోని మినీ లారీ అసోసియేషన్ కార్యాలయ ప్రాంగణంలో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూఖ్ మాట్లాడుతూ శిల్పా సోదరులకు టీడీపీ ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చిందని అయితే పదవులు, టికెట్ల కోసం పార్టీ మారి టీడీపీకి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి బుద్ధి చెబుతారని అన్నారు. ఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు నంద్యాల స్మార్ట్ సిటీ అయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ విజయానికి మినీ లారీ సంఘం వారు మద్దతు ప్రకటించటం అభినందనీయమన్నారు. టీడీపీ గెలుపునకు ప్రతి కార్యకర్తా సైనికుడిలా పని చేయాలని అన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ నౌమాన్, మినీ లారీ అసోసియేషన్ నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు సీమ ప్రయోజనాలపై సదస్సు: బొజ్జా

నంద్యాల టౌన్: రాయలసీమకు ప్రత్యేక సాగు నీటి కమిషన్ ఏర్పాటు చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు. నంద్యాల సుస్థిరత అభివృద్ధి దీర్ఘకాలిక ప్రయోజనాలు అనే అంశంపై అన్ని పార్టీల నాయకులతో శుక్రవారం సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 854 అడుగుల నుంచి 834 అడుగులకు తగ్గిస్తూ విడుదలైన జీవో 69ని రద్దు చేయాలని, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులను పూర్తి చేయాలని తదితర అంశాలపై ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు స్పష్టమైన విధానాన్ని వెల్లడించేందుకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధిని చూసి టీడీపీకి ఓటు వేయండి: సుజల


ఇంటింటి ప్రచారంలో సుజల

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎంపీ ఎస్పీవై రెడ్డి కుమార్తె, నంది గ్రూపు సంస్థల ఎండీ సజ్జల సుజల అన్నారు. ఎన్నికల ప్రచారంలో గురువారం మండలంలోని కాంతినగర్‌లో సుజల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని ఆశీర్వదించి టీడీపీకి పట్టం కట్టాలని ఆమె అభ్యర్థించారు. అభివృద్ధి నిరోధకులకు ఓటు వేస్తే 10 ఏళ్లు నంద్యాల అభివృద్ధిలో వెనక్కు పోతుందని చెప్పారు. నంద్యాలను నందనవనం చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో రైతునగరం సర్పంచ్ కొండారెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వర్షంలో సైతం

- 38వ వార్డులో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ప్రచారం
- హారతులు ఇచ్చి.. తిలకం దిద్ది.. ఘన స్వాగతం పలికిన ప్రజలు



నంద్యాల (ఎడ్యుకేషన్): వర్షాన్ని సైతం లెక్క చేయకుండా టీడీపీ అభ్యర్థి భూమా బ్రమ్మానందరెడ్డి ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రజలు కూడా వర్షంలో తడుస్తూనే అభ్యర్థిని ఆశీర్వదించారు. గురువారం సాయంత్రం పట్టణంలోని 38వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. వార్డు మహిళలు అభ్యర్థి భూమాకు హారతులు పట్టారు. వీర తిలకం దిద్ది ఆశీర్వదించారు. ఓ పక్క వర్షం పడుతున్నా వర్షంలోనే ప్రచారం ర్యాలీ భారీ ఎత్తున జరిగింది. వర్షంలో ప్రజలు ఉపయోగించిన పసుపు పచ్చ గొడుగులు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటు తనకు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయకుడికి సహనం ఉండాలి

వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

నంద్యాల టౌన్: ప్రజా నాయకుడికి సహనం ఉండాలని వైసీపీ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో బాలకృష్ణ నంద్యాల ప్రచారంలో కార్యకర్తపై చేయి చేసుకోవడం శోచనీయమన్నారు. ఇలాంటి చర్యల వల్ల నాయకుడు అనిపించుకోడని అన్నారు. నారా లోకేష్ కృత్రిమంగా తయారు చేసిన నాయకుడన్నారు. భూమా కుటుంబానికి బద్ధ శత్రువు అయిన గంగుల ప్రతాప్‌రెడ్డిని టీడీపీలో చేర్చుకోవడంతో చంద్రబాబు నైజం ఏమిటో అర్థమవుతోందన్నారు. రాజకీయ విలువల కోసం రాజీనామా చేసిన శిల్పా చక్రపాణిరెడ్డిని విమర్శించడం తగదన్నారు. ఈ ఎన్నికలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఓటుతో ఉరి తీయాల్సింది ఎవరిని?

కరపత్రాలు విడుదల చేసిన మంత్రులు అమర్‌నాథ్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు

నంద్యాల: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునా.. తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని లక్ష కోట్ల అక్రమ ఆస్తులు సంపాదించిన జగన్‌నా.. ఓటుతో ఉరి తీయాల్సింది ఎవరినని రాష్ట్ర మంత్రులు ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు ప్రశ్నించారు. ఓటుతో ఉరి తీయాల్సింది.. నడిరోడ్డులో కాల్చాల్సింది.. కొట్టాల్సింది ఎవరిని, చైతన్యవంతులైన నంద్యాల ప్రజలకు విజ్ఞప్తి పేరుతో పలువురు జడ్పీటీసీ సభ్యులు ముద్రించిన కరపత్రాలను మంత్రులు విడుదల చేశారు. నంద్యాల మంచికి మారుపేరని, నవనందులు వెలిసిన ఆధ్యాత్మిక క్షేత్రమని, మతసామరస్యానికి ప్రతీక అని, ఎంతో మంది స్వాతంత్ర్య సమర యోధులను అందించిన ఘనచరిత్ర నంద్యాలకు ఉందని వారు పేర్కొన్నారు. ఇంతటి ఘనచరిత్ర కలిగిన నంద్యాలను పులివెందులలా మారుస్తానని జగన్ అంటుంటే చైతన్యవంతులైన నంద్యాల ప్రజలు ఒప్పుకోరని పేర్కొన్నారు. ముఖ్య మంత్రిని చెప్పులతో, చీపుర్లతో కొట్టండి, నడిరోడ్డుపై కాల్చండి, ఉరి తీయండి అంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలందరూ గమనిస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధికి ఓటు వేసి చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు నంద్యాల ప్రజలు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు మీనిగె లక్ష్మీదేవి, వాల్మీకి సరస్వతి, పద్మావతి, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, నారాయణమ్మ, రాంభీమ్ నాయుడు, బోయ చంద్రశేఖర్, లాలుస్వామి, ఎంపీపీ రామచంద్రనాయుడు, నాయకులు వలసల రామకృష్ణ, వెంకటేశ్వర్లు, బోయ రామాంజనేయులు, మీనిగె లక్ష్మయ్య పాల్గొన్నారు.

వైసీపీకి ఓటు వేసి గెలిపించండి

శిల్పా నాగినిరెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా నాగినిరెడ్డి

నంద్యాల టౌన్: వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి కోడలు శిల్పా నాగినిరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఎస్‌బీఐ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా నాగిణిరెడ్డి ప్రచారం నిర్వహిస్తూ శిల్పా మోహన్‌రెడ్డి ప్రజా సేవలో భాగంగా శిల్పా సహకార్, శిల్పా సేవా సమితి ఏర్పాటు చేసి పేద ప్రజలకు అండగా ఉన్నారన్నారు. పేద ప్రజలకు అతితక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు, వడ్డీలేని రుణాలు, ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి శిల్పా మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నాడని ప్రచారం నిర్వహించారు. వైసీపీకి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రత్యేక హోదా సాధనకు కృషి చేస్తాం

కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్


ఓట్లను అభ్యర్థిస్తున్న అబ్దుల్ ఖాదర్

నంద్యాల రూరల్: రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ అన్నారు. గురువారం నంద్యాల మండల పరిధిలోని కానాల, రైతునగర్, గోస్పాడు గ్రామంలో ఉప ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నామని అధికార తెలుగుదేశం పార్టీ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరాలు అవుతున్నా రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి చేసిన దాఖాలు లేదని ఆరోపించారు. ఉప ఎన్నిక రావడంతోనే నంద్యాలలో అభివృద్ధి అనే నాటకానికి తెరలేపారని అన్నారు. ఈ నాటకంలో పేద, మధ్య తరగతి వర్గాలు సమిధలయ్యారన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన వైసీపీ నాయకులు అధికార దాహంతో ఏమి చేస్తున్నారో కూడా అర్థం కావడం లేదన్నారు. వీరి ఇద్దరికి తోడు కేంద్రంలో అధికారం సాగిస్తున్న బీజేపీ కలిసి ప్రజా ముసుగులో నియంత పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. పూర్తి స్థాయి అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.

శిథిల శివాలయం కూల్చివేత


శివాలయాన్ని కూల్చి వేస్తున్న ఎక్స్‌కవేటర్

గడివేముల: గడివేముల మండలంలోని బుజునూరు గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న శివాలయాన్ని గురువారం దేవాదాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమక్షంలో కూల్చివేశారు. ఈ శివాలయ పునర్నిర్మాణం కోసం సీజీ 7 నిదుల కింద 2014లో రూ.24.56 లక్షలు మంజూరు అయిందని ఆలయ నిర్వహణ అధికారి నాగాప్రసాద్ తెలిపారు. ఈ ఆలయ నిర్మాణానికి ఎంసీ అంకిరెడ్డి అండ్‌కో సంస్థ పనులు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగకళ్యాణి, ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి, మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం: ఎంపీ ఎస్పీవై రెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): టీడీపీ ప్రభుత్వంతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని నంద్యాల ఎంపీ ఎస్పీవై రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీ ఎస్పీవై రెడ్డి గురువారం పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్‌లో క్లబ్ ప్రతినిధులు, సభ్యులతో సమావేశమయ్యారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీకి మద్దతు తెలపాలని కోరారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. అభివృద్ధి నిరోధకుడైన వైసీపీ అభ్యర్థి శిల్పాకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడినోవా ఎండీ రామచంద్ర, సాయినాథ్‌రెడ్డి, టీడీపీ నాయకులు, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నంద్యాలలో నోట్ల వరద

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జాతీయ అధ్యక్షుడు ఖుర్షీద్ అహమ్మద్ సయ్యద్



మాట్లాడుతున్న ఖుర్షీద్ అహమ్మద్

కర్నూలు(రాజ్‌విహార్): అధికార, ప్రతిపక్ష పార్టీలు నంద్యాల ఉప ఎన్నికల్లో నోట్ల వరద కురిపిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జాతీయ అధ్యక్షుడు ఖుర్షీద్ అహమ్మద్ సయ్యద్, రాష్ట్ర చైర్మన్ అహమ్మద్ ఆలీఖాన్ విమర్శించారు. వారు గురువారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ఆ రెండు పార్టీల నాయకులు తమ బలాబలాలు నిరూపించుకునేందుకు నంద్యాలలో రూ. కోట్లు గుమ్మరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి మేలు చేకూర్చే ప్రత్యేక హోదా, ప్యాకేజీలపై రెండు పార్టీలు నోరు విప్పడం లేదన్నారు. దేశంలో మైనార్టీలు, దళితులపై దాడులు జరుగుతున్నా మౌనంగా ఉండటం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. తెలంగాణ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఫకృద్దీన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జావిద్ ఖాసీం, షబ్బీర్, ఖలీల్ బాషా, సలీం, అలీఖాన్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వ్యూహాలకు పదును

- దూసుకు పోతున్న ప్రధాన పార్టీలు
- ఓటర్లను ఆకర్షించే ఎత్తుల్లో వ్యూహకర్తలు
- అమరావతి నుంచే చక్రం తిప్పుతున్న చంద్రబాబు
- జగన్ రహస్య భేటీల వెనుక ఆంతర్యమేమిటో?
- ప్రచారానికి మిగిలిన గడువు నాలుగు రోజులే

ఆంధ్రజ్యోతి-కర్నూలు: రాష్ట్రంలో ఏ ఇద్దరు కలసినా.. ఏ ఇద్దరు రాజకీయ నాయకులు ఎదురుపడినా వారి మధ్య చర్చ ఒకటే. అదే నంద్యాల ఉప ఎన్నికలో విజయం ఎవరిది? రాబోయే సాధారణ ఎన్నికల్లో ఈ ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి..? 2.19 లక్షల ఓటర్లు ఉన్న నంద్యాల ఫలితాలు రాష్ట్ర రాజకీయాలపై ఏమాత్రం ప్రభావం ఉండవని, ఆయా నియోజకవర్గాలలో తాజా రాజకీయ పరిస్థితుల ప్రభావంతోనే ఎన్నికల ఫలితాలు ఉంటాయని రాజకీయ మేధావివర్గం చెబుతోంది. అయితే.. 2014 ఎన్నికల తరవాత వస్తున్న తొలి ఎన్నిక కావడం, 2019 ఎన్నికలకు సెమిఫైనల్‌గా పార్టీలు భావించడంతో నంద్యాల ఉప ఎన్నిక ప్రధాన చర్చగా మారింది. అందుకే అధికార, ప్రతిపక్షానికి చెందిన ముఖ్యనేతలు ఇక్కడే తిష్టవేసి వ్యూహాలకు పదును పెడుతున్నారు. వైసీపీ అధినేత జగన్ 9వ తేది నుంచి నంద్యాలలోనే ఉంటున్నారు.

అమరావతి నుంచే వ్యూహాలకు పదును

శ్రీశైలం నియోజకవర్గం నుంచి 2014 ఎన్నికల బరిలో దిగాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్న శిల్పా చక్రపాణిరెడ్డికి 2012లోనే జగన్ ఊహించని షాక్ ఇచ్చారు. బుడ్డాకు తప్ప శ్రీశైలం టికెట్ మరొకరికి ఇచ్చేది లేదని తేల్చి చెప్పడంతో చక్రపాణిరెడ్డి జగన్ వాహనం దిగి ఆనాడు బయటికి వచ్చి టీడీపీలో చేరారు. ఆ తరువాత కాంగ్రెస్‌లో ఉన్న చక్రపాణిరెడ్డి సోదరుడు మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి కూడా టీడీపీలో చేరారు. శిల్పా సోదరులకు టీడీపీ టికెట్ ఇస్తే.. ఇద్దరూ ఓడిపోయారు. ఆ తరువాత చక్రపాణిరెడ్డిని పార్టీ జిల్లా అధ్యక్షుడు, రెండుసార్లు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నిక వచ్చే సరికి ఇద్దరు సోదరులు పార్టీని వీడి వైసీపీలో చేరారు. అదే పార్టీ టికెట్‌పై శిల్పా మోహన్ రెడ్డి బరిలో దిగడంతో ఈ ఎన్నికను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలుపు వ్యూహాలు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డిని పార్టీలోకి చేర్చుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కీలకమైన నాయకులకు ఒక్కో వార్డు, ఒక్కో గ్రామం ఇన్‌చార్జి బాధ్యతులు ఇచ్చి పక్కాగా ఎన్నికల వ్యూహం అమలు చేస్తున్నారు. రోజూ మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. బాబు వ్యూహాలతో పట్టణ ఓటర్లు టీడీపీకి సానుకూలంగా మారుతున్నారని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. తాజాగా మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి రాకతో ఆ పార్టీకి గోస్పాడు మండలంలో బలం మరింత పెరుగుతుందని రాజకీయ మేధావులు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే గంగుల ప్రభాకరరెడ్డి సోదరుడు ప్రభాకర్‌రెడ్డి వైసీపీలో ఉన్నారు. ఆ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేస్తున్నారు. వారిని రాజకీయంగా నడిపించే గంగుల ప్రతాపరెడ్డి టీడీపీకి చేరువ కావడంతో ఆయన సోదరులు ఈ ఎన్నికలో తటస్థంగా ఉండడం.. అన్నబాటలో పయనించే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. కీలక సమయంలో వైసీపీకి ఝలక్ ఇచ్చినట్టయింది. ఈ నెల 19 నుంచి రెండు రోజులు నంద్యాల ప్రచారానికి సీఎం చంద్రబాబు రానున్నారు. వ్యూహాలకు మరింత పదునుపెట్టే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు అంటున్నారు.

జగన్ సుదీర్ఘ ప్రచార వ్యూహం

ముఖ్యమంత్రి పదవి ఆశిస్తున్న వ్యక్తి ఓ ఉప ఎన్నిక కోసం సుదీర్ఘ ప్రచారం వెనుక మర్మమేంటి? ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) సూచనలతోనే జగన్ రోడ్‌షోలతో సుదీర్ఘ ప్రచారం చేస్తున్నారా..? ఎక్కడ చూసినా వీటిపైనే చర్చించుకుంటున్నారు. సాధారణంగా ఉప ఎన్నిలో అధికారులు అధికారపక్షానికి కాస్త అనుకూలంగా వ్యవహరించే అవకాశం ఉందని, ప్రధాన ప్రతిపక్ష నేత జగన్ ఇక్కడే ఉంటే కొంతైనా నిష్పక్షపాతంగా పని చేస్తే వైసీపీకి కలసి వస్తుందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రోజు రోడ్‌షో చేయడం వల్ల కొందరైనా అనుకూలంగా మారుతారని భావిస్తున్నారు. ప్రధానంగా పట్టణ ఓటర్లలో సానుకూలత కోసమే ఇలా చేస్తున్నారని అంటున్నారు. జగన్ రోడ్‌షో ముగిసిన తరువాత కొంత సమయం విశ్రాంతి తీసుకొని ఆ తర్వాత కీలకనేతలతో వ్యూహాలు రచించి వాటిని పక్కాగా అమలు చేస్తున్నారని చెబుతున్నారు. నియోజకవర్గంలో కీలక సామాజిక వర్గానికి చెందిన నాయకులతో జగన్ సమావేశం కావడం, ద్వితీయశ్రేణి నాయకులతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉండడంతో వారు చేజారకుండా ఉంటారని, వ్యూహంలో భాగంగానే జగన్ ఇక్కడ తిష్టవేశారని ఆ పార్టీ నాయకులు అంటున్నారు.

ఎవరి అజెండా వారిదే..

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, ఆయన సోదరి మంత్రి అఖిలప్రియ, మరో సోదరి నాగమౌనిక, సోదరుడు జగత్‌విఖ్యాత్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ఎక్కువ మంది ఓటర్లను కలుస్తున్నారు. పట్టణంలో జరిగే అభివృద్ధే అజెండా ప్రచారం సాగిస్తున్నారు. వారికి మద్దతుగా మంత్రులు ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఆత్మీయ సమావేశాలతో చేరువవుతున్నారు. వైసీపీ అభ్యర్థి తరపున కుటుంబ సభ్యులు, నాయకులు ప్రచారం చేస్తున్నారు. అయితే.. జగన్ సుదీర్ఘ ప్రచారం కారణంగా 9 నుంచి అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ఆయన వెంటే ఉంటున్నారు. దీంతో ఇంటింటి ప్రచారం చేయకపోవడంతో ఎక్కువ మంది ఓటర్లను నేరుగా కలవలేకపోతున్నారని, అది కొంత వరకు నష్టం చేకూర్చవచ్చని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. తమకు అవకాశం ఇస్తే నవరత్నాలు అంటూ వైసీపీ ప్రచారం చేస్తోంది.

ఆ ఓటర్లపై ఇరుపార్టీలు కన్ను

నంద్యాల నియోజకవర్గంలో 2.19 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. పట్టణంలోనే 1.35 లక్షల మంది ఉన్నారు. ప్రధాన సామాజిక వర్గాలు ముస్లిం ఓటర్లు 45-50 వేలు, బలిజ ఓటర్లు 35-40 వేలు, ఆర్యవైశ్యుల ఓటర్లు 25 వేలు, క్రిస్టియన్లు ఎస్సీల ఓటర్లు 30 వేలకుపైగా ఉన్నట్లు అంచనా.

వీరు ఇచ్చే తీర్పు కీలకం కావడంతో ఇరుపార్టీలు వారిని ఆకట్టుకోవడానికి వ్యూహాత్మక ఎత్తులు వేస్తున్నాయి.

చేనేతలు టీడీపీకి అండగా నిలవాలి

రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్



మాట్లాడుతున్న ఎంపీ టీజీ వెంకటేశ్

బండిఆత్మకూరు: నంద్యాలలోని చేనేతలంతా తెలుగుదేశం పార్టీకి ఉప ఎన్నికలో అండగా నిలవాలని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ కోరారు. గురువారం నంద్యాలలోని వివేకానంద ఆడిటోరియంలో చేనేతల ఐక్యవేదిక కార్యక్రమం పద్మశాలీయ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా టీజీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు చేనేతలకు క్లస్టర్లు ఏర్పాటు చేసి ఎంతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అలాగే బీసీల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కాబట్టి నంద్యాలలోని చేనేతలు టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. అనంతరం పార్లమెంట్ సభ్యుడు నిమ్మల కృష్ణప్ప మాట్లాడుతూ చేనేతలు సౌమ్యులని, వారు విజ్ఞతతో టీడీపీకి ఓటు వేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మంగళగిరి మున్సిపల్ చైర్మన్ చిరంజీవి, ఎమ్మెల్యేలు బోండా ఉమా మహేశ్వరరావు, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, నరసింహులు, శివ, రవిప్రసాద్, శంకర్, తులసికృష్ణ పాల్గొన్నారు.

నంద్యాల అభివృద్ధిని నాకు వదిలేయండి

- వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్



నంద్యాల టౌన్: నంద్యాల అభివృద్ధిని తనకు వదిలేయాలని పులివెందుల లాగా అభివృద్ధి చేసి చూపుతానని వైసీపీ నేత జగన్ అన్నారు. ఉప ఎన్నికలలో భాగంగా నూనె పల్లెలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ నంద్యాలలో గతంలో 21 వేల పింఛన్లు లబ్ధిదారులు ఉండగా టీడీపీ ప్రభుత్వం వచ్చాక వాటిని 15 వేలకు తగ్గించిందని అన్నారు. 2014 ఆగస్టులో కర్నూలులో జెండావిష్కరణ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు జిల్లాకు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు, డ్వాక్రా రుణాలు మాఫీ చేయడంలో మోసం చేశారని అన్నారు. ఈ ఎన్నికలో ఓటుకు డబ్బు ఇవ్వడానికి వస్తే బుద్ధి చెప్పాలన్నారు.

భూమా కుటుంబ నాటకాలు నమ్మవద్దు

ఈ ఉప ఎన్నికలో భూమా కుటుంబ సభ్యులు నాటకాలు ఆడుతున్నారని, వారిని నమ్మవద్దని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. భూమా కుటుంబ సభ్యులది అత్యాశ అని, పదవుల కోసం ఆరాటపడుతున్నారన్నారు.



- శిల్పా మోహన్ రెడ్డి

నందనవనం చేయటమే ధ్యేయం

41వ వార్డులో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల(ఎడ్యుకేషన్): నంద్యాలను నందనవనం చేయడమే టీడీపీ లక్ష్యమని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 41వ వార్డులో ఆయన తోపాటు ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూఖ్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు 41వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రజలు పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. వార్డులోని ప్రతి వీధికి.. ప్రతి ఇంటికి వెళ్ళి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత భూమా నాగిరెడ్డి హామీల మేరకు, ఆయన ఆశయాలను అనుగుణంగా నంద్యాలను అభివృద్ధి పథంలో తీర్చిదిద్దేందుకు టీడీపీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి

'సాక్షి'పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

జిల్లా టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీపై జగన్ పత్రిక, చానల్ చేస్తున్న ప్రచారంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు జిల్లా టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసత్యాలను ప్రచారం చేస్తూ వాస్తవాలను వక్రీకరిస్తూ వైసీపీకి కరపత్రంగా మారిన జగన్ పేపర్, ఛానల్‌పై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకొని నిలిపివేయాలని కోరారు. ఉప ఎన్నికల ప్రచారంలో బాలకృష్ణ వెంకటేశ్వరపురంలో ఓ వికలాంగుడికి చిల్లర ఇవ్వడంపై జగన్ పత్రిక, చానల్‌లో తప్పుడు కథనాలు రావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మానవత్వం లేకుండా వికలాంగులను కించపరిచే విధంగా వార్తా కథనాలు రావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సంక్షేమం చంద్రబాబు నినాదం

- మంత్రి నక్కా ఆనంద్‌బాబు

నంద్యాల: ప్రజల సంక్షేమమే నినాదంగా ముందుకు సాగుతున్న ఘనత చంద్రబాబుదేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు అన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో పట్టణంలోని 21వ వార్డుతో పాటు రైతునగరంలో మంత్రి నక్కా ఆనంద్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దశాబ్దాల తరబడి అభివృద్ధికి నోచని నంద్యాల రూపురేఖలనే మార్చడం జరుగుతున్నదని అన్నారు. వైఎస్ పాలనలో రాయలసీమ ప్రాంతంలో ఉన్న దళితులు, బలహీన వర్గాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. రానున్న కాలంలో నంద్యాల మరింత అభివృద్ధి చెందాలంటే టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య, ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



టీడీపీని గెలిపించి అభివృద్ధి పొందండి

- మంత్రులు ఆదినారాయణరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి

గోస్పాడు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓట్లు వేసి గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో గోస్పాడు, సాంబవరం, యాళ్లూరు గ్రామాల్లో ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, ఆమంచి కృష్ణమోహన్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశంలోనే మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. నంద్యాల అభివృద్ధికి రూ.1500 కోట్లు కేటాయించి నందనవనంగా మారుస్తోంటే అభివృద్ధి జరగడంలేదని జగన్ ప్రచారం చేయడం చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు శీలం భాస్కరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బాలీశ్వరరెడ్డి, ఉసేని, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రులు, ఎమ్మెల్యే ఎస్వీ

శిల్పా బ్రదర్స్ దోపిడీకి చెక్ పెట్టండి

- విలేఖరుల సమావేశంలో మంత్రి ఆదినారాయణరెడ్డి

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడం ద్వారా శిల్పా బ్రదర్స్ దోపిడీ పర్వానికి ప్రజలు చెక్ పెట్టాలని రాష్ట్ర మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో మంత్రులు ఆదినారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ పురపాలక సంఘం షాపింగ్ కాంప్లెక్స్‌లోని రూముల అద్దెల విషయంలో సామాన్యులకు ఒక రేటు, తమకు మాత్రం నామమాత్రపు రేట్లతో ధరలు నిర్ణయించుకొని పేద వ్యాపారుల కడుపు కొట్టారని విమర్శించారు. మార్కెట్ యార్డు షాపింగ్ కాంప్లెక్స్‌లకు సైతం కేవలం తక్కువ మొత్తాలతో కైవసం చేసుకొని పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటూ తాము నీతిమంతులమని ఎదుటి వ్యక్తులపై విమర్శలు చేస్తుండటం ఎంతవరకు సమంజసమని ధ్వజమెత్తారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి శిల్పా బ్రదర్స్‌కు చెక్ పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు, మాజీ మంత్రి మారెప్ప, పార్టీ పరిశీలకుడు గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే డేవిడ్‌రాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా

- జగన్, చంద్రబాబు ప్రధాని తొత్తులు: మాజీ కేంద్ర మంత్రులు కిల్లి, కోట్ల

గోస్పాడు: రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని మాజీ కేంద్ర మంత్రులు కిల్లి కృపారాణి, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌ను గెలిపించాలని గురువారం మండలంలోని కానాలపల్లె, దీబగుంట్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రతిపక్ష నేత జగన్ ప్రధాని నరేంద్రమోదీకి తొత్తులుగా మారారని, వారి వల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం చేకూరదని అన్నారు. వారు కేవలం తమ కేసులను మాఫీ చేసుకోవడానికే కేంద్ర చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పుల్లయ్య పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న కేంద్ర మాజీ మంత్రులు

అభివృద్ధే టీడీపీ విజయ మార్గం

- అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు

నంద్యాల రూరల్: తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధే ఉప ఎన్నికలో విజయానికి దారి చూపుతుందని అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. గురువారం పట్టణంలోని 10వ వార్డులోని బొంతల వీధిలో ఉప ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు టీడీపీకి ఓటు వేసేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. గత 12 సంవత్సరాలుగా కాంగ్రెస్ చేయని అభివృద్ధి 3 సంవత్సరాలలోనే టీడీపీ చేసిందని అన్నారు. మూడేళ్లలోనే రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదని ఆయన అన్నారు. ఈ ప్రచారంలో ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్ కుమార్, నాగరాజు, ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న మంత్రి శిద్దా రాఘవరావు

అభిమాన తరంగం



బ్రహ్మానందరెడ్డితో మహిళల కరచాలనం

ఐకమత్యంగా



బ్రహ్మానందరెడ్డితో కలిసి ప్రచారంలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్

సైకిల్‌ను మరవొద్దు తల్లీ..



ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ ఫరూఖ్

అవ్వా బాగున్నావా..



వృద్ధురాలితో జగన్

వర్షం.. శుభసూచకం



వర్షంలోనే ప్రచారం చేస్తున్న బ్రహ్మానందరెడ్డి

కాంగ్రెస్‌దే గెలుపు



మాట్లాడుతున్న మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బ్రహ్మానందరెడ్డి



జగన్‌కు రాఖీ కడుతున్న మహిళలు



దివ్యాంగునితో బ్రహ్మానందరెడ్డి

స్టార్.. షో



హుషారుగా టీడీపీ అభ్యర్థి ప్రచారం

- రోడ్‌షోతో జోష్ నింపిన బాలయ్య
- మాటల తుటాలు పేలుస్తున్న రోజా
- అదనపు ఆకర్షణ వేణుమాధవ్, విజయచందర్
- ఉప ప్రచారానికి సినీ కళ

ఆంధ్రజ్యోతి - కర్నూలు: ఉప ఎన్నిక ప్రచారంలో సినీతారలు తళుక్కుమంటున్నారు. టీడీపీ, వైసీపీల మధ్య జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక పోరులో ప్రచార బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వారిని చూసేందుకు, కరచా లనం చేసేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు యువత ఎగబ డుతోంది. సినీమా, రాజకీయ రంగాల్లో తమదైన ముద్ర వేసుకున్న హిందూపురం ఎమ్మెల్యే, హీరో నందమూరి బాలకృష్ణ, నగరి ఎమ్మెల్యే, ప్రముఖ నటి రోజాతో పాటు హాస్యనటుడు వేణుమాదవ్, క్యారెక్టర్ ఆర్టిస్టు విజయ చందర్ ప్రచారం సాగిస్తున్నారు.

మాటల తూటాల రోజా..

మాటల తూటాలు పేలుస్తూ వైసీపీ కార్యకర్తలను ఉత్తేజపరుస్తున్నారు ప్రముఖనటి, నగరి ఎమ్మెల్యే రోజా. ప్రచారంలో ఆమె మాటల తూటాలు కొన్ని మిస్‌ఫైర్ అయ్యాయి. ప్రచారం చేస్తున్న పార్టీకే నష్టం జరిగేలా చేశాయి. ఈ నెల 3న జగన్ పాల్గొన్న సభలో నటి రోజా పంచ్ డైలాగులతో వైసీపీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. అదే సభలో మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి చేసిన వ్యాఖ్యలు రోజాకు ఇబ్బందులు తెచ్చి పెట్టాయి. చక్రపాణిరెడ్డి మహిళలను అవమానించేలా మాట్లాడారు.. ఆయనతో క్షమాపణ చెప్పించే ప్రచారంలోకి రావాలని 4వ తేదీన మహిళలు రోజాను అడ్డుకున్నారు. దీంతో ఆమె సహనం కోల్పోయి మంత్రి భూమా అఖిలప్రియపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'చిన్న వయస్సులో మంత్రి అయ్యానని కొమ్ములు వచ్చాయా..! కట్టుబొట్టు లేకుండా మగరాయుడిలా చుడిదార్‌తో తిరుగుతున్నావు..' అని ఆమెచేసిన తీవ్ర వ్యాఖ్యలు సంచలనం రేపాయి. రోజా ప్రచారం లాభం కన్నా.. నష్టమే ఎక్కువ అని, ఆమె పంచ్ డైలాగులు మహిళల్లో వ్యతిరేకతను పెంచుతున్నాయని వైసీపీ నేతలు ఆందోళన చెందే పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత ఆమె కొన్ని రోజులు ప్రచారంలో కనిపించలేదు. అయితే బుధవారం బాలయ్య వస్తున్నారని తెలియడంతో వైసీపీ నేతలు ఎమ్మెల్యే రోజాను గోస్పాడు మండలంలో ప్రచార రంగంలో దింపారు. ఈసారి సీఎం చంద్రబాబు, బాలయ్యపైన పంచ్ డైలాంగులతో రోజా ప్రచారం సాగించారు. రోజా ప్రచారం కార్యకర్తల్లో ఉత్తేజం నింపిందని ఆ పార్టీ నేతలు అంటున్నా.. ఆమె డైలాగులు సామాన్య జనంలో వ్యతిరేఖత పెంచిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

వేణుమాధవ్, విజయచందర్ ప్రచారం

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం హాస్య నటుడు, మిమిక్రీ ఆర్టిస్టు వేణుమాధవ్ పట్టణంలో వీధివీధి నాదే బ్రదర్ అంటూ రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. వారం రోజుల నుంచి నంద్యాలలోనే ఉంటూ అభ్యర్థి భూమా, మంత్రి అఖిలప్రియ, టీడీపీ నాయకులు ఏవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ ఫరూక్.. తదితర నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్నారు. ఇతర నటుల మాటలను అనుకరిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. కాలనీలలో అడుగుపెట్టగానే సినీనటుడు వేణుమాదవ్ వచ్చాడంటూ జనం దగ్గరకు వెళుతున్నారు. కరచాలనం చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆప్యాయంగా పలకరిస్తూ ఓటర్లకు చేరువ అవుతున్నారు. పలు సినిమాల్లోనే కాక టీవీ షోలలో నిత్యం కనిపించే హాస్యనటుడు వేణుమాదవ్ ప్రచారం టీడీపీ కార్యకర్తలు, ప్రజల్లో ఉత్తేజం, ఉత్సాహాన్ని నింపుతోంది. మరోవైపు వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి మద్దతుగా నటుడు విజయచందర్ ప్రచారం చేస్తున్నారు. సినిమాలలో సాయిబాబా పాత్రతో గుర్తింపు తెచ్చుకున్న విజయచందర్ అదే వేషధారణతో ప్రచారం కొనసాగిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.



ప్రచారం చేస్తున్న బాలయ్య (ఫైల్)

ఉరకలెత్తించిన బాలయ్య..

హిందూపురం ఎమ్మెల్యే, నటసింహం నందమూరి బాలకృష్ణ టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం బుధవారం రోడ్‌షో నిర్వహించారు. కార్యకర్తలు, అభిమానుల్లో ఉత్సాహం నింపుతూ.. పంచ్ డైలాగులతో ఉరకలెతిస్తూ రోడ్‌షోలో ఆకట్టుకున్నారు. నంద్యాల మండలం వెంకటేశ్వరపురం నుంచి బాలయ్య రోడ్‌షో ప్రారంభించి రాత్రి 10.30 గంటలకు నంద్యాల పట్టణంలో ముగించారు. దాదాపు 12 గంటలకు పైగా నంద్యాల, గోస్పాడు మండలాలతో పాటు పట్టణంలో రోడ్‌షోలో పాల్గొని తమ్ముళ్లు, నందమూరి అభిమానుల్లో నూతనోత్తేజం నింపారు. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్‌ను స్మరిస్తూ.. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నవ్యాంధ్ర పగ్గాలు చేపట్టి ప్రగతి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు పాలనదక్షతను గుర్తు చేస్తూ బాలయ్య ముందుకు సాగారు. దీంతోపాటు నంద్యాల ప్రాంతంలో షూటింగ్ సన్నివేశాలను గుర్తు చేసుకున్నారు. గౌతమిపుత్ర శాతకర్ణ చిత్రంలోని పంచ్ డైలాగులతో అభిమానుల్లో ఉత్సాహం నింపారు. జగన్ వైఖరిపై ఘాటుగానే స్పందించారు. బాలయ్య రోడ్‌షోకు అనూహ్య స్పందన లభించింది.

తొలి ప్రచారంలో నెహ్రూ



నెహ్రూకు స్వాగతం పలుకుతున్న నరసింగరావు

నంద్యాల: ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో జరిగిన శాసనసభ తొలి ఎన్నికల ప్రచారంలో భాగంగా నంద్యాలలో నెహ్రూ పర్యటించారు. భారత ప్రధాని హోదాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం నెహ్రూ దేశవ్యాప్తంగా ప్రచారం నిర్వ హించారు. 1952లో జరిగిన ఈ ఎన్నికల ప్రచారానికి బళ్లారి నుంచి నంద్యాలకు రైలు మార్గంలో బొగ్గు ఇంజన్ రైల్లో వచ్చారు. అప్పటి మున్సిపల్ చైర్మెన్ కాదరబాద్ నరసింగ రావు అధ్వర్యంలో జనం తండోపతండాలుగా వచ్చి ఘన స్వాగతం పలికారు. రైల్వే స్టేషన్ ఆవరణలోనే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నెహ్రూ ప్రసంగించారు. నెహ్రూ ఆనర్గళ హిందీ ప్రసంగాన్ని కాదరబాద్ నరసింగరావు తెలుగులోకి అనువదించారు. అలా.. తన ప్రతిభాపాటవాలతో నరసింగరావు నంద్యాల ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచారు. కాదరబాద్ నరసింగ రావు చేస్తున్న సేవా కార్యక్రమాలను, విద్య, రైతుల అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని తెలుసుకొని నెహ్రూ ప్రశంసిం చారు. 'తమరి ఇంట్లో ఆతిథ్యం స్వీకరించే భాగ్యం నాకు లేకుండా పోయింది' అని నరసింగరావు వద్ద నెహ్రూ సెలవు తీసుకుని వెళ్లారు. నంద్యాల ఎన్నికల చరిత్రలో.. 62 ఏళ్ల క్రితం చోటుచేసుకున్న ఈ సన్నివేశం.. ప్రజలకు తీపిగుర్తుగా మిగిలిపోయింది.





విక్టరీ చూపుతున్న బ్రహ్మానందరెడ్డి



ఓటరన్నా నమస్కారం



వర్షంలోనూ టీడీపీ నాయకుల ప్రచారం



మన రాయలసీమకే మన ఓటు.. బైరెడ్డి ప్రచారం



భాయ్.. సైకిల్‌కే ఓటు : ఫరూఖ్



ప్రచారంలో పాల్గొన్న టీడీపీ కార్యకర్తలు



అన్నా టీడీపీకే ఓటు : సుజల ప్రచారం

Who can approach Insurance Ombudsman?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. What is PMVVY? Give details.
a) Pradhan MantriVayaVandanaYojana (PMVVY)
b) The scheme is open to people aged 60 years and above
c) For monthly pension, the minimum amount to be invested is Rs.1.5 lakhs and the maximum is Rs.7.5 lakhs. LIC has been given mandate to operate the scheme
d) The scheme is exempt from GST
e) All the above

2. When currency notes of denominations of Rs. 1000 and Rs. 500 (specified bank notes or SBNs), valued at Rs. 15.4 trillion and constituting 86.9 percent of the value of total notes in circulation, were demonetized?
a) 2015 b) November 8, 2016
c) 2014 d) 2012 e) 2011

3. MSM releases will also feature salient facts, data and tables that are germane to the topic. What is MSM (in RBI)?
a) Money Street Memos
b) Mint Street Memos
c) Many Street Memos
d) Most Stressed Memos
e) None of these

4. Current Account and Saving Account (CASA) deposits are called as what?
a) High cost deposits b) Costly deposits
c) Low cost deposits d) Fixed deposits
e) None of these

5. Pradhan Mantri Jan-DhanYojana (PMJDY) accounts can be linked with which of the following?
a) Aadhar card number and mobile phone number
b) PMSBY or PMJJBY c) APY
d) All the above e) None of these

6. A significant amount of Specified Bank Notes (SBNs) viz., Rs.500 (old) & Rs. 1000 (old) flowed into which of the following special types of accounts in 2016?
a) Basic Saving Bank Deposit Account (BSBDA);
b) PMJDY Accounts; Kisan Credit Card (KCC);
c) Dormant or inoperative accounts; co-operative banks' accounts with SCBs;
d) Bullion trader/jewellers' accounts; and loan accounts.
e) All the above

7. About 85 per cent of the total collections by LIC of India in November 2016 were under which of the following?
a) The 'single premium' policies, which are paid in lump sum
b) Monthly c) Quarterly
d) Annually e) None of these

8. The Reserve Bank's Central Board, at its meeting held recently, approved the transfer of surplus to the Government of India amounting to Rs. 306.59 billion for the year ended________ .
a) June 30, 2017 b) December 2016
c) March 31, 2017 d) April 30, 2017
e) None of these

9. Which type of General Insurance Policies can be purchased online?
a) Motor (2-wheeler & Private car)
b) Health/ Personal Accident/
c) Overseas Mediclaim/ Householder/
d) Shopkeeper/ Pravasi Bhartiya Bima Yojana
e) All the above

10. When a person can renew his general insurance policy?
a) Only from 30 days before the expiry date of policy till the date of expiry
b) Within one year from the date of expiry
c) Within 2 years from the date of expiry
d) Within 5 years from the date of expiry
e) None of these

11. Who are entitled to join PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA?
a) All savings bank account holders in the age 18 to 70 years in participating banks
b) Below 5 years of age
c) Below 10 years of age
d) Below 12 years of age
e) None of these

12. What is the premium per member under PMSBY?
a) Rs.12/- per annum per member
b) Rs.100/- c) Rs.150/-
d) Rs.250/- e) None of these

13. Who is the Master Policy Holder for PMSBY?
a) LIC b) RBI
c) Participating Bank will be the Master policy holder on behalf of the participating

BANK PO/ CLERKS EXAM SPECIAL

subscribers
d) NABARD e) None of these

14. What is "Group insurance"?
a) Insurance for only one person
b) Insurance cover obtained by a group of individuals, either through an employer or otherwise, under a single contract;
c) Insurance for a married couple only
d) Insurance only for unmarried person
e) None of these

15. What is the method of Appropriation of Premium in PMSBY?
a) Insurance Premium to Insurance Company: Rs.10/- per annum per member
b) Reimbursement of Expenses to BC/ Micro/Corporate/Agent : Rs.1/- per annum per member
c) Reimbursement of Administrative expenses to participating Bank: Rs.1/- per annum per member
d) All the above e) None of these

16. Insurance Ombudsmen are appointed by the Governing Body and are empowered to entertain which type of complaints in respect of personal line insurances?
a) any partial or total repudiation of claims by an insurer
b) Any dispute in regard to premium paid or payable in terms of the policy
c) any dispute on the legal construction of the policies in so far as such disputes relate to claims
d) delay in settlement of claims; and non-issue of any insurance document to customers after receipt of premium
e) All the above

17. Who can approach Insurance Ombudsman?
a) Any aggrieved individual who has taken an insurance policy on persona lines
b) if deceased the legal heir(s) under such policy
c) Both (a) and (b) d) Supreme Court
e) None of these

18. Is there any time limit to approach the insurance ombudsman?
a) Within one year of the rejection by the insurer of the representation of the complaint or the insurer's final reply to the representation
b) Within 2 years c) Within 4 years
d) Within 5 years e) None of these

19. When the accident cover for the member shall terminateand nobenefit will be payable, under PMSBY?
a) On attaining the age of 50 years
b) On attaining age 70 years (age nearest birth day).
c) On attaining the age of 40 years
d) On attaining the age of 30 years
e) None of these

20. Aninsurance Ombudsman shall be appointed for a term of how many years? Give details?
a) 3 years
b) Shall be eligible for reappointment provided that no person shall hold office as an Ombudsman after he has attained the age of seventy years.
c) Both (a) and (b)
d) After the age of 75 years
e) None of these

21. "Health insurance business" means the effecting of contracts for which of the following ?
a) For sickness benefits
b) Medical, surgical or hospital expense benefits, whether in-patient or out-patient travel cover and
c) Personal accident cover
d) All the above e) None of these

22. No policy of life insurance shall be called in question on any ground whatsoever after the expiry of how many years from the date of the policy? (i.e., from the date of issuance of the policy or the date of commencement of risk)
a) three years b) 4 years c) 5 years
d) 6 years e) None of these

23. A contract of marine insurance is an agreement whereby the insurer undertakes to indemnify the assured, in the manner and to the extent thereby agreed, against which of the following?
a) Marine losses, that is to say, the losses incidental to marine adventure
b) Air cargo c) Railway transport
d) Road transport e) None of these

24. State Bank of India (SBI) has informed that it has introduced 'Work from Home Policy' for whom? Give details?
a) Permanent Officers in the Bank.
b) The facility can be availed occasionally up to 5 days a month or for a longer duration
c) It is subject to approval by the Competent Authority not less than officers in the grade of TEGS-VI i.e. Deputy General Manager/TEGSS-I i.e. Chief General Manager
d) All the above e) None of these

25. Which bank has launched a facility where by its existing customers can avail personal loansupto Rs.15 lakhs at its ATMs?
a) ICICI Bank b) Citi Bank
c) American Express d) SBI
e) None of these

26. The second life insurer in India to go public soon?
a) SBI Life b) LIC
c) New India Insurance
d) United India Insurance
e) Oriental Insurance

Praturi Potayya Sarma

ANSWERS					
		7) a	12) a	17) c	22) a
		8) a	13) c	18) a	23) a
1) e	4) c	9) e	14) b	19) b	24) d
2) b	5) d	10) a	15) d	20) c	25) a
3) b	6) e	11) a	16) e	21) d	26) a

ఉద్యోగాలు

బిఎంఆర్‌సిఎల్

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బిఎంఆర్‌సిఎల్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సెక్షన్ ఇంజనీర్ పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 20
కాంట్రాక్ట్ వ్యవధి: మూడేళ్లు
విభాగాలు - ఖాళీలు: టెలికం 2, ట్రాక్షన్ 2, ఎఎఫ్‌సి 2, సిగ్నలింగ్ 1, సివిల్ / ఆర్ఎస్ఎస్ 2, సిస్టం డిజైన్ 2, ఇ & ఎం లిఫ్ట్స్ & ఎస్కలేటర్స్ 3, టివిఎస్ & ఇసిఎస్ 2, డిపో 2
వేతనం: నెలకు రూ.35910 + ఇతర అలవెన్సులు
అర్హత: (డిప్లొమా/ బిఇ/ బిటెక్)(మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ మెకట్రానిక్స్/ ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇండస్ట్రియల్ కంట్రోల్/ టెలి కమ్యూనికేషన్/ అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ డిజిటల్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ నెట్ వర్కింగ్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ సివిల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని దాని హార్డు కాపీని కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26
చిరునామా: General Manager(HR), Bangalore Metro Rail Corporation Limited, III Floor, BMTC Complex, K.H.Road, Shanthinagar, Bangalore 560027
వెబ్‌సైట్: www.kannada.bmrc.co.in

అడ్మిషన్స్

ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం (ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు)- ఉద్యాన **బిఎస్సీ (ఆనర్స్)**లో ప్రవేశానికి ఉద్దేశించిన **హార్టిసెట్ 2017**కు దరఖాస్తులు కోరుతోంది.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: ద రిజిస్ట్రార్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్, హైదరాబాద్ - 500030
వెబ్‌సైట్: www.skltshu.ac.in

ఐఐఎఎస్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ (ఐఐఎఎస్)- కింద పేర్కొన్న రీసెర్చ్ విభాగాల్లో **ఫెలోషిప్**లకోసం దరఖాస్తులు కోరుతోంది
రీసెర్చ్ విభాగాలు: సోషల్/ పొలిటికల్ అండ్ ఎకనామిక్ ఫిలాసఫీ/ కంపేరటివ్ ఇండియన్ లిటరేచర్ (యాన్షెంట్/ మెడ్‌లెవల్/మోడ్రన్/ ఫోక్/ ట్రైబల్)/ కంపేరటివ్ స్టడీస్(ఫిలాసఫీ/ రెలిజియన్/ హిస్టరీ-హిస్టరియోగ్రఫీ, ఫిలాసఫీ ఆఫ్ హిస్టరీ)/ ఎడ్యుకేషన్/ కల్చర్/ ఆర్ట్స్ - పర్ఫార్మింగ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ లాజిక్ అండ్ మేథమెటిక్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్లాబ్లమ్స్ ఆఫ్ నేచురల్ అండ్ లైఫ్ సైన్సెస్/ స్టడీస్ ఇన్ ఎన్విరాన్‌మెంట్/ ఇండియన్ సివిలైజేషన్ ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ ఏషియన్ నైబర్స్/ ప్రాబ్లమ్స్ ఆఫ్ కాంటెంపరరీ ఇండియా ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ నేషన్ బిల్డింగ్
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30
చిరునామా: Secretary, Indian Institute of Advanced Study, Shimla- 171005
వెబ్‌సైట్: www.iias.ac.in

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్డన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కెటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్ఇద్రిసి
సి) మెర్కెటర్ డి) హెకాటియస్
9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టోగ్రఫి
సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యూయెల్ కాంట్
సి) చాంబర్లీన్ & మౌల్టాన్
డి) రస్సెల్స్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యూయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లెస్టర్
సి) అండ్రొమెడా డి) బెటిర్‌గ్లిక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ప్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సుమెజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సుమైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హకిన్స్ డి) ఆల్ఫ్‌వెన్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) కైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ప్రోటోస్పియర్ బి) కరోనా
సి) క్రోమోస్పియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్పియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు					
		13) బి	20) సి	27) ఎ	34) ఎ
1) సి	7) ఎ	14) బి	21) డి	28) డి	35) సి
2) బి	8) బి	15) డి	22) ఎ	29) సి	36) సి
3) సి	9) సి	16) ఎ	23) బి	30) ఎ	37) బి
4) ఎ	10) ఎ	17) సి	24) సి	31) బి	38) ఎ
5) బి	11) డి	18) డి	25) బి	32) ఎ	39) సి
6) డి	12) ఎ	19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur-613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్‌ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

ఎన్‌ఆర్‌ఐల వివరాలు సేకరించండి: ఎంపీడీవో

రుద్రవరం: ఎన్‌ఆర్‌ఐల వివరాలు సేకరించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నట్లు ఎంపీడీవో నీరజ గురువారం తెలిపారు. మండలానికి చెందిన ప్రపంచ దేశాల్లో ఉన్న ఎన్‌ఆర్‌ఐ వివరాలు సేకరించాలని కార్యదర్శులకు ఆదేశించారు. ఎన్‌ఆర్‌ఐలు ఉండే దేశం, వారి ఈమెయిల్ ఐడీ, వాట్సప్ నెంబర్లు, ఏ దేశంలో ఎన్ని సంవత్సరాల నుంచి ఉంటున్నారు? ఏ వృత్తుల్లో కొనసాగుతున్నారు? తదితర వివరాలు సేకరించాలని తెలిపారు. ఎన్‌ఆర్‌ఐ కుటుంబం ఆర్థిక స్థోమత, కుటుంబ సభ్యుల చిరునామా నమోదు చేయాలని సూచించారు.

నాణ్యమైన భోజనం అందించాలి: ఎంఈవో


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

రుద్రవరం: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో హుసేన్ సాహెబ్ ఆదేశించారు. శ్రీరంగాపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఎల్లావత్తుల, కోటకొండ, కె.కొత్తూరు పాఠశాలలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సీఆర్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

శిరివెళ్లలో..

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని మండల విద్యాధికారి మహబూబ్‌బాషా సూచించారు. మహదేవపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెన్నూరు ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బోయలకుంట్లలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, ఉర్దూ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎమ్మార్ టీకా కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకర్‌ప్రసాద్ పాల్గొన్నారు.


భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

చాగలమర్రిలో..

ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సక్రమంగా నిర్వహించాలని ఎంఈవో అనూరాధ తెలిపారు. గురువారం మద్దూరు ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థుల గ్రేడింగ్‌ను పాఠశాల హెచ్ఎం నిర్మలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఆర్పీ వెంకటనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'వృత్తి విద్యా కోర్సులతో ప్రయోజనం'


మెటీరియల్ పంపిణీ

శిరివెళ్ల: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే వృత్తి విద్యా కోర్సులను నేర్చుకుంటే భవిష్యత్తులో ప్రయోజనకరంగా ఉంటుందని శిరివెళ్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఖాజాహుసేన్ అన్నారు. పాఠశాలలో 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, రిటైల్‌లో లెవెల్ 1, 2 కోర్సులకు సంబంధించిన మెటీరియల్స్‌ను 137 మంది విద్యార్థులకు ఆయన గురువారం పంపిణీ చేశారు. వృత్తి విద్యా కోర్సుల్లో ఉత్తీర్ణులై సర్టిఫికెట్లు సాధించిన విద్యార్థులకు కార్పొరేట్ సంస్థల్లో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రిన్సిపాల్ ఖాజాహుసేన్ తెలిపారు.

'కేసు నమోదు చేయాలి'


వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఆళ్లగడ్డ: విశ్వబ్రాహ్మణుల వంశానికి చెందిన బ్రహ్మంగారి మనువరాలు ఈశ్వరీమాతను కించ పరుస్తూ ప్రచారం చేసిన ఓ న్యూస్ చానల్‌పై కేసు నమోదు చేయాలని పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు గురువారం ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. చానల్‌లో విశ్వబ్రాహ్మణుల సామాజిక వర్గానికి చెందిన ఆమెపై నిందలు, ఆరోపణలను చేయడం తగదని వారు అన్నారు.

ఓటింగ్ విధానంపై అవగాహన


ఓటు వేస్తున్న విద్యార్థులు

ఆళ్లగడ్డ: పట్టణంలోని ఐడీఎస్ పాఠశాలలో ఈవీఎం పద్ధతితో విద్యార్థుల ఎన్నికలను నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల ఎన్నికల్లో ఈవీఎం ద్వారా ఓటింగ్ చేసే విధానాన్ని వివరించినట్లు చెప్పారు. ఎన్నికల తీరును, ఓటింగ్ వేసే విధానాన్ని, ఓటింగ్‌కు ముందు వేలిపై వేసే ఇంకు, బ్యాలెట్ పత్రం తదితర అంశాలను విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్స్ సురేంద్రనాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టండి: ఏఐఎస్ఎఫ్


మాట్లాడుతున్న ధనుంజయుడు

ఆళ్లగడ్డ: నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనుంజయుడు విద్యాశాఖ అధికారులను కోరారు. పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు ఇష్టారాజ్యంగా పెంచుతూ పేద విద్యార్థులను దోచుకుంటున్నాయని మండిపడ్డారు. ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా, వాటిని పాటించకుండా యాజమాన్యాలు పాఠశాలలను నడుపుతున్నారని, ఈ పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న విద్యా సంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు రమాకాంత్, మణిపాల్, శీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.8 లక్షలతో వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు

● ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సిద్ధారెడ్డి

చాగలమర్రి: మండలంలోని గొడిగనూరు, నేలంపాడు గ్రామాల్లో రూ.8 లక్షలతో వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సిద్ధారెడ్డి తెలిపారు. గ్రామాలలో ప్రజలకు శుద్ధజల నీరు అందించేందుకు ఈ వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేశామన్నారు. తిప్పనపల్లె గ్రామంలో రూ.11.50 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ ట్యాంకు ద్వారా ప్రజలకు కొళాయిల నుంచి తాగునీటిని అందిస్తామని ఏఈ సిద్ధారెడ్డి తెలిపారు.

'ఘన వ్యర్థ కేంద్రాలను ఏర్పాటు చేయండి'


మాట్లాడుతున్న ఎంపీడీవో నీరజ

రుద్రవరం: గ్రామాల్లో ఘన వ్యర్థ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎంపీడీవో నీరజ సూచించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చెత్త సేకరించి వాటి నుంచి వానపాముల ఎరువులు తయారు చేయాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను పరిశీలించాలని కార్యదర్శులకు సూచించారు. ప్రజలు పడవేసే చెత్తను ఘన వ్యర్థ కేంద్రాలకు తరలించి వానపాముల ఎరువు తయారీ చేయవచ్చన్నారు.

టీజీపీ ప్రధాన కాలువకు మరమ్మతులు


పరిశీలిస్తున్న అధికారులు

రుద్రవరం: టీజీపీ ప్రధాన కాలువకు రుద్రవరం సమీపంలో మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు టీజీపీ అధికారులు విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు తెలిపారు. టీజీపీ ప్రధాన కాలువను గురువారం పరిశీలించారు. కూలిన సైడువాలును తిరిగి నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు. సైడువాల్, ర్యాంపు, ప్లాస్టరింగ్ వంటి పనులు చేపడుతున్నామని తెలిపారు. అలాగే గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని, మరమ్మతులు పూర్తయితే సాగునీరు అధించవచ్చని అధికారులు తెలిపారు.

గొలుసుకట్టు కుంటల పరిశీలన


పరిశీలిస్తున్న జలవనరులశాఖ ఎస్ఈ చంద్రశేఖర్‌రావు

ఆళ్లగడ్డ: చిన్ననీటిపారుదలశాఖ సబ్‌డివిజన్ పరిధిలోని గొలుసుకట్టు కుంటలను జలవనరుల శాఖ ఎస్ఈ చంద్రశేఖర్‌రావు గురువారం పరిశీలించినట్లు డీఈ రత్నరాజు తెలిపారు. రుద్రవరం మండలంలో గంగిరెడ్డి, బుచ్చిరెడ్డి, గంగమ్మ, అంకిరెడ్డి కుంటలను అభివృద్ధి చేసేందుకు పరిశీలించారని తెలిపారు. ఈ కుంటలను ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టేందుకు ఆ బ్యాంకు ప్రతినిధులు మూడు మాసాల క్రితం రుద్రవరం మండలంలో పరిశీలించి అంచనాలు తయారు చేశారని తెలిపారు. ఆ అంచనాల మేరకు కుంటలకు సంబంధించిన కట్టలు, సెట్లర్లు వంటి వాటిని అభివృద్ధి చేసి తద్వారా పొలాలకు సాగునీరు అందించటంతో పాటు భూగర్భజలాలు అభివృద్ధి చేసేందుకు పరిశీలించారని ఆయన తెలిపారు.

శిరివెళ్ల మండలం

అధికారి	హోదా	నెంబర్
ఇంద్రాణి	తహసీల్దార్	8333988980
సద్గుణబాయి	ఎంపీడీవో	9100971471
శివమల్లేశ్వరప్ప	ఈవోపీఆర్డీ	9866293102
మహబూబ్ బాషా	ఎంఈవో	9963365783
శైలజ	ఎన్‌ఆర్ఈజీఎస్ ఏపీవో	7337317608
అహ్మద్‌బాషా	హౌసింగ్ ఏఈ	7093931276
విజయ్‌కుమార్	పంచాయతీరాజ్ ఏఈ	8886111472
మధుసూదన్‌రెడ్డి	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9100122472
ప్రసాద్	ఐకేపీ ఏపీఎం	9177904923
యుగంధర్‌బాబు	సీఐ	9440795541
సుధాకర్‌రెడ్డి	ఎస్ఐ	9440795542
అనిల్‌కుమార్	విద్యుత్‌శాఖ ఏఈ	9440813405
శ్రీనివాసులు	పశువైద్యాధికారి	9966903849
అబ్దుల్‌హక్	వ్యవసాయాధికారి	8886613112
సత్యనారాయణరాజు	సీహెచ్‌వో	9030293161

పక్కా గృహాలు నిర్మించుకోకపోతే రద్దు: ఏఈ

చాగలమర్రి: గ్రామాలలో లబ్ధిదారులు పక్కా గృహాలను నిర్మించుకోకపోతే రద్దు చేస్తామని హౌసింగ్ ఏఈ సత్యనారాయణమూర్తి హెచ్చరించారు. చాగలమర్రి గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న బేస్‌మెంట్ పనులను గురువారం పరిశీలించారు. బేస్‌మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు వారి ఖాతాలలోనే బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. 508 ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. మూడు విడతలుగా గృహాలను లబ్ధిదారులకు కేటాయిస్తామని తెలిపారు. గృహాల నిర్మాణాలను వేగవంతం చేసుకోవాలని ఏఈ సూచించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ


విగ్రహాలకు పూజలు


క్షీరాభిషేకం చేస్తున్న వేద పండితులు

చాగలమర్రి: పెద్దబోదనం గ్రామ సమీపంలోని అభయాంజనేయస్వామి నూతన విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ శిఖర కుంభాభిషేక మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. బద్వేలుకు చెందిన వేద పండితులు శివకుమార్‌శర్మ, శ్రీనివాసుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. జ్వాల దర్శనం, గో దర్శనం, బలి హరణము, పూర్ణాహుతి నిర్వహించారు. ప్రొద్దుటూరు వారితో నిర్వహించిన చెక్కభజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జయరామయ్య, విగ్రహ దాత ప్రసాద్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వర్షం కోసం సాయినాథ వ్రతం

చాగలమర్రి: మండల కేంద్రంలోని సాయినాథ మందిరంలో గురువారం వర్షం కోసం వేద పండితుల ఆధ్వర్యంలో మహిళలు సాయినాథ వ్రతం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో సాయినాథ పుస్తక పఠన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయినాథ పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జనార్దన, లక్ష్మీనారాయణ, నాగభూషణం, వినయ్‌కుమార్, రఘురామ్, సంజీవ, నాగేశ్వరరావు, సుధాకర్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.


సాయినాథ వ్రతం చేస్తున్న మహిళలు

'వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదు'

చాగలమర్రి: విద్యార్థులు వ్యాధులను నిర్లక్ష్యం చేయకూడదని వైద్యుడు మల్లికార్జున్‌రెడ్డి సూచించారు. మల్లెవేముల పాఠశాలలో విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. చేశారు. అనంతరం మీజిల్స్ రుబెల్లా వ్యాధులపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరు ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 8వ తేది వరకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రమణారావు, సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, రామచంద్రుడు, ప్రవీల, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

ఎమ్మార్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

● వైద్యాధికారి రాజ్యలక్ష్మి

దొర్నిపాడు: ఎమ్మార్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరమవుతాయని వైద్యాధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. గురువారం దొర్నిపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని 355 మంది విద్యార్థినులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఎమ్మార్ వ్యాక్సిన్ 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు వేయిస్తున్నామని తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు 85 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌వో లతీఫ్‌ఖాన్, సూపర్‌వైజర్లు లక్ష్మీదేవి, ఓబులేసు, సిబ్బంది అరుణ, ప్రతిభ, పరిమళ, మాణిక్యమ్మ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

'ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు'

చాగలమర్రి: విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సంధ్యారాణి అన్నారు. గురువారం బడి రుణం తీర్చుకుందాం కార్యక్రమం నిర్వహించారు. పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన కరీన, సన అనే విద్యార్థినులకు గోల్డ్ మెడల్లను ప్రదానం చేసి అభినందించారు. కార్యక్రమంలో సీఆర్పీ అమీర్‌ఖాన్, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.


గోల్డ్ మెడల్ ప్రదానం చేస్తున్న హెచ్‌ఎం సంధ్యారాణి

యువకుల రక్తదానం

ఆళ్లగడ్డ: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించినట్లు పట్టణానికి చెందిన హనుమాన్ హర్డ్‌వేర్ నిర్వాహకుడు భరత్‌కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో పట్టణంలోని ఎస్‌ఏఆర్‌ఎండీ కళాశాల విద్యార్థులు 10 మంది, ఆర్యవైశ్య సంఘానికి చెందిన 20 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు.


రక్తదానం చేస్తున్న యువకుడు

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	లై
భవాని:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ మినీ:	నక్షత్రం
ఏవీ:	జయ జానకి నాయక
రామలక్ష్మి:	ఫిదా

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	50
వంకాయలు	60
బంగాళాదుంప	30
మట్టికాయలు	20
బీన్స్	50
కాకరకాయలు	40
క్యాలీఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	60
క్యాబేజీ	30
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్‌రూట్	40
పచ్చిమిర్చి	40
ఉల్లిగడ్డలు	25
చిక్కుడు కాయలు	40
అల్లం	80

పొలం బాటలో అధికారులు

ఉయ్యాలవాడ: మండలంలోని వ్యవసాయాధికారులు గురువారం పొలంబాట పట్టారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఉయ్యాలవాడ, సర్వాయిపల్లె గ్రామ పొలాల్లో పర్యటించారు. పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. పత్తి పంటను ఆశించే గులాబి రంగు పురుగుల బెడద నుంచి పంటను రక్షించుకునే విధానాలు, క్రిమి సంహారక మందులు వాడే పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ప్రతి రోజూ 2 గ్రామాల్లో పర్యటిస్తామని వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఈఓలు పాల్గొన్నారు.


పంటలను పరిశీలిస్తున్న అధికారులు

దొర్నిపాడులో..

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారి కల్యాణ్ కుమార్ అన్నారు. రైతులు ఆరుతడి పంటలతో అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ప్రతి ఏడాది రైతులు పంట మార్పిడి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి వెంకటసుబ్బయ్య, ఎంఎస్‌వో హరిబాబు, ఎంపీఈవోలు తస్లీమా తదితరులు పాల్గొన్నారు.


రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయాధికారి

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.



మిథునరాశి: (మే21-జూన్21): బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘ కాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): స్పెక్యులేషన్లు, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. వైద్య, ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభప్రదం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు'

కర్నూలు(న్యూసిటీ): జిల్లాలోని బీడీ లేదా సున్నపురాయి లేదా గని కార్మికుల పిల్లలకు ఉపకారవేతనాలు ఇవ్వనున్నట్లు బీడీ కార్మిక సంక్షేమ సంఘం డిస్పెన్సరీ వైద్యుడు డా.కిషోర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు ఈ ఉపకారవేతనాలకు అర్హులని పేర్కొన్నారు. ప్రీమెట్రిక్ (1 నుంచి 10వ తరగతి వరకు) విద్యార్థులు సెప్టెంబర్ 30 వరకు, పోస్టుమెట్రిక్ (ఇంటర్‌మీడియట్, ప్రొఫెషనల్ డిగ్రీ వరకు)విద్యార్థులు అక్టోబర్ 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. National scholar shipportal లేదా schoar-ship.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు బీ.క్యాంపు పోస్టాఫీసు వద్ద డిస్పెన్సరీలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

'బ్రాహ్మణులు వృద్ధాప్య పింఛన్‌కు దరఖాస్తు చేసుకోండి'

కర్నూలు(సీ.క్యాంప్): బ్రాహ్మణ కార్పొరేషన్‌లో నిలిచిపోయిన కాశ్యపథకం ప్రారంభం కావడంతో బ్రాహ్మణ వృద్ధులు పింఛన్ కోసం ఆన్‌లైన్ చేసుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు కోరారు. గురువారం స్థానిక బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. విద్యా భారతి స్కీం కోసం సెప్టెంబర్ 30 తేదీలోపు ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకోవాలని కోరారు. ఈ పథకం ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు వర్తిస్తుందని చెప్పారు. 1 నుంచి 6వ తరగతి వరకు రూ.5వేలు, 7 నుంచి 10 వరకు రూ.7వేలు, ఇంటర్‌కు రూ15 వేలు, డిగ్రీకి రూ.25వేలు, బీటెక్, ఎంటెక్ రూ.35వేలు ఇస్తారని చెప్పారు. వివరాలకు కర్నూలు పాత కంట్రోల్ రూంకు దగ్గరలోని బంగి అనంతయ్య కాంప్లెక్స్‌లోని బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

'తాగునీటి అవసరాలకు ఎల్లెల్సీ నీరు'

హాలహర్వి: కర్నూలు పట్టణం, జిల్లా ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ సత్యనారాయణ సూచన మేరకు ఎల్లెల్సీ ద్వారా 500 క్యూసెక్కులను కాల్వకు విడుదల చేసినట్లు టీబీపీ బోర్డు అధికారులు తెలిపారు. ఈ నీరు కేవలం తాగునీటికే వినియోగించాలని బోర్డు డీఈ సుబ్బయ్య తెలిపారు. రైతులు సాగునీటికి వాడుకుని అవకాశం ఉన్నందున ఆంధ్ర పరిధి వరకు ఎల్లెల్సీపై బందోబస్తు చర్యలు చేపట్టారు.

'20న ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ'

కర్నూలు(న్యూసిటీ): జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి ఉపాధ్యాయులకు నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)పై 20వ తేదీన ఉదయం 8 గంటలకు శిక్షణ ఇవ్వనున్నట్లు డీవో తాహేరాసుల్తానా ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు డివిజన్‌లోని ఉపాధ్యాయులకు దిన్నెదేవరపాడు, కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో, డోన్ డివిజన్‌కు డోన్‌లోని ఒనిరో హైస్కూల్‌లో, నంద్యాల డివిజన్‌కు నంద్యాలలోని కాంతినగర్ వెంకటేశ్వర విద్యామందిరంలో శిక్షణ ఉంటుందన్నారు.

16 మండలాల్లో వర్షం

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో ఈ రోజు వర్షపాత వివరాలు ఇలా ఉన్నాయి. ఆదోనిలో 27.6 ఎంఎం, ఆళ్లగడ్డలో 24.4 ఎంఎం, హోళగుంద 20.4 ఎంఎం, ఆలూరులో 12.8 ఎంఎ, కొత్తపల్లి 10.7 ఎంఎం వర్షం నమోదయింది. మిగిలిన మండలాల్లో 5 నుంచి 10 ఎంఎం వర్షం కురిసింది. ఆగస్టులో 135 ఎంఎం కురవాల్సి ఉండగా ఇప్పటికి 61.1 ఎంఎం వర్షం నమోదయ్యింది.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	వచ్చినది(క్వింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
వేరుశనగ	122	2289	4560
పూలవిత్తనాలు	19	2728	2898
ఆముదం	6	3861	4076
ఉల్లి	5572	1110	2370
కందులు	1	3620	3620
మొక్కజొన్న	3	1234	1234

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	338	3600	5628
వేరుశనగ	153	3016	4758
ఆముదం	19	3952	4096

ఆన్‌లైన్ కోర్సులను వినియోగించుకోండి

● ఆర్‌యూ వీసీ



మాట్లాడుతున్న వీసీ నరసింహులు

కర్నూలు(ఎడ్యుకేషన్): రాయలసీమ విశ్వ విద్యాలయంలోని విద్యార్థులు ఆన్‌లైన్ కోర్సు లను సద్వినియోగం చేసుకోవాలని వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ నరసింహులు కోరారు. గురువారం యూనివర్సిటీలోని సెనేట్‌హాల్‌లో ఏర్పాటుచేసిన ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తరగతులకు హాజరవుతూ నైపుణ్యం పెంచు కునేందుకు నూతన ఎస్‌పీపీ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. కొత్తగా హాస్టల్ భవనం, లైఫ్‌సైన్స్, మ్యాథ్స్ ల్యాబ్‌ను నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ అమర్‌నాథ్, మధుసూదన్‌వర్మ, డిప్యూటీ వార్డెన్లు పాల్గొన్నారు.

'బాలల సంరక్షణ కేంద్రాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): బాలల సంరక్షణా కేంద్రాలను అనధికారికంగా నడపరాదని, తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా పర్యవేక్షణాధికారి రామసుబ్బారెడ్డి ఆదేశించారు. గురువారం స్థానిక బుధవారం పేటలో సాయి ఎడ్యుకేషనల్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీని జిల్లా స్థాయి పర్యవేక్షణ బృందం సభ్యులు పద్మ, లీగల్ కమ్ ప్రొహిబిషన్ ఆఫీసర్ లక్ష్మి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనధికార కేంద్రాల నిర్వాహ కులకు ఏడాది జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తామన్నారు. త్వరలో నగరం లోని అన్ని బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేస్తామన్నారు.

'హిందీ భూషణ్, విద్వాన్ పరీక్షలకు దరఖాస్తు చేసుకోండి'

కర్నూలు(ఎడ్యుకేషన్): హైదరాబాద్ హిందీ ప్రచారసభ నిర్వహించే పరీక్షలకు 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రచారసభ కోఆర్డినేటర్ రాయలసీమ కన్వీనర్ రజాక్ వలి ఒక ప్రకటనలో తెలిపారు. 4 నుంచి 7 తరగతి చదువుతున్న విద్యార్థులు నాగరిబోధ్, ప్రవేశ, ప్రథమ, మధ్యమ, ఉత్తమ పరీక్ష రాసేందుకు, 8వ తరగతి చదువుతున్నవారు విశారద్, పది పాసైన వారు భూషణ్ పరీక్షకు, ఇంటర్, డిగ్రీలో సెకండ్ లాంగ్వేజ్‌గా హిందీ ఉన్నవారు విద్వాన్ పరీక్షకు అర్హులని పేర్కొన్నారు. వివరాలకు 9951984402, 9441151286ను సంప్రదించాలని కోరారు.

'20న జాతీయ స్థాయి ఆధునిక నృత్య పోటీలు'

కర్నూలు (కల్చరల్): కర్నూలులోని ఎస్‌వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ సంస్థ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సాంస్కృతిక మేళా-2017లో భాగంగా 20వ తేదీన జాతీయ స్థాయి ఆధునిక నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు, కర్నూలు ఎమ్మెల్యే ఎస్‌వీ మోహన్‌రెడ్డి, అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు స్థానిక కృష్ణానగర్ రైల్వే గేటు సమీపంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాలులో ఉదయం 9 గంటలకు ప్రారంభమ వుతాయని, సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో సోలో, డ్యూయెట్, గ్రూప్స్ నృత్యాలకు పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి విభాగం నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పోటీల్లో పాల్గొన్న అందరికి ప్రశంసాపత్రాలు ఇస్తామన్నారు.

ఎంఆర్ వాక్సినేషన్‌లో జిల్లా మూడో స్థానం

ప్రథమ స్థానంలో తూర్పుగోదావరి, రెండో స్థానంలో గుంటూరు

కర్నూలు(హాస్పిటల్): తట్టు, రుబెల్లా నివారణకు ఎంఆర్ టీకా వాక్సి నేషన్‌లో కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలిచింది. తూర్పుగోదావరి మొదటి, గుంటూరు రెండోస్థానంలో ఉంది. జిల్లాలో 10.54 లక్షల మందికి పిల్లలకు టీకాలు వేయడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 6,64,745 మందికి వేశారు. కాగా జిల్లాలో 10.54 లక్షల మందికి పిల్లలకు టీకాలు వేయడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 6,64,745 మందికి వేశామని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వై నరసింహులు తెలిపారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, గౌతమ్‌నంద, జయ జానకి నాయక, లై **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** ఫిదా, లై, ఫిదా, **భరత్ కాంప్లెక్స్:** లై, వాసుకి, దర్శకుడు **విక్టరీ:** బాహుబలి 2.

జంబ్లింగ్ వర్డ్స్

1. BONB ▶........................
2. YABB ▶........................
3. TOAC ▶........................
4. CHIR ▶........................
5. ICNH ▶........................

జంతర్‌మంతర్

1. ర్ణయంని ▶........................
2. భఅయం ▶........................
3. దులుస్తు ▶........................
4. రోపక్షం ▶........................
5. యికిరా ▶........................

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ
ముసుగులో లేను
జేబులో ఉన్నా కానీ జాబులో లేను
గీతలో ఉన్నా కానీ గీటులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

సమస్త తప్పిదాలకూ కారణం మనసు. దాన్ని సరిగ్గా ఉంచుకుంటే ఎప్పటికీ తప్పులు చేయవు.
- గౌతమ బుద్ధుడు

'ఐక్యూ'లో ఐన్‌స్టీన్‌ను దాటేశాడు!



రాహుల్ కుటుంబం ఉత్తర లండన్‌లోని బార్నెట్ ప్రాంతంలో నివసిస్తోంది. రాహుల్ తండ్రి మనీష్ ఐటి కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తల్లి కోమల్ ఫార్మసిస్ట్. రాహుల్ వయసు పన్నెండేళ్లు. బ్రిటన్‌లోని 4 చానల్‌లో ఓ వారం పాటు జరిగిన 'చైల్డ్ జీనియస్' కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటున్నాడు. ఈ పోటీ కోసం సదరు కార్యక్రమ నిర్వాహకులు 8-12 ఏళ్లలోపు వయసున్న 20 మందిని ఎంపిక చేశారు. వారే పోటీలో పాల్గొంటారు. తొలి రౌండ్‌లోనే రాహుల్ కత్తిలాంటి కుర్రాడనిపించుకున్నాడు. స్పెల్లింగ్ టెస్ట్‌లో పూర్తి మార్కులు పొందాడు. జ్ఞాపకశక్తి పరీక్షలో 15 ప్రశ్నలకు గానూ 14 ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చాడు. అతని ఐక్యూ లెవల్‌ను 162గా నిర్ధారించారు. ఇది ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ ఐక్యూ లెవల్ కంటే ఎక్కువ కావటంతో రాహుల్ మోస్ట్ పాపులరయ్యాడు. ఇక తదుపరి పరీక్షల తర్వాత ఈ వీకెండ్‌లో విజేతను ప్రకటిస్తారు.

ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రాహుల్ అనే కుర్రాడి ఐక్యూ (ఇంటిలిజెంట్ కోషంట్) గురించి గూగుల్‌ను ఎక్కువ శాతం అడుగుతున్నారట. బ్రిటన్‌లోని చానెల్ 4 టీవీలో 'చైల్డ్ జీనియస్' కార్యక్రమం ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే గట్టోడు అనిపించుకున్న రాహుల్ ఓవర్‌నైట్ హీరో అయ్యాడు. ఈ బుడతడు భారత సంతతికి చెందినవాడు కావటం మరో విశేషం.



4 చానల్ 'చైల్డ్ జీనియస్' కార్యక్రమానికి హాజరైన చిన్నారులు

లాటిన్ భాషపై ప్రేమ..

"మ్యాథ్స్, జీకే అంటే ఇష్టం. నా ఫేవరేట్ భాష లాటిన్. నాకు తెలిసి నేను మేధావి అనుకుంటా. ఏ విషయాన్నైనా సులువుగా గుర్తుంచుకుంటాను. ఎప్పుడూ అందరికంటే ది బెస్ట్ ఉండాలి.. అనుకునే మెంటాలిటీ నాది" అంటూ రాహుల్ చెప్పుకొచ్చాడు. ఏదైనా రివైజ్ చేసుకోలేకపోతే రాహుల్ బాధపడిపోతాడట. ఆటలాడుకునే ఆడుకునే ఎక్స్ బాక్స్ తన దగ్గర ఉంటే తెగ హ్యాపీగా ఫీలవుతాడట ఈ బాల మేధావి.

మా వాడే విజేత

రాహుల్ జ్ఞాపకశక్తి భేష్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. అన్నట్లు విశేషమేంటంటే రాహుల్ శిక్షణ తీసుకుంది స్వయాన తన తండ్రి దగ్గరే. మొత్తానికి రాహుల్ తలితండ్రులు మాత్రం ఈ పోటీలో తమ కొడుకు విజేతగా నిలుస్తాడని నమ్మకంగా చెబుతున్నారు. ఈ వారాంతంలో జరిగే ఫైనల్‌లో రాహుల్ విజేత కావాలని మనమూ కోరుకుందాం!


టంగ్ ట్విస్టర్స్


1. Who ever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan
5. A black bloke's back brake-block broke.

ఔనా!

ఎక్కువ ఐక్యూ (ఇంటెలిజెంట్) ఉన్న వాళ్లకు బ్రెయిన్ యాక్టివిటీ కూడా ఎక్కువే! ఆ కారణంగా వీళ్లు డిప్రెషన్‌కు గురైతే ఆ ప్రభావం మిగతా వాళ్లకంటే వీళ్లపై 3 రెట్లు ఎక్కువగా ఉంటుంది.

బొమ్మ గీయండి






చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : రోహిత్ కళ్లు మూసుకుని రాస్తున్నావేంటి?
రోహిత్ : పరీక్షల్లో చూసి రాయకూడదని మా అమ్మ చెప్పింది టీచర్.
టీచర్ : !!!

దారి కనుక్కోండి



జత పరచండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. NOBB 2. BABY 3. COAT 4. RICH 5. CHIN **జంతర్‌మంతర్ :** 1. నిర్ణయం 2. అభయం 3. దుస్తులు 4. పరోక్షం 5. కిరాయి **చెప్పగలరా? :** విజేత

మృత్యు కుహరాలు

● ప్రమాదకరంగా బోరు గుంతలు
● నీరు పడని బోరు బావులను మూసేయడంలో నిర్లక్ష్యం
● పట్టించుకోని అధికార గణం..

బోరు బావులు బాల్యాన్ని మింగేస్తున్నాయి. తరచూ ఎక్కడో ఒకచోట ఇలాంటి ఘటనలు. రెండేళ్ల కింద రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఇక్కారెడ్డిగూడలో చిన్నారి మీనా బోరుబావిలో పడిపోయింది. తాజాగా గుంటూరు జిల్లా వినుగొండ మండలం ఉమ్మడివరంలో రెండేళ్ల కుమారుడు చంద్రశేఖర్ పాలంలో ఉన్న బోరుబావిలో పడిపోయాడు. తక్షణ చర్యల వల్ల ఈ చిన్నారి ప్రాణాలతో బయటపడ్డాడు. జిల్లాలో కూడా నోళ్లు తెరచుకున్న బోరు బావులు పంట పొలాల్లో, ఊళ్లలో చాలా ఉన్నట్లు సమాచారం. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఏదైనా ప్రమాదం జరిగితేగాని స్పందించరా? అనే విమర్శలు వినిపిస్తున్నాయి. - ఎమ్మిగనూరు



గోనెగండ్ల రోడ్డు రైస్‌మిల్లు ఎదురుగా ఉన్న పొలంలో బోరు వేసి అలాగే వదిలివేసిన దృశ్యం

తాగు, సాగునీటి అవసరాల కోసం బోర్లు తవ్వుతున్నారు. నీరు పడని వాటిని మూసేయడం లేదు. అలాగే వదిలివేస్తున్నారు. చిన్నారులు వీటిలో పడిపోతున్నారు. అయినా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి. ఆ తర్వాత వదిలివేస్తున్నారు. కొంతమంది రైతులు వెంటనే ఇలాంటి నిరుపయోగ ఈ దిశగా గ్రామాల్లో సర్పంచ్‌లు స్పందిస్తున్నారు. అయినా చాలా పెద్ద ఎత్తున పొలాల్లో బోరు గుంతలు నోళ్లు తెరచుకొనే ఉన్నాయి.

మండల కేంద్రమైన పెద్దకడుబూరు సమీపంలో ఎల్లెల్సీ కాలువ దగ్గర గతంలో ఉన్న, దొడ్డిమేకల గ్రామ పొలాల్లో ఉన్న గుంతలను రైతులు పూడ్చుకున్నారు. మండల కేంద్రమైన కోసిగి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న బోరును, ఎస్సీ కాలనీ 3వ వార్డు సమీపంలోని పొలంలో ఉన్న బోరు గుంతలను సర్పంచ్ అధ్వర్యంలో స్థానికులు పూడ్చి వేశారు. మంత్రాలయంలోని రామచంద్ర నగర్‌లో గతంలో ఉన్న బోరు బావి గుంతను స్థానికులు పూడ్చివేశారు.

అలాగే ఉన్న గుంతలు

ఎమ్మిగనూరు పట్టణ సమీపంలోని గోనెగండ్ల రోడ్డులో డీపీ 80 కాలువను అనుకొని ఉన్న పొలాల్లో ఓ రైతు రెండు చోట్ల బోర్లు వేయించాడు. నీరు పడకపోవడంతో వాటిని కేసింగ్ పైపులతో అలాగే వదిలేశారు. మరో రైతు కేపింగ్ పైపుకు గోనెసంచి చుట్టి వదిలివేశాడు. సిరాళదొడ్డి గ్రామానికి వెళ్లే రహదారిని అనుకొని ఓ పొలంలో ఓ రైతు రెండు చోట్ల బోరు వేసి నీరు పడకపోవడంతో కేపింగ్ పైపును పూడ్చకుండా అలాగే వదిలేశాడు. మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామ సమీపంలోని లక్ష్మీపేటను అనుకొని ఉన్న ఓ రైతు పొలంలో బోరు వేసి నీరు పడకపోవడంతో అలాగే వదిలివేశారు. అదే మండలంలో దొడ్డి మేకల, గంగులపాడు, పెద్దకడుబూరు గ్రామ పొలాల్లో ఇలాంటి ప్రమాదకరమైన బోరు గుంతలు చాలా ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రాలయం శివారుల్లో కూడా ఇలా కేపింగ్ పైపుతో వదిలేసిన బోర్లు ఉన్నాయి.

ప్రాణాలు పోతున్నా మార్పు రాదా?



ఆలూరు మండలం అరికెరలో నోరు తెరిచిన బోరు

ఆదోని: ఆదోని డివిజన్‌లో వర్షాభావం, భూగర్భజలాలు తగ్గిపోవడంతో రైతులు తమ పంట పొలాల్లో ఎక్కడపడితే అక్కడ బోర్లు వేయించుకోవాల్సి వస్తోంది. నీరు పడని వాటిని వెంటనే పూడ్చేయడం లేదు. వీటిపైన రాళ్లు పెడుతున్నారు. గోనె సంచి చుట్టేస్తున్నారు. చిన్నారులు ఆడుకుంటూ వెళ్లి అందులో పడిపోతున్నారు. చాలా చోట్ల నీరు పడని బోరుపై వెల్ క్యాపింగ్ చేయడం లేదు. చిన్నారులు వాటిలో పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే స్పందిస్తారు

ఆదోని మండలంలోని కుప్పగల్, గణేకల్లు, పాండవగల్లు, ఆస్పరి మండలంలోని బిల్లేకల్, శంకరబండ, హలిగేర, చిన్నహోతూరు, ఆలూరు మండలంలోని అరికెర, హుళేబీడు, కాత్రికి, కమ్మరచేడు, పెద్దహోతూరు తదితర ప్రాంతాల్లో బోరుబావులు తవ్వారు. నీరు పడకపోవడంతో వాటిని అలానే వదిలేశారు. బోరుబావి తవ్వే ప్రతి ఒక్కరూ వాల్టా చట్టం ప్రకారం నిబంధనలు పాటించేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. హాలహర్వి మండలంలో నిట్రవట్టి, బాపురం, పచ్చరపల్లి, జేహొసల్లి, బిల్లేహాల్, విరుపాపురం గ్రామాల్లో అనేక మంది బోరుబావులను తవ్వి వదిలేశారు.



ఇంటి ముందు బోరు తవ్వి వదిలేసిన చిత్రం ఇది. దీన్ని పట్టుకొని చిన్నారులు ఆడుకుంటున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎంత నష్టమో అధికారులు ఆలోచించడం లేదు. ఇది హాలహర్వి మండలం నిట్రవట్టి గ్రామం.

నోళ్లు తెరచిన బోరు



పగిడ్యాలలో ప్రమాదకరంగా ఉన్న బోరుగుంత

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు నియోజకవర్గం బిజినవేముల అంచ సమీపంలో రోడ్డు పక్కన్న వేసిన బోరుబావి మూసివేయలేదు. పట్టణ శివారుల్లో వేసిన బోరు గుంతలపై రాళ్ల మూతగా పెట్టారు. జూపాడుబంగ్లా మండలంలోని తర్తూరు, జూపాడు బంగ్లా, తంగడంచ, భాస్కరాపురం, మండ్లెం గ్రామాల పరిధిలో పంట పొలాల్లో బోరుబావులు తవ్వి వదిలివేశారు. పగిడ్యాల మండలంలో కూడా వివిధ గ్రామాల్లోని రైతుల పొలాల్లో బోరు బావులు తవ్వించి పూడ్చి వేయకుండా అలాగే వదిలి వేశారు.

నూతన ఉత్సవర్లకు సంప్రోక్షణ

● రూ.2.50 లక్షల విలువచేసే స్వామి అమ్మవార్ల పంచలోహ విగ్రహాలు
● దేవస్థానానికి అందజేసిన దాత





నూతన ఉత్సవమూర్తులు, ఆలయ ప్రదక్షిణలో ఉత్సవరులు

శ్రీశైలం: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల నూతన ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు శుక్రవారం సంప్రోక్షణాది క్రతువులు జరిపారు. దేవస్థానానికి రూ.2.50 లక్షల విలువ చేసే స్వామి అమ్మవార్ల పంచలోహ విగ్రహాలను ఓ దాత సమర్పించారు. శుక్రవారం ఉదయం ఆలయ ప్రాంగణంలోని వృద్ధమల్లికార్జున స్వామివార్ల ఆలయ ముఖ మండపంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో నూతన ఉత్సవర్లకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మహాగణపతి పూజ చేసి ఉత్సవమూర్తుల విగ్రహాలకు సంప్రోక్షణ చేశారు. కార్యక్రమంలో విభాగాధికారి కృష్ణారెడ్డి, ఆలయ అర్చక, పండిత సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన ఖరారు

రేపటి నుంచి రెండు రోజులు నంద్యాలలో ఉప ఎన్నిక ప్రచారం

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు రోజుల పాటు ప్రచారం నిర్వహించేందుకు పర్యటన ఖరారైనట్లు జిల్లా టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు చంద్రబాబు ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. 19వ తేదీ ఉదయం 10 గంటలకు అయ్యలూరు గ్రామం వద్దకు హెలిక్యాప్టర్ ద్వారా చేరుకుంటారని తెలిపారు. 10.30 గంటలకు అయ్యలూరు జనంతో మాట్లాడటం, 11.30గంటలకు పొన్నాపురం రోడ్‌షో, 1.30కి ఎన్‌జీవో కాలనీ లో రోడ్‌షో, 3.30కి గాంధీచౌక్‌లో జనంతో మాట్లాడటం, నడిగడ్డలో 4.30కి రోడ్‌షో, 5.30కి ఎన్‌టీఆర్ షాదిఖానా రోడ్‌షో, శ్రీనివాసనగర్ సెంటర్ వద్ద 6.30 గంటలకు రోడ్‌షో, సూరజ్ గ్రాండ్ సర్కిల్ వద్ద రాత్రి 8 గంటలకు జనంతో మాట్లాడటం ఉంటుందని ఆయన తెలిపారు. సూరజ్ గ్రాండ్‌లోనే చంద్రబాబు బస చేయనున్నారని తెలిపారు. 20వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్‌టీఆర్ షాది ఖానాలో ముస్లిం మైనార్టీలతో సమావేశం, 11.15కు మున్సిపల్ టౌన్‌హాల్‌లో బలిజ సంఘం వారితో సమావేశంలో చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు.

మధ్యాహ్నం 1.00 గంటలకు అయ్యలూరు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకొని తిరుగు ప్రయాణమవుతారని సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు.

ప్రతి చిన్న విషయం వెబ్‌కాస్టింగ్ చేయాలి: కలెక్టర్

కర్నూలు(న్యూసిటీ): నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా ఈనెల 23వ తేదీ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో జరిగే ప్రతి చిన్న అంశాన్ని వెబ్ క్యాస్టింగ్ చేయాలని కలెక్టర్ సత్యనారాయణ ఇంజనీరింగ్ విద్యార్థులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో పోలింగ్ వెబ్ కాస్టింగ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం, చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి, జిల్లా యంత్రాంగం వెబ్ కాస్టింగ్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించనుందని పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతి చిన్న అంశాన్ని వెబ్ కాస్టింగ్ ద్వారా చిత్రీకరించాలన్నారు. పోలింగ్‌లో వెబ్ కాస్టింగ్ అతికీలకమైన అంశంగా ఎన్నికల సంఘం సూచించిందని, ఈ మేరకు వెబ్ కాస్టింగ్‌లో పూర్తిస్థాయి శిక్షణ పొంది ఏ చిన్న అనుమానం వచ్చినా శిక్షకులకు అడిగి తెలుసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతి సన్నివేశాన్ని మైక్రో అబ్జర్వర్ పరిశీలిస్తుంటారని అప్పగించిన వెబ్ కాస్టింగ్ పనులు అతి జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. రహస్య ఓటింగ్ విధానాన్ని మినహా మిగిలిన పోలింగ్ ప్రక్రియనంతటిని వెబ్ కాస్టింగ్ చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, సాంకేతిక డీఐఓ, ఈసీఎల్ఐ ఇంజనీర్, పుల్లారెడ్డి, పుల్లయ్య, సుబ్బారెడ్డి కళాశాలల ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

చిప్పగిరిలో ముగిసిన సప్తభజనలు

చిప్పగిరి: వర్షం కోసం చిప్పగిరిలో భోగలింగేశ్వర స్వామి ఆలయంలో చేపట్టిన సప్తభజనలు గురువారంతో ముగిశాయి. ఉదయం ఆలయం నుంచి ఊరేగింపుగా మంగళవాయిద్యాలు, తప్పెట్ల మధ్య ఊర పెద్దబావి వద్దకు వెళ్లి గంగమ్మకు పూజలు చేశారు. అక్కడి నుంచి గంగను తీసుకొని భోగేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి శివపార్వతులకు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇలా పూజలు నిర్వహిస్తే వర్షం తప్పక వస్తుందనే నమ్మకం ఉందని భక్తులు పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టామని గ్రామపెద్దలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

పారిశుధ్య మెరుగునకు కృషి

ఈవో శ్రీహరి, ఆలూరు



ఆలూరు రూరల్: మేజర్ గ్రామ పంచాయతీ ఆలూరులో పారిశుధ్య మెరుగునకు కృషి చేస్తున్నట్లు ఈవో శ్రీహరి తెలిపారు.

ప్ర: పారిశుధ్య మెరుగునకు చర్యలు చేపడుతున్నారా?

జ: వర్షాకాలం కావడంతో నెల రోజుల పాటు ప్రత్యేక సిబ్బంది ద్వారా డ్రైనేజీలు, మురుగునీరు నిల్వ ఉండకుండా పారిశుధ్య పనులు చేపట్టాం. దోమల నివారణ మందు పిచికారీ చేస్తున్నాం.

ప్ర: ప్రభుత్వ కార్యాలయాల వద్ద అపరిశుభ్రత నెలకొంది కదా?

జ: సాంఘిక సంక్షేమ భవనం, అటవీ శాఖ కార్యాలయాల వద్ద డ్రైనేజీ కాల్వలు లేకపోవడంతో పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం.

ప్ర: చెరువు స్థలం ఆక్రమించిన వారికి నోటీసులు అందజేశారా?

జ: కమిషనర్ ఆదేశాల మేరకు చెరువు కట్టపై ఉన్న బంకులను తొలగించాలని ఇప్పటికే నోటీసులు అందజేశాం. చెరువు కట్టపై చెట్లు, విద్యుత్ అలంకరణ, వాకర్స్‌కు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: శ్యానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లేకపోవడం ఇబ్బందిగా ఉంది కదా?

జ: పంచాయతీకి శ్యానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లేకపోవడంతో ఇబ్బంది ఉన్న మాట వాస్తవమే. జూనియర్ అసిస్టెంట్ లేరు. ఈ విషయంపై పై అధికారులకు తెలియజేశాం.

ప్ర: పంచాయతీకి ఆదాయం సమకూరుస్తున్నారా?

జ: ఆలూరు మేజర్ పంచాయతీకి ఆదాయం సమకూర్చేందుకే కృషి చేస్తున్నాం.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

ఇబ్బందుల్లో ప్రయాణికులు, వాహనదారులు



గుంతలు పడిన గజ్జహళ్లి రహదారి

హొళగుంద(ఆలూరురూరల్): గ్రామీణ రహదారులు అధ్వానస్థితికి చేరుకోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఎన్నోసార్లు గ్రామాలకు వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా తమ రహదారుల గోడు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. హొళగుంద మండలంలోని గజ్జహళ్లి, ఇంగళదహాళ్, మార్లమడికి, కోగిలతోట, హొన్నూర్‌క్యాంప్, ముద్దటమాగి, సమ్మతగేరి తదితర గ్రామీణ రహదారులు గుంతలు పడి కంకరతేలి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి బురదమయంగా మారడంతో ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు అవస్థలు పడుతున్నారు. హొళగుందలో ఆర్‌అండ్‌బీ రోడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. మరమ్మతు చేపట్టాలని ఎన్నో సార్లు అధికారులకు చెప్పినా పట్టించుకునే నాథుడు కరువయ్యారని ప్రయాణికులు వాపోతున్నారు.

బళ్లారి, శిరుగుప్ప, హొస్పేట్ తదితర దూర ప్రాంతాలకు వెళ్లే మార్లమడికి ప్రధాన రహదారి శిథిల వస్థకు చేరుకుంది. ఆ రోడ్డులో ప్రయాణం నరకయాతనంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధ్వాన స్థితికి చేరుకున్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని ఆయా గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రయాణం చేయాలంటే ఇబ్బంది



రోడ్డు కంకరతేలి, గుంతలు పడడంతో ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు పడుతున్నాం. వర్షాలు వస్తే రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. వృద్ధులు, చిన్నారులు, మహిళలు అవస్థలు పడాల్సిందే. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా ప్రయోజనం లేదు.

- ఈరన్న, గజ్జహళ్లి

మార్లమడికి రహదారిని బాగు చేయండి



హొళగుంద నుంచి మార్లమడికి రహదారి శిథిలావస్థకు చేరుకుంది. ఆంధ్ర, కర్ణాటకకు ప్రధాన రహదారి కావడంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా ఉంది. వర్షాకాలం కావడంతో బురద, కంకర తేలిన రాళ్ల వద్ద వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి.

- భాస్కర్, మార్లమడికి

కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

సీపీఐ కరువు పరిశీలన బృందం



విరుపాపురంలో వేరుశనగ పంటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): విత్తనాలు మొలకెత్తక రైతులు తీవ్రంగా నష్టపోయారని, కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించి ఆదుకోవాలని సీపీఐ మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, సహాయ కార్యదర్శి గిడ్డయ్య, జగన్నాథం అన్నారు. గురువారం ఆదోని నియోజక వర్గంలోని విరుపాపురం గ్రామంతో పాటు పలు గ్రామాల్లో వర్షాభావం వల్ల ఎండిపోయిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షం రాక పంట లకు పెట్టిన పెట్టుబడులు రూ.20వేల నుంచి రూ.30వేలు వరకు నష్టపోయారన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకొని నెలకు రూ.10 వేలు పింఛన్‌తో పాటు రూ.20వేలు నష్ట పరిహారాన్ని, పంటల బీమా డబ్బును చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లక్ష్మీరెడ్డి, అయ్యప్పగౌడ్, సుదర్శన్, ఈరన్న, కుమారస్వామి, నబి పాల్గొన్నారు.

రైతులు నష్టపోతుంటే పట్టించుకోరా?

ఆలూరు రూరల్: వర్షాలు కురవక పంట కళ్లెదుటే దెబ్బతిని రైతులు ఇబ్బందిపడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా నంద్యాల ఉప ఎన్నికపైనే దృష్టి సారించిందని రాష్ట్ర సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య విమర్శించారు. గురువారం పెద్దహోతూరు గ్రామంలో నష్టపోయిన వేరుశనగ పంటలను సీపీఐ కరువు బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో వర్షాలు కురవక రైతులు ఆర్థికంగా చితికి వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఖరీఫ్‌లో దెబ్బతిన్న పం టలకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం కార్య దర్శి జగన్నాథం, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గిడ్డయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, సీపీఐ మండల కార్యదర్శి మునిస్వామి, నాగరాజు, హోతూరప్ప, ఈరన్న, బాషా పాల్గొన్నారు.

ఆస్పరిలో..

ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అఖిలపక్షం ఏర్పాటు చేసి తక్షణమే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జగన్నాథం, గిడ్డయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆస్పరిలో వర్షాభావంతో దెబ్బతిన్న వేరుశనగ, పత్తి, కంది పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ కరువు బృందం నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏటా కరువు పరిస్థితుల నుంచి రైతులను గట్టెక్కించే దుకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, రాయలసీమలోని నాలుగు జిల్లాలను జాతీయ విపత్తుల జిల్లాలు గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్దిలేటిశెట్టి, తాలుకా నాయకులు జగదీష్, నాగేంద్రయ్య, మండల నాయకులు విరుపాక్షి, సంజయ్, రాజు పాల్గొన్నారు.



ఆస్పరిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి



వీరకుమార్‌రెడ్డి (ఫైల్)

ఆస్పరి: మండలంలోని బిల్లేకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీరకుమార్ రెడ్డి (67) గుండెపోటుకు గురై చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. గం డెపోటుకు గురైన వీరకుమార్‌రెడ్డి కొద్ది రోజులుగా కర్నూలులో చికిత్స పొందుతున్నారు. ఆయన మృతి పట్ల కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, మండల కాంగ్రెస్ నాయకులు జీకే వీరభద్ర, ఖేదర్‌గౌడ్, శివకుమార్, మూలింటి చంద్రశేఖర్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరకుమా రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఆయన సేవలను కొనియాడారు.

'సేవలకు గుర్తింపు ప్రశంసనీయం'

ఆదోని టౌన్: సేవలకు గుర్తింపుగా కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్న ఆదోని తహసీల్దార్ శ్రీనివాసరావును గురువారం స్థానిక గాయత్రీ బ్రాహ్మణ పరస్పర సహకార సంఘం సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు దేశాయి రవీంద్రనాథ్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలను అందిస్తూ ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందడం అభినందనీయమని అన్నారు. ఇదే విధంగా అంకితభావంతో విధినిర్వహణ కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొందాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి రాజగోపాల్, కోశాధికారి బాలాజీ, కార్యవర్గ సభ్యులు శేషాచలం, రామచంద్ర, కమలనాభశర్మ, యశోద, మధుసూదన్‌రావు, దేశాయి చక్రవర్తి పాల్గొన్నారు.

'దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి'

ఆస్పరి: మండలంలోని చిరుమాన్‌దొడ్డి గ్రామంలో దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని బీజేపీ మండల అధ్యక్షు డు కరుణాకర్, యువ మోర్చా నాయకుడు నరసప్ప ప్రభుత్వాన్ని కోరారు. గురువారం వారు మాట్లాడుతూ దళితుల ఆలయ ప్రవేశాన్ని అడ్డగించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

బాలాంజనేయ, ఈశ్వర స్వాముల ధ్వజస్తంభ ప్రతిష్ఠలో దళితులను కించపరిచారని, వారి మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన మహాత్మ్య నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బినిగుర కృష్ణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

'మట్టి వినాయకుల విగ్రహాలనే ప్రతిష్ఠించండి'

ఆలూరు: మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలని సాయిబాబా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆంజనేయులు, మల్లికార్జున, గోపాలరావు సూచించారు. గురువారం వారు మాట్లాడుతూ శుక్రవారం నుంచి మట్టి విగ్రహాల పంపిణీకి టోకన్లు అందజేస్తున్నామని, అందరి పేర్లు నమోదు చేసుకొని మట్టి విగ్రహాలను సరఫరా చేస్తామన్నారు. కెమికల్స్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి నిమజ్జనం చేయడం ద్వారా నీరు కలుషితమై వ్యాధులు సోకుతాయని పేర్కొన్నారు.

'తాగునీటి సౌకర్యం కల్పించాలి'

ఆదోని: పట్టణంలోని మోకరజెండా ప్రాంతంలో ఉర్దూ పాఠశాల వెనుక దాదాపు 50 మంది కుటుంబాలు నివశిస్తున్నారని, తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి విజయకృష్ణ, నాయకులు ఎస్‌డీ షరీఫ్, జిలానీ మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. కాలనీలో బోరు ఏర్పాటు చేయాలని వారు కోరారు.

వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలి: ఎంపీడీవో

ఆలూరు రూరల్: వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. గురువారం అరికెర, అరికెరతండా గ్రామాల్లో నిర్మించిన మరుగుదొడ్లు, నీటికుంటల పనులను పరిశీలించారు. మరుగుదొడ్లు లేని వారు దరఖాస్తులు అందజేయాలన్నారు. అనంతరం ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి, ఈసీ దాస్ పాల్గొన్నారు.

'అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి'

ఆలూరు: ఆస్పరి మండలం చిరుమాన్‌దొడ్డిలో దళితుల ఆలయ ప్రవేశాన్ని అడ్డుకొని వివక్ష చూపిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనపై దళిత సంఘాలు ఖండించాయని, అయితే పోలీసులు మాత్రం కేసులు నమోదు చేయడం లేదన్నారు. కర్నూలు జిల్లా పోలీస్ యంత్రాంగం విచారణ జరిపి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆదోనిలో భారీ వర్షం

ఉప్పొంగిన డ్రైనేజీలు - ఇబ్బంది పడ్డ ప్రజలు



శ్రీనివాసభవన్ ఎదుట రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు

ఆదోని: పట్టణంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. డ్రైనేజీలు, మురుగుకాలువలు పొంగి పొర్లాయి. ఎప్పుడో నిర్మించిన చిన్నపాటి కాల్వల్లోకి హోటళ్ల నుంచి వచ్చే వ్యర్థాలతో పాటు కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ కవర్లు చేరిపోవడంతో నీటికి అడ్డుపడుతున్నాయి. దీంతో వర్షపు నీరు ముందుకు పారక రోడ్లపైకి చేరింది. శ్రీనివాసభవన్ కూడలిలో రోడ్డుపైకి వర్షపు నీరు చేరాయి. అంతేకాకుండా రైతుబజార్, రైల్వే స్టేషన్ రహదారి, గౌళిపేట, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి నగర్, భీమిరెడ్డి కాలనీ, ఇందిరానగర్, రాజీవ్‌గాంధీ నగర్, న్యూ చైతన్య కాలనీ, మున్సిపల్ ప్రధాన రహదారి, ఝాన్సీలక్ష్మీబాయి కూరగాయల మార్కెట్, మున్సిపల్ క్రీడా మైదానం, నెహ్రూ మెమోరియల్ స్కూల్ తదితర కాలనీల్లో వర్షపు నీరు చేరడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ అధికారులు ఆయా ప్రాంతాలను గుర్తించి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


మున్సిపల్ ప్రధాన రహదారిలో రోడ్డుపై చేరిన వర్షపునీరు

'చిన్నారులకు పౌష్టికాహారం అవసరం'


మాట్లాడుతున్న సీడీపీవో కోటేశ్వరమ్మ

హాలహర్వి: చిన్నారులకు పౌష్టికాహారం ఎంతో అవసరమని ఆలూరు సీడీపీవో కోటేశ్వరమ్మ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆలూరు ప్రాంతంలో ఎంతో మంది చిన్నారులు రక్తహీనత వల్ల, పౌష్టిక ఆహారం లేక, గర్భిణులు ఆహార సలహాలు పాటించక శిశుమరణాలు అధికమవుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో పౌష్టికాహారం పట్ల గ్రామగ్రామాన అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలదేనన్నారు. అదే విధంగా గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టేందుకు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ హరిహరరెడ్డి, సూపర్‌వైజర్ సౌభాగ్యలక్ష్మి, ఎంవీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి'


కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న టీడీపీ కార్యకర్తలు

ఆలూరు రూరల్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అపెక్స్ కమిటీ రాష్ట్ర సభ్యుడు బి.కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం ఆలూరులో టీడీపీ కార్యకర్త శంకరబండ పంపన్నగౌడ్ గృహ ప్రవేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటుబడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. తండ్రి వయస్సు ఉన్న ముఖ్యమంత్రిపై జగన్ విమర్శలు చేయడం మానుకోకపోతే ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు తథ్యమని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి నారాయణ, నర్సప్ప, కురువ హనుమంతు, పుప్పాలదొడ్డి లక్ష్మన్న, గూళ్యం రామాంజనేయులు, కేశన్న, విష్ణు, గోవిందు, టీఎన్ఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షుడు మహేష్, వరుణ్, వెంకి పాల్గొన్నారు.

విద్యార్థినికి చేయూత

ఆలూరు: పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆలూరు వైస్ సర్పంచ్ శివప్రసాద్‌శెట్టి కుమార్తె నేహకు గురువారం స్థానిక జడ్పీ బాలికల పాఠశాలలో పూర్వవిద్యార్థిని డా.విజయలక్ష్మి రూ.4వేలు ప్రోత్సాహక బమమతి అందజేశారు. అలాగే తెలుగులో పదికి పదిశాతం మార్కులు సాధించినందుకు తెలుగు ఉపాధ్యాయురాలు ఇందులావణ్య జ్ఞాపకార్థం సిల్వర్ మెడల్‌ను హెచ్‌ఎం రవీంద్రనాథ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఏటా పదిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిని అందిస్తామన్నారు.

'కళాశాల సొంత భవనం మంజూరు పట్ల హర్షం'



కేక్ కట్ చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఆస్పరి: ఆస్పరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు పట్ల ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమన్న, రవితేజ, మండల కార్యదర్శి రాజు హర్షం వ్యక్తం చేశారు. గురువారం కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంత కాలంగా కళాశాలకు సొంత భవనం కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి ఆర్ఐడీఎఫ్ పథకంకింద రూ.1.43 కోట్లు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, మునిస్వామి, మహానంది, కాలింగ, రమేష్, వెంకి పాల్గొన్నారు.

బీసీ యువజన రాష్ట్ర కార్యదర్శిగా
బత్తిని కుబేర్‌నాథ్

ఆదోని(అగ్రికల్చర్): బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బత్తిని కుబేర్‌నాథ్‌ను గురువారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు నియమించారు. అందుకు నియామక పత్రాలు కూడా కర్నూలు జిల్లా ప్రధాన కార్యాలయంలో కుబేర్‌నాథ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా బత్తిని కుబేర్‌నాథ్ తనను నియమించిన జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు.


నియామక పత్రాన్ని అందుకుంటున్న బత్తిని

'భారతదేశంలో జన్మించడం గొప్పవరం'


ప్రవచన కార్యక్రమంలో పాల్గొన్న జైన్ మత గురువులు

ఆదోని టౌన్: భారతదేశంలో జన్మించడం ఒక గొప్ప వరమని జైన్ మత గురువులు తీర్థప్రభ సూరిస్వరాజ్, సయ్యన్‌ప్రభ విజయ్‌జీ అన్నారు. హంసాజీ పేటలోని జైన్ మందిరంలో గురువారం దేశభక్తిపై జరిగిన ప్రవచన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ ఈ గడ్డపై జన్మించిన వారిలో దైవభక్తి, దైవచింతన, సేవాభావం, దేశభక్తి స్వతహాగా కలిగి ఉంటుం దన్నారు. తండ్రి మాటపై 14 సంవత్సరాలు వనవాసం చేసిన శ్రీరామచంద్రుడు ఈ గడ్డపైనే జన్మించారన్నారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు దేశభక్తితో కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న భారత దేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉండడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.

భూమా గెలుపు కోసం ప్రచారం


నంద్యాలలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, వీరభద్రగౌడ్

ఆదోని: టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం ఆదోని, ఆలూరు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు మీనాక్షినాయుడు, వీరభద్రగౌడ్ నంద్యాలలో ఇంటింటి ప్రచారం చేశారు. ఆదోని నుంచి 20 వాహనాల్లో వెళ్లిన 200 మంది నాయకులతో ఇంటింటి ప్రచారం చేస్తూ భూమా గెలుపు కోసం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతితో ఫోన్ ద్వారా మీనాక్షినాయుడు మాట్లాడారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 10వేలకు పైగా మెజార్టీతో గెలుపొందుతారన్నారు.

నంద్యాల నియోజకవర్గం ప్రజలు అభివృద్ధికి కృషి చేసేవారికే పట్టంగడతారేతప్ప, అభివృద్ధికి అడ్డుపడేవారికి ఓటు వేయరన్నారు. ఓటర్లు జిమ్మికులకు లొంగరని పని చేసే భూమా కుటుంబానే ఎన్నుకుంటారని అన్నారు.

'పత్తిలో సస్యరక్షణ చర్యలు పాటించాలి'

ఆదోని(అగ్రికల్చర్): పత్తిలో సస్యరక్షణ చర్యలు పాటించి గులాబి రంగు పురుగు ఉధృతిని తగ్గించవచ్చని ఏడీఏ చెంగల్‌రాయుడు అన్నారు. గురువారం కుప్పగల్, పెద్దతుంబళం గ్రామాల్లోని పత్తి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గులాబిరంగు పురుగు నివారణ, ఉధృతిని నివారించే చర్యలపై రైతులకు వివరించారు. 16వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పత్తి రైతులకు అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ఎకరాకు 16 లింగాకర్షన బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు అందులో 24 రెక్కల పురుగులు పడితే మందులు పిచికారీ చేయాలన్నారు. నివారణకు క్వినాల్‌ఫాస్ లేదా క్లోరిఫైరిఫాస్ లీటరు నీటికి 2 ఎంఎల్ వేపనూనెతో కలిపి పిచికారీ చేస్తే ఫలితం ఉంటుందన్నారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. ఆయన వెంట ఏవో పాపిరెడ్డి, ఎంపీఈవోలు శ్రవంతి, లక్ష్మి ఉన్నారు.

'మంత్రి ఆదినారాయణరెడ్డిని భర్తరఫ్ చేయాలి'

ఆదోని(అగ్రికల్చర్): ఎస్సీ, ఎస్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని భర్తరఫ్ చేయాలని వైసీపీ ఎస్సీ విభాగం నాయకులు తాయన్న, కల్లబోతుల సురేష్, చలపతి, శ్రీలక్ష్మి అన్నారు. గురువారం అంబేద్కర్ విగ్రహం ఎదుట మంత్రి వ్యాఖ్యలపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హోదాలో ఉండి రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వ్యక్తి ఎస్సీ, ఎస్టీలు శుభ్రంగా ఉండరంటూ వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. కేవలం ఎస్సీలను చిన్నచూపు చూసేందుకే ఇలా మాట్లాడుతున్నారని అన్నారు. వెంటనే మంత్రి వర్గం నుంచి తొలగించాలని, ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున దళిత సంఘాలతో కలిసి ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈరన్న, సాయిరామ్, పెద్దఈరప్ప, నారాయణ, గంగాధర్, మహేంద్ర, రాజేష్, ప్రేమ్‌నాథ్, శేఖర్ పాల్గొన్నారు.

చిప్పగిరిలో ముగిసిన సప్తభజనలు

చిప్పగిరి: వర్షం కోసం చిప్పగిరిలో భోగలింగేశ్వర స్వామి ఆలయంలో చేపట్టిన సప్తభజనలు గురువారంతో ముగిశాయి. ఉదయం ఆలయం నుంచి ఊరేగింపుగా మంగళవాయిద్యాలు, తప్పెట్ల మధ్య ఊర పెద్దబావి వద్దకు వెళ్లి గంగమ్మకు పూజలు చేశారు. అక్కడి నుంచి గంగను తీసుకొని భోగేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి శివపార్వతులకు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇలా పూజలు నిర్వహిస్తే వర్షం తప్పక వస్తుందనే నమ్మకం ఉందని భక్తులు పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టామని గ్రామపెద్దలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

పారిశుధ్య మెరుగునకు కృషి

ఈవో శ్రీహరి, ఆలూరు



ఆలూరు రూరల్: మేజర్ గ్రామ పంచాయతీ ఆలూరులో పారిశుధ్య మెరుగునకు కృషి చేస్తున్నట్లు ఈవో శ్రీహరి తెలిపారు.

ప్ర: పారిశుధ్య మెరుగునకు చర్యలు చేపడుతున్నారా?

జ: వర్షాకాలం కావడంతో నెల రోజుల పాటు ప్రత్యేక సిబ్బంది ద్వారా డ్రైనేజీలు, మురుగునీరు నిల్వ ఉండకుండా పారిశుధ్య పనులు చేపట్టాం. దోమల నివారణ మందు పిచికారీ చేస్తున్నాం.

ప్ర: ప్రభుత్వ కార్యాలయాల వద్ద అపరిశుభ్రత నెలకొంది కదా?

జ: సామూహిక సంక్షేమ భవనం, అటవీ శాఖ కార్యాలయాల వద్ద డ్రైనేజీ కాల్వలు లేకపోవడంతో పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం.

ప్ర: చెరువు స్థలం ఆక్రమించిన వారికి నోటీసులు అందజేశారా?

జ: కమిషనర్ ఆదేశాల మేరకు చెరువు కట్టపై ఉన్న బంకులను తొలగించాలని ఇప్పటికే నోటీసులు అందజేశాం. చెరువు కట్టపై చెట్లు, విద్యుత్ అలంకరణ, వాకర్స్‌కు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: శ్యానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లేకపోవడం ఇబ్బందిగా ఉంది కదా?

జ: పంచాయతీకి శ్యానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లేకపోవడంతో ఇబ్బంది ఉన్న మాట వాస్తవమే. జూనియర్ అసిస్టెంట్ లేరు. ఈ విషయంపై పై అధికారులకు తెలియజేశాం.

ప్ర: పంచాయతీకి ఆదాయం సమకూరుస్తున్నారా?

జ: ఆలూరు మేజర్ పంచాయతీకి ఆదాయం సమకూర్చేందుకే కృషి చేస్తున్నాం.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

ఇబ్బందుల్లో ప్రయాణికులు, వాహనదారులు



గుంతలు పడిన గజ్జహల్లి రహదారి

హొళగుంద(ఆలూరురూరల్): గ్రామీణ రహదారులు అధ్వానస్థితికి చేరుకోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఎన్నోసార్లు గ్రామాలకు వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా తమ రహదారుల గోడు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. హొళగుంద మండలంలోని గజ్జహల్లి, ఇంగళదహాళ్, మార్లమడికి, కోగిలతోట, హొన్నూర్‌క్యాంప్, ముద్దటమాగి, సమ్మతగేరి తదితర గ్రామీణ రహదారులు గుంతలు పడి కంకరతేలి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి బురదమయంగా మారడంతో ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు అవస్థలు పడుతున్నారు. హొళగుందలో ఆర్అండ్‌బీ రోడ్డు శిథిలావస్థకు చేరుకున్నాయి. మరమ్మతు చేపట్టాలని ఎన్నో సార్లు అధికారులకు చెప్పినా పట్టించుకునే నాథుడు కరువయ్యారని ప్రయాణికులు వాపోతున్నారు.

బళ్లారి, శిరుగుప్ప, హొస్పేట్ తదితర దూర ప్రాంతాలకు వెళ్లే మార్లమడికి ప్రధాన రహదారి శిథిల వస్థకు చేరుకుంది. ఆ రోడ్డులో ప్రయాణం నరకయాతనంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధ్వాన స్థితికి చేరుకున్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని ఆయా గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రయాణం చేయాలంటే ఇబ్బంది



రోడ్డు కంకరతేలి, గుంతలు పడడంతో ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు పడుతున్నాం. వర్షాలు వస్తే రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. వృద్ధులు, చిన్నారులు, మహిళలు అవస్థలు పడాల్సిందే. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా ప్రయోజనం లేదు.

- ఈరన్న, గజ్జహల్లి

మార్లమడికి రహదారిని బాగు చేయండి



హొళగుంద నుంచి మార్లమడికి రహదారి శిథిలావస్థకు చేరుకుంది. ఆంధ్ర, కర్ణాటకకు ప్రధాన రహదారి కావడంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా ఉంది. వర్షాకాలం కావడంతో బురద, కంకర తేలిన రాళ్ల వద్ద వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి.

- భాస్కర్, మార్లమడికి

కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

సీపీఐ కరువు పరిశీలన బృందం



విరుపాపురంలో వేరుశనగ పంటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

ఆదోని(అగ్రికల్చర్): విత్తనాలు మొలకెత్తక రైతులు తీవ్రంగా నష్టపోయారని, కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించి ఆదుకోవాలని సీపీఐ మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, సహాయ కార్యదర్శి గిడ్డయ్య, జగన్నాథం అన్నారు. గురువారం ఆదోని నియోజక వర్గంలోని విరుపాపురం గ్రామంతో పాటు పలు గ్రామాల్లో వర్షాబావం వల్ల ఎండిపోయిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షం రాక పంట లకు పెట్టిన పెట్టుబడులు రూ.20వేల నుంచి రూ.30వేలు వరకు నష్టపోయారన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకొని నెలకు రూ.10వేలు పింఛన్‌తో పాటు రూ.20వేలు నష్ట పరిహారాన్ని, పంటల బీమా డబ్బును చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు లక్ష్మీరెడ్డి, అయ్యప్పగౌడ్, సుదర్శన్, ఈరన్న, కుమారస్వామి, నబి పాల్గొన్నారు.

రైతులు నష్టపోతుంటే పట్టించుకోరా?

ఆలూరు రూరల్: వర్షాలు కురవక పంట కళ్లెదుటే దెబ్బతిని రైతులు ఇబ్బందిపడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా నంద్యాల ఉప ఎన్నికపైనే దృష్టి సారించిందని రాష్ట్ర సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య విమర్శించారు. గురువారం పెద్దహోతూరు గ్రామంలో నష్టపోయిన వేరుశనగ పంటలను సీపీఐ కరువు బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో వర్షాలు కురవక రైతులు ఆర్థికంగా చితికి వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఖరీఫ్‌లో దెబ్బతిన్న పం టలకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం కార్య దర్శి జగన్నాథం, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గిడ్డయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, సీపీఐ మండల కార్యదర్శి మునిస్వామి, నాగరాజు, హోతూరప్ప, ఈరన్న, బాషా పాల్గొన్నారు.

ఆస్పరిలో..

ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అఖిలపక్షం ఏర్పాటు చేసి తక్షణమే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జగన్నాథం, గిడ్డయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆస్పరిలో వర్షాభావంతో దెబ్బతిన్న వేరుశనగ, పత్తి, కంది పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ కరువు బృందం నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏటా కరువు పరిస్థితుల నుంచి రైతులను గట్టెక్కించేం దుకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, రాయలసీమలోని నాలుగు జిల్లాలను జాతీయ విపత్తుల జిల్లాలు గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్దిలేటిశెట్టి, తాలుకా నాయకులు జగదీష్, నాగేంద్రయ్య, మండల నాయకులు విరుపాక్షి, సంజయ్, రాజు పాల్గొన్నారు.



ఆస్పరిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రావు

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి



వీరకుమార్‌రెడ్డి (ఫైల్)

ఆస్పరి: మండలంలోని బిల్లేకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీరకుమార్ రెడ్డి (67) గుండెపోటుకు గురై చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. గం డెపోటుకు గురైన వీరకుమార్‌రెడ్డి కొద్ది రోజులుగా కర్నూలులో చికిత్స పొందుతున్నారు. ఆయన మృతి పట్ల కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, మండల కాంగ్రెస్ నాయకులు జీకే వీరభద్ర, ఖేదర్‌గౌడ్, శివకుమార్, మూలింటి చంద్రశేఖర్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరకుమా రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ఆయన సేవలను కొనియాడారు.

'మట్టి వినాయకుల విగ్రహాలనే ప్రతిష్ఠించండి'

ఆలూరు: మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలని సాయిబాబా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆంజనేయులు, మల్లికార్జున, గోపాలరావు సూచించారు. గురువారం వారు మాట్లాడుతూ శుక్రవారం నుంచి మట్టి విగ్రహాల పంపిణీకి టోకన్లు అందజేస్తున్నామని, అందరి పేర్లు నమోదు చేసుకొని మట్టి విగ్రహాలను సరఫరా చేస్తామన్నారు. కెమికల్స్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి నిమజ్జనం చేయడం ద్వారా నీరు కలుషితమై వ్యాధులు సోకుతాయని పేర్కొన్నారు.

'సేవలకు గుర్తింపు ప్రశంసనీయం'

ఆదోని టౌన్: సేవలకు గుర్తింపుగా కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్న ఆదోని తహసీల్దార్ శ్రీనివాసరావును గురువారం స్థానిక గాయత్రీ బ్రాహ్మణ పరస్పర సహకార సంఘం సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు దేశాయి రవీంద్రనాథ్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలను అందిస్తూ ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందడం అభినందనీయమని అన్నారు. ఇదే విధంగా అంకితభావంతో విధినిర్వహణ కొనసాగిస్తూ ప్రజల మన్ననలను పొందాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి రాజగోపాల్, కోశాధికారి బాలాజీ, కార్యవర్గ సభ్యులు శేషాచలం, రామచంద్ర, కమలనాభశర్మ, యశోద, మధుసూదన్‌రావు, దేశాయి చక్రవర్తి పాల్గొన్నారు.

'దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి'

ఆస్పరి: మండలంలోని చిరుమాన్‌దొడ్డి గ్రామంలో దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని బీజేపీ మండల అధ్యక్షు డు కరుణాకర్, యువ మోర్చా నాయకుడు నరసప్ప ప్రభుత్వాన్ని కోరారు. గురువారం వారు మాట్లాడుతూ దళితుల ఆలయ ప్రవేశాన్ని అడ్డగించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

బాలాంజనేయ, ఈశ్వర స్వాముల ధ్వజస్తంభ ప్రతిష్ఠలో దళితులను కించపరిచారని, వారి మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన మహాత్వ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బినిగుర కృష్ణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

'తాగునీటి సౌకర్యం కల్పించాలి'

ఆదోని: పట్టణంలోని మైకెరజెండా ప్రాంతంలో ఉర్దూ పాఠశాల వెనుక దాదాపు 50 మంది కుటుంబాలు నివశిస్తున్నారని, తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి విజయకృష్ణ, నాయకులు ఎస్‌డీ షరీఫ్, జిలానీ మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. కాలనీలో బోరు ఏర్పాటు చేయాలని వారు కోరారు.

వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలి: ఎంపీడీవో

ఆలూరు రూరల్: వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. గురువారం అరికెర, అరికెరతండా గ్రామాల్లో నిర్మించిన మరుగుదొడ్లు, నీటికుంటల పనులను పరిశీలించారు. మరుగుదొడ్లు లేని వారు దరఖాస్తు లు అందజేయాలన్నారు. అనంతరం ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి, ఈసీ దాస్ పాల్గొన్నారు.

శ్రీశైలంలో నేటి పూజలు

స్వామివారి ఆలయం: శుక్రవారం ఉదయం 3 గంటలకు మంగళవాయిద్యాలు, 3.15 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు గోపూజ, కాలపూజ, 4 గంటలకు మహామంగళహారతి, 4.30 గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

అమ్మవారి ఆలయం: ఉదయం 4.40 గంటలకు మహామంగళహారతి, 5గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7 గంటలకు ఉభయ దేవాలయ ప్రాంగణంలో స్వామివారి వెండి పల్లకీసేవ జరుగుతుంది.

\- శ్రీశైలం

శ్రీశైలంలో విలువిద్య శిక్షణ ప్రారంభం



విలువిద్యలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శ్రీశైలంప్రాజెక్టు: ఓల్గా అర్చరీ, ఆంధ్రప్రదేశ్ అర్చరీ అకాడమీ సౌజన్యంతో శ్రీశైలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విలువిద్య శిక్షణను ప్రారంభించారు. గురువారం డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శార్వాణి, వైస్ ప్రిన్సిపాల్ జె.పాల్‌దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విజయవాడ ఓల్గా అర్చరీ అకాడమీ అధ్యక్షుడు, ఏపీ అర్చరీ అకాడమీ ప్రధాన కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ చేతుల మీదుగా విలువిద్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ గత నెలలో శ్రీశైలంలో రాష్ట్రస్థాయి విలువిద్య శిక్షణ శిబిరంలో ఇచ్చిన హామీ మేరకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించామని, శ్రీశైలం, సున్నిపెంట, లింగాలగట్టు, గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మూడు నెలల పాటు విలువిద్యలో శిక్షణ ఇస్తారని తెలిపారు. శ్రీకాకుళం నుంచి వచ్చిన కోచ్‌లు నరేష్‌కుమార్, శివ శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. కోచ్‌లకు వసతి సదుపాయాలను శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి జేవీ.మురళి ఉచితంగా కల్పించారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాబోయే రోజుల్లో రాయలసీమ విశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని వ్యాయామ అధ్యాపకుడు చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీజీబీ నూతన కార్యాలయం ప్రారంభం



నూతన బ్యాంక్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆర్ఎం

శ్రీశైలం: శ్రీశైల క్షేత్రంలో ఆంధ్రాప్రగతి గ్రామీణబ్యాంక్ నూతన కార్యాలయాన్ని ఆర్ఎం శివశంకర్‌రెడ్డి(నంద్యాల), ప్రధాన అర్చకుడు పీఠం మల్లయ్యస్వామి గురువారం ప్రారంభించారు. దేవస్థాన సిద్ధిరామప్ప షాపింగ్‌కాంప్లెక్స్ రెండో అంతస్తులో బ్యాంక్ అధికారులు నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. బ్యాంక్ లాకర్ గదిని వాసవీసత్ర సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వాసవీ సత్రసముదాయం తరపున రూ.10లక్షలు బ్యాంకులో డిపాజిట్‌గా సంబంధిత చెక్కును ఏపీజీబీ ఆర్ఎంకు అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ సుబ్రహ్మణ్యం, ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, ఏపీజీబీ బ్యాంక్ అధికారులు, సిబ్బందితోపాటు స్థానికులు బాలాచారి, రజాక్, నారాయణరెడ్డి, ఖాతాదారులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్ఐ సుధాకరరెడ్డి, ఏపీఎం మధుబాబు

పాములపాడు: మండలంలోని కృష్ణరావుపేట గ్రామానికి చెందిన కంభం శ్రీనివాసులు ఈనెల 14న రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఈమేరకు మృతుడి కుటుంబానికి చంద్రన్న బీమా పథకం కింద ఆర్థిక సాయాన్ని రూ.5 వేలను ఎస్ఐ సుధాకరరెడ్డి, వెలుగు ఏపీఎం మధుబాబు అందజేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకం కింద సాధారణ మరణమైతే రూ.30వేలు, ప్రమాదంలో మరణిస్తే.. రూ.5లక్షలు అందించనున్నట్లు పేర్కొన్నారు. పీసీ నాగన్న, బీమా మిత్ర సునీత పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీశైలంప్రాజెక్టు: ఓపెన్ టెన్త్, ఇంటర్ చదివేందుకు ఆసక్తిగల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సున్నిపెంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసులురాజు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ చదివేందుకు ఆగస్టు 31వ తేదీ వరకు ఎటువంటి రుసుం లేకుండా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని, సెప్టెంబర్ 30 వరకు అపరాధ రుసుంతో అవకాశం ఉందని తెలిపారు.

20న ఉచిత వైద్యశిబిరం

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం ప్రాజెక్టు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20న ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు జి.చంద్రశేఖర్, కార్యదర్శి ఏ.వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ నెల 20న శ్రీశైల దేవస్థాన వైద్యశాలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు హెపటైటిస్ 'బి' బూస్టర్ డోస్ వాక్సినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. గతంలో రెండు డోసులు వేయించుకున్న వారు ఈ మూడో డోసును వేయించుకోవాలని సూచించారు. విజయవాడ ఆంధ్రా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఈ వ్యాక్సినేషన్ జరుగుతుందన్నారు. వివరాలకు అన్నా వేణుగోపాల్ (9441030248), కొల్లి బాబు(9440355128)లను సంప్రదించాలని తెలిపారు.

రెండోరోజుకు చేరిన పోస్టల్ సిబ్బంది నిరవధిక సమ్మె

ఆత్మకూరు: తమ డిమాండ్ల సాధన కోసం గ్రామీణ పోస్టల్ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి రెండురోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టల్ సిబ్బంది స్థానిక పోస్టాఫీసు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆ సంఘం నాయకులు రాముడు, రామలింగారెడ్డి, విజయ్‌కుమార్, షేక్షావలి, విజయ్ మాట్లాడుతూ జీడీఎస్ పే కమిటీ రిపోర్టును వెంటనే అమలుచేయాలని, జీడీఎస్‌లకు 8గంటల పనికల్పించి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. క్యాట్ ఢిల్లీ, క్యాట్ మద్రాస్ తీర్పులను సవరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించే వరకు నిరవధిక సమ్మె విరమించమన్నారు.

779.60 అడుగులకు చేరిన డ్యాం నీటిమట్టం



శ్రీశైలం డ్యాం

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం డ్యాం నీటిమట్టం గురువారం సాయంత్రం 6గంటల సమయానికి 779.60 అడుగులుగా జలాశయ నీటినిల్వలు 20.2214 టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్టంగా 33 డిగ్రీలు, కనిష్టంగా 25డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 46 క్యూసెక్కుల నీరు ఆవిరైపోయింది.

సున్నిపెంటలో భారీ వర్షం



సున్నిపెంట పట్టణంలో కురుస్తున్న వర్షం

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంట పట్టణంలో గురువారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. సుమారు 20.00 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కురిసిన వర్షానికి కాలనీలోని పలు వీధులు వర్షపు నీటితో నిండాయి. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోయింది. దీంతో పలువురు వాహనదారులకు, పాదచారులు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. గడిచిన 24 గంటల వ్యవధిలో పట్టణంలో 3.00మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

పునరావాసాలకు 3సెంట్ల స్థలం కేటాయించాలి

ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఆశీర్వాదం

శ్రీశైలం/ శ్రీశైలం ప్రాజెక్టు: శ్రీశైలాన్ని సున్నిపెంటకు తరలించే క్రమంలో ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస కుటుంబాలకు 3 సెంట్ల స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు చొప్పున ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) జిల్లా కార్యదర్శి వై.ఆశీర్వాదం శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం శ్రీశైలక్షేత్రాన్ని తిరిదే తరహా అభివృద్ధి చేయడం స్వాగతించదగ్గ విషయమే అయినా... నివాస ప్రాంతాల తరలింపులో భాగంగా పునరావాస లబ్ధిదారులకు కేవలం 1.5సెంటు స్థలం, ఇంటి నిర్మాణానికి రూ. 1.50లక్షల నిధులు ఏమాత్రం చాలదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆధునిక కాలంలో రోజురోజుకు పెరుగుతున్న ధరల దృష్ట్యా సాంకేతిక పరంగా ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే సిమెంట్, స్టీలు, ఇటుకలు కొనుగోలుతోపాటు మేషన్ కూలీలకు ప్రభుత్వం ఇస్తున్న రూ1.50లక్షలు సరిపోవన్నారు. సున్నిపెంట పట్టణంలో పునరావాసానికి స్థలాలు కేటాయించిన ఏరియాల్లో ముందస్తుగా అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, తాగునీటి వసతి వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. లేనిపక్షంలో శ్రీశైల నివాసితుల సంఘం ఏర్పాటు చేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

సీఆర్పీకి ఆర్థిక సాయం

వెలుగోడు: అనారోగ్యంతో బాధపడుతున్న ఎమ్మిగనూరు మండల సీఆర్పీ రాజేంద్రకుమార్‌కు వెలుగోడు మండల విద్యాశాఖాధికారి బ్రహ్మానాయక్, ఎమ్మార్సీ సిబ్బందితో పాటు పలువురు ఉపాధ్యాయుల నుంచి ఆర్థిక సాయాన్ని సేకరించారు. గురువారం సేకరించిన సాయాన్ని బాధితుడి బ్యాంకు ఖాతాలో జమచేశారు. అనంతరం ఎంఈవో బ్రహ్మానాయక్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సీఆర్పీగా పనిచేస్తున్న రాజేంద్రబాబు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు తమకు తెలిసిందని అన్నారు. బాధితుడి ఆరోగ్య పరీక్షలకు అధిక ఖర్చులు అవసరం కానుండటం పేదరికం వల్ల చికిత్సలు చేయించుకోవడం ఇబ్బందిగా వుందని చెప్పారు.

దీంతో వెలుగోడు మండల ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయుల సహకారంతో రూ.31,500 ఆర్థిక సాయాన్ని సేకరించినట్లు వివరించారు. ప్రస్తుతం రూ.25వేల ఆర్థిక సాయాన్ని బాధితుడి బ్యాంకు ఖాతాలో జమ చేశామని మిగిలిన డబ్బును శుక్రవారం బ్యాంకు ఖాతాలో వేయనున్నట్లు వివరించారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

ఆత్మకూరు: ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామనరసింహులు డిమాండ్ చేశారు. గురువారం ఆత్మకూరు పట్టణంలో ఆ సంఘం కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపద్ధతి ప్రకారమే పెన్షన్ ఇవ్వాలని అన్నారు. సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబరు 1న విజయవాడ నగరంలో చేపట్టబోవు మిలీనియమ్ మార్చ్‌లో అన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జహీర్‌అబ్బాస్, వెంకటేష్, మద్దయ్య, రామకృష్ణాచారి, ఇబ్రహీం, వేణుమాధవ్, చంద్రశేఖర్, రాముడు, రవీంద్రనాయక్, దిండేశ్వర్లు, సోమశేఖర్ పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి: ఎస్ఎఫ్ఐ

వెలుగోడు: రాష్ట్రంలో ఎయిడెడ్ కళాశాలలో ఖాళీగా వున్న అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు శివశంకర్ డిమాండ్ చేశారు. గురువారం వెలుగోడు పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎయిడెడ్ కళాశాలలపై టీడీపీ ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందని విమర్శించారు. 2004 నుంచి ఇంతవరకు ప్రభుత్వం ఒక్క పోస్టును కూడా భర్తీ చేయలేదన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కళాశాల యాజమాన్యాలు నియమించుకుని శ్రమదోపిడీకి పాల్పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు గణేష్, మహేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణకు కసరత్తు

- రూ.92లక్షలతో కేజీ రోడ్డుపై సెంట్రల్ మీడియన్ ఏర్పాటుకు చర్యలు
- ప్రభుత్వ కార్యాలయాల గోడలపై వాల్ పెయింటింగ్స్
- సేదతీరేందుకు వీలుగా పార్కుల ఏర్పాటు


ఆత్మకూరు పట్టణం ఏరియల్ వ్యూ

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణ సుందరీకరణకు మున్సిపల్‌శాఖ కసరత్తు మొదలుపెట్టింది. మేజర్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా హోదా దక్కించుకుని ఆరేళ్లు కావస్తున్నా.. ఇంతవరకు అభివృద్ధి ఛాయలు లేకపోవడంతో ఎలాగైనా.. పట్టణ సుందరీకరణ చేపట్టేందుకు మున్సిపాలిటీ అధికారులు దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆత్మకూరు పట్టణ శివార్లలో ఉన్న తులసీ హోటల్ నుంచి శ్రీశైలం రస్తాలో ఉన్న నాలుగు లైన్ల సీసీ రహదారి ముగిసే వరకు కేజీ రహదారిపై ప్రస్తుతం వున్న కాంక్రీట్ డివైడర్‌ను తొలగించి ఆ స్థానంలో సెంట్రల్ మీడియన్ డివైడర్ ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించారు. కేజీ రోడ్డు వెంట 2.8 కిమీల దూరంలో అడుగున్నర వెడల్పు, నాలుగు అడుగుల మేర ఎత్తుతో కూడిన సెంట్రల్ మీడియన్ డివైడర్ ను నిర్మించి మధ్యలో మట్టివేసి అందులో మొక్కలు పెంచి పట్టణానికి గ్రీనరీశోభ తీసుకురావాలని నిర్ణయించారు. ఇందు కోసం రూ.92లక్షలు ఖర్చు చేసేందుకు అంచనాలను సిద్ధం చేస్తున్నారు. వీటిలో రూ.46లక్షల నిధులు మున్సిపాలిటీలోని సాధారణ నిధులు, మిగిలిన 50 శాతం నిధులను ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ కార్పొరేషన్ ద్వారా ఖర్చు చేయాలని ప్రణాళిక రూపొందించారు. అదేవిధంగా పట్టణంలో సుందరీకరణ కోసం మార్కెట్‌యార్డు, తహసీల్దార్, మండల పరిషత్, అటవీశాఖ తదితర కార్యాలయాల గోడలపై ఆకర్షణీయమైన వాల్ పెయింటింగ్ వేయించనున్నారు. పట్టణంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి మున్సిపాలిటీ ప్రజలు సేదతీరేందుకు వీలుగా పార్కులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం శిథిలావస్థలో వున్న గాంధీపార్క్‌ను మరమ్మతులు చేపట్టేందు కు అధికారులు చొరవ తీసుకుంటున్నారు. నంద్యాల ఉప ఎన్నిక ముగిసిన వెంటనే ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపాలిటీ అధికారులు భావిస్తున్నారు.

ప్రజల సహకారం అవసరం



పట్టణ సుందరీకరణకు ప్రజల సంపూర్ణ సహకారం అందించాలి. కేజీ రహదారిపై ఏర్పాటు చేసే సెంట్రల్ మీడియన్ డివైడర్లపై, ప్రభుత్వ గోడలపై వేయించే వాల్ పెయింటింగ్స్‌పై ప్రజలు పోస్టర్లు అంటించకూడదు. రాతలు రాయకూడదు. అలాంటప్పుడే ఆత్మకూరు పట్టణం అభివృద్ధి దిశగా పయనించేందుకు అవకాశం ఉంటుంది.

- రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్, ఆత్మకూరు

గులాబి రంగు పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలి

జేడీఏ ఉమామహేశ్వరమ్మ


తుమ్మలూరులో పత్తిపంటను పరిశీలిస్తున్న జేడీఏ ఉమామహేశ్వరమ్మ

కొత్తపల్లి: పత్తిపంటను ఆశించే గులాబీ రంగు పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకురాలు ఉమామహేశ్వరమ్మ సూచించారు. గురువారం మండలంలోని లింగాపురం గ్రామశివార్లలోని పత్తిపంటను ఆమె పరిశీలించి రైతులకు పలు సూచనలిచ్చారు. పత్తి పంటను ఆశించిన గులాబిరంగు పురుగును నివారించకుంటే రైతులు పెద్దఎత్తున నష్టపోయే ప్రమాదం వుందని అన్నారు. పత్తిసాగులో పురుగును గుర్తించేందుకు మూడురోజులపాటు లింగాకర్షకబుట్టలను ఏర్పాటు చేయాలన్నారు. మూడు, నాలుగేళ్లపాటు ఒకే పంట సాగు చేయకుండా పంట మార్పిడిలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఏడీఏ షాలురెడ్డి, ఏవో నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పాములపాడులో.. మండలంలోని తుమ్మలూరు గ్రామంలో గురువారం జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకురాలు ఉమామహేశ్వరమ్మ పత్తి పంటను పరిశీలించారు. ముందుగా పత్తిసాగుపై రైతులకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గులాబి రంగు పురుగు పెట్టిన గుడ్లను పొదగనీయకుండా ఒక లీటర్ నీ టికి 5మిమీల చొప్పున వేపనూనె కలుపుకుని పిచికారి చేయాలని అన్నారు. అలాగే ఒక లీటర్ నీటికి 2.5మీమీ క్లోరిపైపాస్, థయోడికార్బ్, ప్రొపెనోపాస్ మందులను వారం రోజుల వ్యవధిలో రెండు పర్యాయాలు పిచికారి చేయాలన్నారు. ఆమె వెంట ఆత్మకూరు ఏడీఏ షాలురెడ్డి, ఏవో విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీఈవో సాజిద్ బాషా పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం

పాడిగేదెను తప్పించబోయి పొలాల్లోకి దూసుకెళ్లిన కారు


ప్రమాదంలో దెబ్బతిన్న కారు

పాములపాడు: మండలంలోని రుద్రవరం గ్రామస మీపంలో కర్నూలు - గుంటూరు ప్రధాన రహదారిపై పాడిగేదెను తప్పించబోయి అదుపు తప్పి కారు మొక్కజొన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. గురువారం కర్నూలు నుంచి ఆత్మకూరు వైపునకు వెళ్తుండగా కేజీ రహదారి పక్కన ఉన్న చెట్టును కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న మల్లికార్జునరెడ్డితోపాటు మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు.

గోవుల సంచారంపై నిషేధాజ్ఞలు

- విచ్చలవిడిగా వదిలేస్తే.. గోశాలకు తరలించేలా చర్యలు
- వారం రోజుల పాటు గడువు విధించిన మున్సిపల్‌శాఖ

ఆత్మకూరు: ప్రధాన రహదారులపై గోవులను విచ్చలవిడిగా వదిలివేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. మరోవైపు గోవులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ సమస్యను గుర్తించిన మున్సిపల్ శాఖ పట్టణంలో గోవుల సంచారంపై నిషేధాజ్ఞలు విధించారు. గోవుల యజమానులు తమ ఇళ్ల వద్దే వాటిని పోషించుకోవాలని, విచ్చలవిడిగా పట్టణంపై వదిలేస్తే.. గోశాలలను తరలిస్తామని ప్రచారం చేస్తున్నారు. కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారిపై గోవులు నిద్రిస్తూ.. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్నాయి. అలాగే పలు సందర్భాల్లో గోవులపై వాహనాలు వెళ్లడంతో గాయాలబారిన పడ్డాయి. దీంతో ఇకపై ఈ సమస్యలను చెక్ పెట్టేందుకు మున్సిపల్‌శాఖ ఈనిర్ణయానికి పూనుకున్నట్లు తెలుస్తోంది. కాగా గోవుల యజమానులకు ఈ విషయాన్ని తెలియపర్చేందుకు పట్టణమంతా మైకు ద్వారా ప్రచారం చేసి వారం రోజుల పాటు గడువు విధించారు. ఆత్మకూరు పట్టణంలోని పలు దేవాలయాలకు భక్తులు గోవులను విరాళంగా అందజేశారు. వాటికి పోషణ చర్యలు చేపట్టకుండా వదిలేయడంతో పట్టణంలో సంచరిస్తూ.. ఇళ్ల వద్దకు వెళ్లి భక్తులు వేసే దానా, కూరగాయల దుకాణాల వద్ద పాడైన కూరగాయలతో కడుపు నింపుకొనేవి. ప్రజారోగ్యం దృష్ట్యా పట్టణంలో ఎన్నో ఏళ్లుగా పందుల సంచారాన్ని నిషేధిస్తామని చెబుతున్న ఆచరణ చేయకుండా గోవుల సంచారంపై నిషేదాజ్ఞలు అమలు చేయడంపై పలువురు మండిపడుతున్నారు.


కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై నిద్రిస్తున్న గోవులు

890వ రోజుకు చేరిన వేంపెంట గ్రామస్థుల దీక్షలు

పాములపాడు: వేంపెంట గ్రామం మధ్యలో నిప్పులవాగుపై నిర్మించతలపెట్టిన విద్యుత్ ఉత్పాదన కేంద్ర నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని కోరుతూ గ్రామస్థులు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు 890వ రోజుకు చేరుకున్నాయి. గురువారం గ్రామానికి చెందిన పుష్పలత, మేరమ్మ, పెద్దరూతమ్మ, కాశమ్మ, అన్నమ్మ, సామ్రాజ్యమ్మ, దర్గా సుశీలమ్మ, ఆర్.సుశీలమ్మ, చిన్నక్క, లక్షమ్మ దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవర్ ప్లాంట్ నిర్మాణ అనుమతులను రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు.

'బోరుబావుల నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి'

పాములపాడు: బోరుబావుల నిర్మాణాలకు తప్పనిసరిగా అనుమతి పొందాలని తహసీల్దార్ నాగేంద్రరావు తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా బోరుబావుల నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో బోరుబావులపై రంధ్రాలు ఉన్నచో వాటిని తక్షణమే మూసివేయాలని సూచించారు. లేనిపక్షంలో ప్రమాదాలు చోటుచేసుకున్నా.. చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. వాల్టా చట్టాన్ని గ్రామాల్లో వీఆర్వోలు అమలుపర్చాలని ఆదేశించారు.

రామాలయం నిర్మాణానికి రూ.లక్ష విరాళం


ఆలయ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేస్తున్న దాతలు

పాములపాడు: పాములపాడులోని రామాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన రిటైర్డు వైద్య సిబ్బంది సుబ్బమ్మ, ఆమె కుమారుడు శ్రీధర్ రూ.లక్ష విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. గురువారం రామాలయ నిర్మాణ కమిటీ సభ్యుడు శేషయ్య మాట్లాడుతూ గ్రామంలో చాలా మంది దాతలు ఆలయ నిర్మాణానికి ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు చౌడ య్య, సత్యమయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహిళపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

బేతంచెర్ల: మండల పరిధిలోని గూటుపల్లె గ్రామానికి చెందిన జొల్ల భూలక్ష్మి అనే మహిళపై అదే గ్రామానికి బోయ నాగన్న రాళ్లతో దాడి చేసి గాయపరిచాడని హెడ్‌కానిస్టేబుల్ ప్రతాప్ రెడ్డి గురువారం తెలిపారు. భూలక్ష్మికి చెందిన గొర్రెల మందలో రెండు గొర్రెలు తప్పిపోవడంతో అవి బోయ నాగన్న మందలో కలిశాయా? అని అడిగినందుకు భూలక్ష్మిని రాళ్లతో దాడి చేసి గాయపరిచాడని హెడ్‌కానిస్టేబుల్ తెలిపాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నాగన్నపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

బడికి పోవాలంటే ట్రాక్టరు ఎక్కాల్సిందే

తిరగని ఆర్టీసీ బస్సులు.. అవస్థలు పడుతున్న విద్యార్థులు

కొలిమిగుండ్ల:

గ్రామీణ విద్యార్థులు చదువుకోవాలంటే ట్రాక్టర్లు, ఆటోల్లో ప్రయాణించాల్సిందే. ప్రమాదమని తెలిసినా తప్పనిసరి పరిస్థితుల్లో తమ పిల్లలను ఇలా బడికి పంపిస్తున్నారు కొలిమిగుండ్ల మండలం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు.

మండలంలో 10 ఉన్నత పాఠశాలలు, ఒక మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ఉన్నాయి. గ్రామీణ విద్యార్థులు ఈ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారు. గ్రామాల నుంచి మరో గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు, మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలకు విద్యార్థులు రావాలంటే ట్రాక్టర్లు, ఆటోల్లో ప్రయాణించి ప్రయాస పడుతూ విద్యార్థులు వస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యంగా విద్యార్థినులు అసౌకర్యానికి, మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పాఠశాల సమయానికి బస్సులు అందుబాటులో ఉండడం లేదు.

ట్రాక్టర్లు, ఆటోల్లో ప్రయాణం

అంకిరెడ్డిపల్లె జడ్పీ పాఠశాలకు బందార్లపల్లె నుంచి సుమారు 120 మంది విద్యార్థులు వస్తారు. వీరంతా 6 నుంచి 10వ తరగతి చదువుతున్నారు. ఆర్టీసీ బస్సులు తిరగకపోవడంతో రోజూ 3 కిలోమీటర్లు నాపరాళ్ల ట్రాక్టర్లలో ప్రయాణించి పాఠశాలకు చేరుకుంటున్నారు. సాయంత్రం పాఠశాల ముగిశాక మళ్లీ నాపరాళ్ల ట్రాక్టర్లనే ఎక్కి ఇళ్లు చేరుకుంటున్నారు. ఒక్కో ట్రాక్టరులో 30 నుంచి 40 మంది విద్యార్థులు ప్రయాణిస్తారు. డ్రైవర్ ట్రాక్టర్‌ను అజాగ్రత్తగా నడిపితే ప్రాణాలు గాలిలో కలిసినట్టే.

ఆటోల్లో మోడల్ స్కూల్‌కు..

మోడల్ స్కూల్‌కు వెళ్లే దార్లో బస్సులు తిరగకపోవడంతో గొర్విమానుపల్లె, పెట్నికోట, మీర్జాపురం, పెద్దవెంతుర్ల, కమ్మవారిపల్లె, కోటపాడు గ్రామాల నుంచి విద్యార్థులు ఆటోల్లో వస్తున్నారు. ఒక్కో ఆటోలో 20 నుంచి 30 మంది ఒకరి మీద ఒకరు కూర్చొని ప్రయాణిస్తున్నారు. స్థలం చాలక కొందరు మగ విద్యార్థులు ఆటో వెనుక భాగంలో నిలబడతారు. కిక్కిరిసిన ఆటో ఏ మాత్రం అదుపు తప్పినా ప్రమాదమే. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు బస్సులను తిప్పాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


ఆటోలో..

విద్యార్థుల కోసం బస్సు నడపాలి

మా గ్రామం నుంచి 120 మంది పిల్లలు బడికి వెళ్లారు. అమ్మాయిలు అవస్థలు వర్ణనాతీతం. విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సులను ఉదయం, సాయంత్రం తిప్పాలి.

- నాగమల్లేశ్వర రెడ్డి, బందార్లపల్లె


పాఠశాలకు ట్రాక్టరులో వెళుతున్న బందర్లపల్లె విద్యార్థినులు

అంకిరెడ్డిపల్లె వాసికి ఉత్తమ ధార్మిక సేవా పురస్కారం

కొలిమిగుండ్ల: మండలంలోని అంకిరెడ్డిపల్లెకు చెంది న శ్రీనివాసులుకు ఉత్తమ ధార్మిక సేవా పురస్కారం లభించింది. శ్రీనివాసులు 2013 నుంచి టీటీడీ జిల్లా ధర్మప్రచారక్‌గా కొనసాగుతూ జిల్లాలో టీటీడీ ధార్మిక సేవా కార్యక్రమాలైన మనగుడి, గోపూజ, శుభప్రదంలను నిర్వహిస్తూ చురుగ్గా పాల్గొంటున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవం రోజున తిరుపతిలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింగ్‌, దేవస్థానం కార్యదర్శి రామకృష్ణారెడ్డి చేతుల మీ దుగా ఉత్తమ ధార్మిక సేవా పురస్కారం అందుకున్నారు.


పురస్కారాన్ని అందుకుంటున్న దాసరి శ్రీనివాసులు

పరీక్షల నిర్వహణపై గ్రామ సమన్వయకర్తలకు శిక్షణ


పోస్టర్లను విడుదల చేస్తున్న మండల కోఆర్డినేటర్

బేతంచెర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాక్షర భారత్ పరీక్షల నిర్వహణపై గ్రామ సమన్వయ కర్తలకు గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ మద్దయ్య మాట్లాడుతూ కేంద్రాల్లో అభ్యాసకులకు 20వ తేదీన పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఈ పరీక్షకు అభ్యాసకులంతా హాజరై, వారితో పరీక్ష రాయించే బాధ్యత గ్రామ సమన్వయకర్తలదేనన్నారు. అనంతరం పరీక్షల పోస్టర్లను విడుదల చేశారు.

'మెనూ ప్రకారం వడ్డించాలి'


భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో శ్రీధర్‌రావు

కొలిమిగుండ్ల: కొత్త మెనూ ప్రకారంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించాలని ఎంఈవో శ్రీధర్‌రావు ఆదేశించారు. గురువారం స్థానిక ఆదర్శ ప్రాథమిక పాఠశాల, ఎస్సీ బీసీ ప్రాథమిక, జడ్పీ పాఠశాలలను తనిఖీ నిర్వహించారు. ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సోమ, బుధ, శుక్ర వారాల్లో గుడ్డు ఇవ్వాలన్నారు.

ట్రిబుల్ ఐటీకి విద్యార్థి ఎంపిక

కొలిమిగుండ్ల: కడప జిల్లా ఇడుపులపాయలోని ట్రిబుల్ ఐటీకి కొలిమిగుండ్ల మండలం హనుమంతుగుండం గ్రామానికి చెందిన ఎం రాజేష్ అనే విద్యార్థి ఎంపికైనట్లు ఎర్రగుడి జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాఘవయ్య తెలిపారు. 2016-17 విద్యా సంవత్సరంలో పదిలో 9.3 పాయింట్లు సాధించిన రాజేష్‌కు 2వ దఫా కౌన్సిలింగ్‌లో ప్రవేశం లభించిందని చెప్పారు.


ఎంపికైన రాజేష్

తిరుగుబాటు దీక్షను విజయవంతం చేయండి: వీఆర్పీఎస్


పోస్టర్లను విడుదల చేస్తున్న వీఆర్‌పీఎస్ నాయకులు

బేతంచెర్ల: నంద్యాలలో శనివారం నిర్వహించే వాల్మీకుల తిరుగుబాటు దీక్షను విజయవంతం చేయాలని వీఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు బుగ్గానిపల్లె రాముడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సిమెంట్‌నగర్‌లో గురువారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట నిలుపుకోలేకపోయారని, తమను ఎస్టీలుగా గుర్తించే వరకు పోరాడతామన్నారు. నంద్యాలలో నిర్వహించే వాల్మీకుల దీక్షకు అధికసంఖ్యలో వాల్మీకులు తరలిరావాలని కోరారు. అనంతరం దీక్ష పోస్టర్లను విడుదల చేశారు. సమావేశంలో రామచంద్రుడు, దస్తగిరి, నారాయణ, కేశాల్‌నాయుడు, మద్దిలేటి, ప్రసాద్, నాగేశ్వర రావు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి కౌన్సెలింగ్

అవుకు: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రవేశానికి కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నరేంద్రనాథ్ తెలిపారు. ఎలక్ట్రికల్, ఫిట్టర్, వెల్డర్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్, మోటారు మెకానిక్ కోర్సుల్లో ప్రవేశానికి 155 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా కౌన్సెలింగ్‌కు 102 మంది హాజరై ప్రవేశం పొందారని చెప్పారు. ఇంకా కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ కోర్సుల్లో 44 ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు ప్రిన్సిపాల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.


కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్

ఆంధ్రజ్యోతి
బనగానపల్లె
5
కర్నూలు ● శుక్రవారం 18 ఆగస్టు 2017
బనగానపల్లె । కోవెలకుంట్ల । కొలిమిగుండ్ల । అవుకు । సంజామల । బేతంచెర్ల

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

అవుకు: మండలంలోని రామవరంలో కొత్తగా నిర్మించిన శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు శివారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ప్రజలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాటసాని రమాకాంత్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, అంకాల్ రెడ్డి పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న కాటసాని రామిరెడ్డి

'మంత్రి ఆదినారాయణ రెడ్డిని భర్తరఫ్ చేయాలి'


పాత బస్టాండులో రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బేతంచెర్ల: దళితులు సరిగా చదవరని, శుభ్రంగా ఉండరని మాట్లాడిన రాష్ట్ర గిడ్డంగుల శాఖామంత్రి ఆదినారాయణ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి మంత్రి పదవి నుంచి తొలగించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక పాత బస్టాండులో మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా గురువారం రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామసుబ్బయ్య, శ్రీనివాసులు, జయరాజు, మద్దిలేటి, భాస్కర్, రామాంజనేయులు, సుబ్బయ్య పాల్గొన్నారు.

కోవెలకుంట్లలో..

కోవెలకుంట్ల: మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి ఎస్సీ, ఎస్టీల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనపై చర్య తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లింగన్న డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో హుస్సేనప్ప, కుళ్లాయప్ప పాల్గొన్నారు.


విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లింగన్న

'గర్భిణులు ఆరోగ్యసూత్రాలు పాటించాలి'


గర్భిణులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న రమేష్ రెడ్డి

బనగానపల్లె రూరల్: గర్భిణులు, బాలింతలు ఆరోగ్య సూత్రాలు పాటించాలని నందవరం చౌడేశ్వరీ మాత భక్త సంఘ నిత్యాన్నదాన సేవా సంస్థ సెక్రటరీ ఎస్ రమేష్ రెడ్డి తెలిపారు. నందవరం గ్రామంలోని 4వ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఆరోగ్యంపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలోగర్భిణులకు, పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. గర్భిణులు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. వైద్యుల సూచనలు, సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అన్నదాన సేవా సంస్థ సభ్యులు శరత్‌చంద్రారెడ్డి, గణేష్ యాదవ్; కంబగిరి స్వామి, అంగన్‌వాడీ టీచర్లు నాగమల్లేశ్వరమ్మ, సావిత్రమ్మ, హుస్సేన్‌బీ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

అంధులకు ఆర్థిక సాయం

కోవెలకుంట్ల: ప్రకృతి పీఠం అధ్యక్షుడు, మద్దికెర గ్రంథాలయాధికారి నరసింహారెడ్డి గురువారం ఆరుగురు అంధులకు ఒక్కొక్కరికి రూ.200 చొప్పున ఆర్థిక సాయం చేశారు.

టంగుటూరులో నడిరోడ్డుపై మురుగు


నిలిచిన మురుగు

బనగానపల్లె: మండలంలోని టంగుటూరు గ్రామంలో ఆర్‌అండ్‌బి రహదారిలోని నడిరోడ్డుపై మురుగు పారుతోంది. దీంతో పాదాచారులు, గ్రామస్థులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో గ్రామంలోని మురుగునీరు మొత్తం ఆర్అండ్‌బి రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో ఈ మార్గంలో వెళ్లే ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని మురుగు బయటికి వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో ఆర్‌అండ్‌బి రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. ఇప్పటికైనా అధికారులు నిధులు మంజూరు చేసి గ్రామంలోని మురుగు బయటికి వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

'వంతెనకు రక్షణ గోడలు నిర్మించండి'


రక్షణ గోడలు వంతెన

బనగానపల్లె: మండలంలోని అప్పలాపురం, కైప గ్రామాల మధ్య ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. చాలా ఏళ్ల క్రితం నిర్మించింది కావడంతో వంతెనకు ఇరువైపుల రక్షణ గోడలు కూలిపోయాయి. ఈ వంతెన వద్ద ఎదురెదురుగా వాహనాలు వస్తే ప్రమాదాలు జరుగుతాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంతెన బలహీనంగా ఉండడం వల్ల అధిక లోడుతో వెళ్లే వాహనాలు అధికంగా తిరుగుతుండడంతో ఎప్పుడు కూలుతుందోనని భయపడుతున్నారు. శిథిలావస్థకు చేరుకున్న వంతెనను తొలగించి కొత్త వంతెన నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

'ప్రశాంతంగా నిమజ్జనం చేయాలి'


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

బనగానపల్లె: గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాకేష్ కోరారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఇందులో హిందూ, ముస్లింలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐలు మాట్లాడుతూ 28వ తేదీన గణేష్ నిమజ్జనం వేడుకలు జరగనున్నాయని, ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలన్నారు. కైప చెరువులో గణేష్ నిమజ్జనం నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో మద్యం తాగి పాల్గొనే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో లాయర్ మాధవరెడ్డి, వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లు, జాహీద్ హుస్సేన్, బురానుద్దీన్, మహబూబ్ వలి ప్రసంగించారు. కార్యక్రమంలో శరత్, సలాం, లాయర్ జగన్నాథరెడ్డి, సజ్జాద్ హుస్సేన్ పాల్గొన్నారు.

1036 మంది పిల్లలకు ఎంఆర్ టీకాలు


టీకాను పరిశీలిస్తున్న డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ హేమానళిని

కొలిమిగుండ్ల: తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా 1036 మంది పిల్లలకు టీకాలు వేసినట్లు డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ హేమానళిని తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఆదిత్య బిర్లా పబ్లిక్ స్కూల్లో , తుమ్మపెంట ప్రాథమిక, అంగన్‌వాడీ పాఠశాలల్లో టీకాలు వేశారని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ ముక్తార్ పాషా, హెల్త్ సూపర్‌వైజర్ చిన్న కంబయ్య, మార్తమ్మ, పీహెచ్ఎన్ సరోజమ్మ, ఆరోగ్య కార్యకర్తలు కొండయ్య, రామలక్ష్మీ, దానమ్మ, మాధవి, ధనలక్ష్మి, ఆయాష్ సిబ్బంది ఓబులేసు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

684 మంది చిన్నారులకు టీకాలు

బేతంచెర్ల: గోర్లగుట్ట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు, అయ్యలచెరువు, డోన్‌రోడ్డులో హై రిస్క్ ప్రాంతాల్లో 34 మంది పిల్లలకు ఎంఆర్ టీకాలను గురువారం వేశారు. హెల్త్ సూపర్‌వైజర్లు మహబూబ్ బాషా, సరోజమ్మ, సరస్వతీ, హెల్త్ ఎడ్యుకేటర్ హుసేన్‌బేగ్ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలు టీకాలు వేశారు.

సస్యరక్షణ చర్యలపై అవగాహన


ఆకుల కత్తిరింపు ప్రయోగాన్ని వివరిస్తున్న వ్యవసాయాధికారి శ్రీకృష్ణ

అవుకు: మండలంలోని జూనుంతల గ్రామంలో వేరుశనగ పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి శ్రీకృష్ణ గురువారం సూచించారు. పొలంబడి కార్యక్రమం జూనుంతలలోని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేరుశనగకు ఆశించే లద్ద, పచ్చ పురుగులను ఆకుల కత్తిరింపు ద్వారా అరికట్టవచ్చునన్నారు.

చంద్రన్న బీమా కింద ఆర్థిక సాయం

ప్యాపిలి: మండలంలోని అలేబాదు గ్రామంలో గురువారం అనారోగ్యంతో మృతి చెందిన ఈశ్వరయ్య(50) కుటుంబానికి చంద్రన్న బీమా కింద రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. వెలుగు అధికారి ఆదిలక్ష్మమ్మ ఈ మొత్తాన్ని మృతుడి భార్య లక్ష్మీశ్వరమ్మకు అందజేశారు. కార్యక్రమంలో డోన్ మార్కెట్‌యార్డు డైరెక్టర్ పరమేష్, సర్పంచ్ హరికుమార్ పాల్గొన్నారు.

డోన్ సినిమాలు

రాజా : జయజానకినాయక
శ్రీరామ : నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర: లై
శ్రీనివాస : ఫిదా

అనువుగాని చోట హౌసింగ్ కార్యాలయం

- రహదారి లేక ఇక్కట్లు
- భవనం చుట్టూ కంపచెట్లు
- రూ.లక్షలు దుర్వినియోగం


కంపచెట్ల మధ్య ఉన్న గృహ నిర్మాణ శాఖ కార్యాలయం

ప్యాపిలి: గృహ నిర్మాణ శాఖ కార్యాలయాన్ని అనువుగాని చోట నిర్మించారు. కనీసం కార్యాలయానికి రహదారి కూడా లేదంటే ఎటువంటి చోట నిర్మించారో ఇట్టే అర్థమవుతోంది. అలాగే కార్యాలయం నిర్వహణ ఏ మాత్రం లేకపోవడంతో ముళ్ల చెట్లు, పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. దీంతో భవన నిర్మాణానికి వెచ్చించిన రూ.లక్షల నిధులు దుర్వినియోగమయ్యాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్యాపిలి ప్రభుత్వ విశ్రాంతి భవ నం ఆవరణలోని ఓ మూలన గృహ నిర్మాణ శాఖ భవనాన్ని నిర్మించారు. దాదాపు నాలుగేళ్ల క్రితం రూ. 3.50లక్షలు వెచ్చించి ఈ కార్యాలయాన్ని నిర్మించారు. ఈ కార్యాలయానికి వెళ్లడానికి కనీసం రహదారి కూడా లే దు. కార్యాలయంలో హౌసింగ్ అధికారి కాదు కదా కనీసం అటెండర్‌ను కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. భవనం చుట్టూ కంప చెట్లు ఏపుగా పెరిగాయి.

మూడేళ్లుగా ఏఈ పోస్టు ఖాళీ

మండలంలో హౌసింగ్ ఏఈ పోస్టు మూడేళ్లుగా ఖాళీగా ఉంది. దీంతో డీఈనే విధులు నిర్వహించేవారు. అయితే ఆయన కూడా గత ఏడాది బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం ఇన్‌చార్జి ఏఈని నియమించారు. అయితే అతను పూర్తిస్థాయి విధులు నిర్వహించకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ ఏఈని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

'రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి'


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

ప్యాపిలి: రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కడప డివిజన్ విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ అధికారి కేదారేశ్వరరావు కాంట్రాక్టర్‌కు సూచించారు. రూ.2.60కోట్లతో నిర్మిస్తున్న ప్యాపిలి-గుడిపాడు వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎటువంటి అక్రమాలు జరిగినా సహించేది లేదని కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన కంకర, గ్రావెల్, తారు ఉపయోగించాలన్నారు. లేనిపక్షంలో బిల్లులను నిలిపివేస్తామన్నారు. రోడ్డు నిర్మాణ పనులను దగ్గరుండి పరిశీలించాలని స్థానిక అధికారులకు సూచించారు. ఆయన వెంట క్వాలిటీ కంట్రోల్ అధికారులు లింగప్ప, అరుణ్‌కుమార్, పీఆర్ డీఈ మల్లికార్జునమూర్తి, ఏఈ గణేష్ ఉన్నారు.

'దళితులు అన్ని రంగాల్లో రాణించాలి'

డోన్(రూరల్): దళితులు అన్ని రంగాల్లో రాణించాలని మాలమహానాడు రాష్ట్ర నాయకుడు, డోన్ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కురిమెట్ల నారాయణ అన్నారు. గురువారం ఉత్తమ సేవలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస అవార్డు అందుకున్న గంధం ఓబయ్యను మాలమహానాడు ఆధ్వర్యంలో సన్మానించారు. న్యాయవాది నాగభూషణం, నాగేంద్ర పాల్గొన్నారు.

'ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయండి'

వెల్దుర్తి: పట్టణంలో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సురేష్‌బాబు అన్నారు. గురువారం వెల్దుర్తి పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్దుర్తిలో సంప్ లేకపోవడం వల్ల తాగునీటి సరఫరాలో ఇబ్బందులున్నాయన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణ సమీపంలోని బ్రహ్మగుండం వద్ద వేసిన బోర్లకు త్వరలో పైప్‌లైన్ నిర్మాణం చేపట్టి పట్టణానికి తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. ఈసమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీషా, పంచాయతీ కార్యదర్శి ఫక్రుద్దీన్, గ్రామ నాయకుడు ఆవుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

వెల్దుర్తి: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మైక్యూర్ హాస్పిటల్ డీజీఎం డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. గురువారం మండలంలోని రామళ్ళకోట గ్రామంలో మైక్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం శిబిరానికి వచ్చిన రోగులకు బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో క్యాంప్ కో-ఆర్డినేటర్లు రవి, రఘు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కృష్ణ జయంతి వేడుకలు

ప్యాపిలి: మండలంలోని ప్యాపిలి, హుసేనాపురం, ఏనుగమర్రి, జలదుర్గం, మెట్టుపల్లి గ్రామాల్లో గత నాలుగురోజులుగా శ్రీకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 24వ తేదీ వరకు ఈ వేడుకలు కొనసాగుతాయని త్రైతసిద్ధాంతం ప్రభోదనందస్వామి కమిటీ సభ్యులు తెలిపారు.

సర్వే పూర్తి: ఎంఈవో

వెల్దుర్తి: మండలంలో బడి మధ్యలో మానేసిన పిల్లలపై చేసిన సర్వే పూర్తయినట్లు మండల విద్యాధికారి ఇందిరా తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఆమె విలేఖరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 14మంది ఎనిమినేటర్లను నియమించి ఈనెల 24వ తేదీ నుంచి సర్వే చేయించామన్నారు. గత సంవత్సరం ప్రజాసాధికారక స ర్వేలో మండలంలో బడి మానేసిన పిల్లల సంఖ్యలో 1,608 ఉన్నట్లు తేలిందన్నారు. ఖచ్చితమైన సమాచారం కోసం తమ శాఖ రీసర్వే చేసినట్లు తెలిపారు.

'పేద విద్యార్థులకు చేయూతనివ్వాలి'



విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేస్తున్న దృశ్యం

డోన్: పేద విద్యార్థులకు చేయూతనివ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డోన్ ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు శారదాదేవి అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీనివాసనగర్ ప్రాథమిక పాఠశాలలో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయవాది నాగభూషణంరెడ్డి సౌజన్యంతో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శారదాదేవి మాట్లాడుతూ ప్రతిభ గల పేద విద్యార్థులకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఇన్నర్‌వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు శైలజారెడ్డి పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న షైబూన్‌ను దత్తత తీసుకున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన ఆ విద్యార్థిని చదివించే బాధ్యత తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు శైలజారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ప్రకాష్‌రెడ్డి, క్లబ్ కార్యదర్శి రజని, సభ్యులు ఆలా క్రిష్ణవేణమ్మ, రాజాసుజాత, సూర్యకుమారి, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

ప్రశాంతంగా కౌన్సెలింగ్


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

డోన్(రూరల్): డోన్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఖాళీగా ఉన్న ట్రేడ్ల సీట్లకు గురువారం నిర్వహించిన కౌన్సెలింగ్ ప్రశాంతంగా జరిగింది. విద్యార్థుల అర్హతను బట్టి వివిధ ట్రేడ్లలో ఖాళీగా ఉన్న సీట్లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. సబ్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపుగా 200మంది విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ జరిగింది.

దొంగతనాల నియంత్రణకు పోలీస్ యాప్

ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను ప్రారంభించిన డోన్ పోలీసులు

డోన్: మీరు ఇంటికి తాళం వేసి వెళ్తున్నారా? ఎక్కువ రోజులు ఇతర ఊర్లకు ప్రయాణం ఉందా? దొంగల బెడదతో ఆందోళన చెందుతున్నారా? ఇక నుంచి అలాంటి ఆందోళనలు అవసరం లేదు. దొంగతనాల నియంత్రణకు, తాళం వేసిన ఇళ్లకు భద్రత కల్పించేందుకు ఏపీ పోలీసు శాఖ ప్రత్యేక యాప్‌ను ప్రారంభించింది. దీంతో పట్టణ పోలీసులు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్‌ఎంఎస్)ను అందుబాటులోకి తీసుకొచ్చారు. సాంకేతికతను ఉపయోగించి దొంగతనాలను కట్టడి చేసేలా పట్టణ పోలీసు శాఖ చర్యలు తీసుకుంటోంది.

ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ఇలా డౌన్‌లోడ్ చేసుకోవాలి

పట్టణ వాసులు తమ సెల్‌ఫోన్‌లోని గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఎల్‌హెచ్‌ఎంఎస్ బై ఏపీ పోలీస్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. తర్వాత యాప్‌లోకి వెళ్లి రిజిస్ట్రార్ అనే చోట బటన్‌ను క్లిక్ చేయాలి. దీంతో మీ మొబైల్‌కు ఓటీపీ నెంబర్ మెసేజ్ వస్తుంది. ఓటీపీ నెంబర్ ఎంటర్ చేసి న తర్వాత సదరు మొబైల్‌కు యూజర్ ఐడీ మెసేజ్ వస్తుంది. ఈ యూ జర్ ఐడీని పోలీస్ రిక్వెస్ట్ వాచ్‌కు ఉపయోగించాల్సి ఉంటుంది.

ఇలా పనిచేస్తుంది ఎల్‌హెచ్‌ఎంఎస్

పట్టణంలో ఇళ్లకు తాళం వేసి వెళ్లేవారు ముందుగా ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌లోకి వెళ్లి పోలీసు రిక్వెస్ట్ వాచ్‌ను సెలెక్ట్ చేసుకోవాల్సి ఉంటుంది. అందులో యూజర్ ఐడీ నెంబర్‌ను ఎంటర్ చేసి ప్రయాణపు తేదీ, సమ యం, తిరిగి ఇంటికి వచ్చే తేదీ, సమయం ఎంటర్ చేయాల్సి ఉంటుంది. దీంతో పట్టణ పోలీసులు సదరు ఇంటికి వచ్చి డిజిటల్ సీసీ కెమెరాలు, వైఫై మోడెమ్‌ను అమర్చి వెళ్తారు. ఇంటికి తాళం వేసి వెళ్లినప్పటి నుంచి తిరిగి వచ్చే వరకు పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఉంచుతుంది. అలాంటి ఇళ్లకు ఎవరైనా వచ్చినా డిజిటల్ సీసీ కెమెరాల ద్వారా వారి కదలికలు, ఫొటోలు పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందుతుంది. ఇలా పట్టణంలో దొంగతనాలను నియంత్రించేందుకు ప్రారంభించిన ప్రత్యేక యాప్ దోహదపడుతుందని పట్టణ పోలీసులు భావిస్తున్నారు.



పోలీసు శాఖ ప్రారంభించిన యాప్

గ్రామీణ ఉద్యోగులే ఆయువు

● సంఘం డివిజనల్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి
● రెండోరోజుకు చేరిన ఉద్యోగుల నిరవధిక సమ్మె
● సమ్మెకు ఏఐటీయూసీ, సీఐటీయూ మద్దతు

కర్నూలు(న్యూసిటీ): దేశ్వాప్తంగా తపాలా శాఖకు గ్రామీణ తపాలా ఉద్యోగులు ఆయువు పట్టులాంటివారని, అలాంటి వారి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తపాలా ఉద్యోగుల పీ-3 డివిజనల్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యల కోసం దేశవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో సమ్మె గురువారానికి రెండోరోజుకి చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలాశాఖకు ఆదాయ వనరుల సమీకరణలో గ్రామీణ తపాలా ఉద్యోగులే కీలక పాత్రపోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా గ్రామీణ ఉద్యోగులకు ఇంకా రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రకమైన పని చేస్తూ జీతాల్లో మాత్రం ఘోరంగా వివక్షకు గురవతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించే దాకా సమ్మె విరమించే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 21న అన్ని డివిజనల్ కార్యాలయాల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు అంజిబాబు, మనోహర్‌మాణిక్యం సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. కేవలం అధికారులు తమ స్వార్థం కోసమే తపాలా ఉద్యోగులను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా అధికారులు ఇలాంటి నీచ సంస్కృతిని ఆపకపోతే భవిష్యత్తులో తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రామక్రిష్ణారెడ్డి, జేడీఎస్ సంఘం నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, లక్ష్మీకాంత్, నగేష్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


పోస్టాఫీసు వద్ద సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు, సిబ్బంది

సమస్యలు చెప్పండి

● ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థలకు పార్కుల బాధ్యత
● కాలనీల్లో పర్యటించిన కమిషనర్

కర్నూలు(కార్పొరేషన్): కాలనీల్లో సమస్యలు తెలిపితే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమిషనర్ హరినాథ్‌రెడ్డి ప్రజలకు తెలిపారు. గురు రాఘవేంద్ర నగర్, నిర్మల్ నగర్, శివరామకృష్ణ నగర్, మురహరి నగర్ తదితర కాలనీల్లో గురువారం కమిషనర్ అధికారులతో కలిసి పర్యటించారు. ఆయా కాలనీల్లో జరుగుతున్న సీసీ రోడ్లు, మురుగు కాలువలు, పైపులైన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పార్కుల అభివృద్ధి గురించి కాలనీవాసులతో చర్చించారు. ఎన్జీవో, స్వచ్ఛంద సంస్థలు, విశ్రాంత ఉద్యోగులు ముందుకు వస్తే పార్కుల అభివృద్ధి, నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తామని కమిషనర్ తెలిపారు. మంచి నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు కాలనీవాసులు తెలుపగా వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఇంటింటి చెత్త సేకరణ అమలు చేయడం లేదని, వీధుల్లో చెత్తాచెదారం, మురుగునీరు పేరుకొని పోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు ప్రజలు ఫిర్యాదు చేశారు. వెంటనే పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. వీధుల్లో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నామని, దీంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు పలుకాలనీల ప్రజలు ఫిర్యాదు చేయగా వాటినియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. కాలనీల్లో అభివృద్ధి పనులను తనిఖీ చేయాలని ప్రజలు కోరారు. కార్యక్రమంలో డీఈలు భాస్కర్‌రెడ్డి, నబీరసూల్, ఆరోగ్య అధికారి డాక్టర్ వీరశేఖర్, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ నాగవల్లి, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.


మురుగునీటిని పరిశీలిస్తున్న కమిషనర్

ఒలింపియాడ్‌లో భాష్యం ప్రతిభ

కర్నూలు(ఎడ్యుకేషన్): డాక్టర్స్ కాలనీ భాష్యం పాఠశాలలో సొసైటీ ఫర్ అడ్వాన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్ఏఎస్‌టీ) ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 8వ తరగతి విద్యార్థి జి.శ్రీజా మనోహరి రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంక్‌ను, 7వ తరగతి విద్యార్థిని ఎంవీ జ్యోత్స్న నాలుగో ర్యాంక్‌ను కైవసం చేసుకున్నారు. 5వ తరగతి విద్యార్థిని వైజ్యోతిక జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్, ఆరవ తరగతి విద్యార్థిని కే.అనన్య ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ రాంప్రసాద్ మాట్లాడుతూ భాష్యం విద్యార్థులు ఎలాంటి పోటీ పరీక్షల్లో నైనా నెగ్గుకువస్తారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్, జ్ఞాపికలు, పతకాలను ప్రిన్సిపాల్ రాంప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి అనిల్ కుమార్, లిటిల్ చాంప్స్ ఇన్‌చార్జి మాధవీలత పాల్గొన్నారు.


ప్రశంసా పత్రాలతో విద్యార్థులు, ప్రిన్సిపాల్ రాంప్రసాద్

ఆలయంలో ధ్వజ శిఖ ప్రతిష్ఠ

కర్నూలు(న్యూసిటీ): జడ్పీ ఆవరణలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ధ్వజ శిఖ ప్రతిష్ఠను వేదపండితులు ఘనంగా నిర్వహించారు. శ్రావణ బహుళ దశమి గురువారం ఉదయం 7.35 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు గణపతి పూజ, స్వస్తిపుణ్యాహవచనం, మాతృకాపూజ, కలశస్థాపన, మంటపారాధన, మృత్తిక సంగ్రహణము, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠాపన, దీక్ష హోమం నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రదోష పూజ, జలాధివాసం, ధాన్య నదివాసం, పుష్పాదివాసం, శయ్యాదివాసం, మంగళహారతి పూజా కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. శుక్రవారం కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు పండితులు తెలిపారు.

21న కలెక్టరేట్ ఎదుట ధర్నా: షకీలా

కర్నూలు(న్యూసిటీ): ప్రగతి మహిళా పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 21న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సంఘం సీఈఓ షకీలా పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం దేవనగర్‌లోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సంఘం మాజీ సీఈఓ చాంద్‌బాషా చేసిన అవినీతిని ఎండగట్టేందుకు ఈ ధర్నా ఏర్పాటు చేశామని తెలిపారు. సంఘం సభ్యులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామని, మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి నాయకులు తమకు సంపూర్ణ మద్దతు తెలిపినట్లు సీఈవో వెల్లడించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షుడు రాశిపోగుల రవి, ఎస్ఎస్ఎఫ్‌రాష్ట్ర కన్వీనర్ భానుప్రకాష్, సంస్థ న్యాయ సలహాదారు సాత్రి సుబ్బయ్య, సంస్థ అధ్యక్షురాలు రమీజాబి, డైరెక్టర్స్ టి.రాములమ్మ, రహ్మత్‌బి, మేనేజర్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేత తిమ్మాపురం

కర్నూలు(స్పోర్ట్స్): శ్రీకృష్ణ జయంతి సందర్భంగా నంద్యాల పద్మావతి నగర్‌లోని కృష్ణ దేవాలయంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో తిమ్మాపురం జట్టు విజేతగా నిలిచి 15వేల నగదు కైవసం చేసుకుంది. రన్నర్ దామగట్ల (10వేలు), తరువాతి స్థానాల్లో పంచలింగాల (8వేలు), నందికొట్కూర్ (5వేలు), బండి ఆత్మకూరు (2వేలు), చిన్నకంబలూర్ (ఒకవెయ్యి), నగదు అందుకున్నారు. దేవాలయ కమిటీ యాదవ సంఘం పెద్దలు విజేతలకు నగదు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా సుబ్రహ్మణ్యం యాదవ్ పీడీ శివలింగం, పీఈటీ మోహన్‌రెడ్డి పీడీ, పిచ్చిరెడ్డి, పీడీ వ్యవహరించారు.


కబడ్డీ విజేతకు నగదు అందజేస్తున్న పెద్దలు

20న జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక

జాతీయ కబడ్డీ సంఘం చైర్మన్ కేఈ ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో కర్నూలు డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో ఈనెల 20వ తేదీన అండర్-19 బాలబాలికలకు జిల్లాస్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాణ్యం గోపి, రాజశేఖర్ తెలిపారు. డిసెంబరు 23, 1998 తర్వాత జన్మించిన 70 కేజీలోపు బరువు ఉన్న బాలురు, 65 కేజీ లోపు బరువు ఉన్న బాలికలు ఎంపికకు హాజరు కావచ్చని తెలిపారు. క్రీడాకారులు తమ ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. ఎంపికైన జట్లు సెప్టెంబర్ 24 నుంచి పాణ్యంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, వివరాలకు 9030646465 నెంబరులో సంప్రదించాలని వారు సూచించారు.

సీ.క్యాంప్ రైతు బజార్

గురువారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	40
వంకాయ	30-34
బెండ	14
పచ్చిమిర్చి	28-34
కాకర	18
బీర	14
క్యాలీఫ్లవర్	40
క్యారెట్	66
క్యాబేజీ	24
బీన్స్	50
దొండ	12
ఆలు	20
ఉల్లి	20-24
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	14
చిక్కుడు	36
బీట్‌రూట్	40
ముల్లంగి	20
సీమవంకాయ	30
మునగ(1)	4
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

20న చెస్ పోటీలు

కర్నూలు(స్పోర్ట్స్): కర్నూలు శ్రీసాయికృష్ణ డిగ్రీ కళాశాలలో ఈ నెల 20వ తేదీన బాలబాలికలకు జిల్లాస్థాయి చెస్‌పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ తెలిపారు. జనవరి 1, 2006 తర్వాత జన్మించిన వారు పోటీలకు అర్హులని తెలిపారు. క్రీడాకారులు ఆధార్‌కార్డుతో పోటీలకు హాజరు కావాలన్నారు. ప్రవేశ రుసుం రూ.100 చెల్లించాలని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు(స్పోర్ట్స్): 2017 జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా క్రీడా అవార్డుల కోసం ఈనెల 23వ తేదీలోపు జిల్లా క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన, పాల్గొన్న క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఏప్రిల్ 1, 2016, మార్చి 31, 2017 మధ్య కాలంలో ఒలింపిక్ క్రీడలు, ప్రపంచ క్రీడలు, ఆసియా, కామన్‌వెల్త్ క్రీడలు, ఇతర అంతర్జాతీయ క్రీడాంశాలలో పాల్గొని పతకాలు సాధించి ఉండాలన్నారు. జాతీయ స్థాయిలో ఏప్రిల్ 1, 2016 నుంచి మార్చి 31, 2017 మధ్యకాలంలో ఏదైనా ఒక క్రీడలో జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించినవారు అర్హులని తెలిపారు. జాతీయ పాఠశాల క్రీడలు, జాతీయ విశ్వవిద్యాలయ క్రీడలు, జాతీయ ఖేలో ఇండియా క్రీడల్లో పతకాలు సాధించిన వారు కూడా అర్హులని తెలిపారు. వివరాలకు 08518-225419 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

వాల్మీకి సేవా సమితి రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

కర్నూలు(న్యూసిటీ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకిసేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడుగా డా.జీఆర్ మోహన్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలుగా వాణిశ్రీ ఎంపికయ్యారు. ఇటీవల అనంతపురంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రధాన కార్యదర్శి స్వాములు తెలిపారు. బుధవారపేటలోని సమితి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుల వివరాలను అధ్యక్షుడు ప్రకటించారు. గౌరవాధ్యక్షుడిగా మద్దిలేటి(కర్నూలు), ఉపాధ్యక్షులుగా మల్లికార్జున (కడప), వెంకటేష్(నెల్లూరు), శ్రీనివాసులు (అనంతపురం), సహాయ కార్యదర్శులుగా ఎం.రామక్రిష్ణ(కర్నూలు) చిన్న కంబగిరిస్వామి(కర్నూలు), రంగస్వామి(కర్నూలు) ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.చంద్రశేఖర్(అనంతపురం) రామ పెంచలయ్య(కడప) కోశాధికారి కొండయ్య(కర్నూలు) ఎన్నుకున్నారు.


ఏపీ రాష్ట్రవాల్మీకి సేవా సమితి రాష్ట్ర నూతన కార్యవర్గం

వేతనాలు సాధించేవరకు పోరాటం

● వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షుడు షడ్రక్

కర్నూలు(సీ.క్యాంప్): ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు సాధించే వరకు పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు షడ్రక్ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని కార్మిక కర్షకభవన్‌లో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో సంఘం అధ్యక్షుడు నారాయణ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉపాధి పనులు చేసిన కూలీలకు గత 5 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూలీలకు రావాల్సిన రూ.50 కోట్లు బకాయిలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని, లేని పక్షంలో ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటం తప్పదని హెచ్చరించారు. ఉపాధి నిధులను ఇతర పనులకు కేటాయించడం కూలీల కడుపులు కొట్టడమేనన్నారు. ఉపయోగం లేని నీరు చెట్టు పథకానికి వందల కోట్లు ఖర్చు పెడుతూ టీడీపీ నాయకులు దోచుకుంటున్నారని విమర్శించారు. వర్షాలు లేక వ్యవసాయ కూలీలు అల్లాడుతుంటే ఎన్నికల్లో అధికార పార్టీ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. ఇప్పటికైనా ఉపాధి వేతనాల బకాయిలు విడుదల చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని లేని పక్షంలో భారీ ఉద్యమాలు ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు సోమన్న, తిక్కన్న, వెంకటరామబుడు, ఈశ్వరయ్య, స్వాములు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న షడ్రక్

ఆ నివేదిక బూటకం

● కుల వివక్ష పోరాట సమితి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కర్నూలు(సీ.క్యాంప్): రోహిత్ వేముల ఘటనపై కేంద్రం వేసిన రూపన్ వాల కమిటీ వట్టి బూటకమని కులవివక్ష పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి అన్నారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేముల రోహిత్ వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినాడని నివేదిక సమర్పిస్తుంటే దేశంలో పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. రోహిత్ మృతికి కారణమైన వారందరికీ సంబంధం లేదని చెబుతున్నారంటే యూనివర్సిటీలో కులవివక్ష ఉందా, లేదా అని ప్రశ్నించారు. ఆదినారాయణరెడ్డి మంత్రి పదవిలో ఉంటూ దళితులపై చేసిన వాఖ్యలు చేయ్యడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని, తక్షణమే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకులు ఆనంద్‌బాబు, రాజశేఖర్, నరసింహులు, దేవసహాయం, సత్యం, రామరాజు, జయరాజు పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

తాగునీటి సమస్య పరిష్కరించండి

● కమిషనర్‌కి అలీషేక్ బాగ్ ప్రజల వినతి

కర్నూలు(కార్పొరేషన్): నగరంలోని బండిమెట్ట అలీషేక్‌బాగ్ ప్రాంతాల్లో మంచినీటి సమస్య పరిష్కరించాలని సీపీఎం పాత నగరం కార్యదర్శి ఎస్ఎండీ షరీఫ్ కోరారు. గురువారం ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డికి కాలనీ మహిళలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులకు ముందుచూపు లేక పోవడంతో నగరానికి ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజాప్రతినిధులు నంద్యాల జపం తప్ప కర్నూలునీటి సమస్య పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సర్దార్, రియాజ్, పాతిమాబీ, మహేమూదాబీ తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలలో ఎల్ఈడీ బల్బులు పంపిణీ దృశ్యం

ఎల్ఈడీ బల్బులు వితరణ

కల్లూరు: నగరంలోని ఏపీఆర్ ఉర్దూ బాలుర గురుకుల పాఠశాలలో భారత్ పెట్రోల్ పంప్ డీలర్ ప్రేమ్‌కుమార్ ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేశారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి నాల్గో పట్టణ సీఐ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేసిన దాత ప్రేమ్‌కుమార్‌ను సీఐ అభినందించారు. హెచ్ఎం ఉబేదుల్లా పాఠశాల అభివృద్ధికి సీఐ సేవలు మరువలేమని అన్నారు. ఇప్పటివరకు సుమారు 500 మొక్కలు నాటించి పర్యావరణాన్ని కాపాడుతున్నారని కొనియాడారు.

కర్నూలు: నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పోలీసులు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దాతల సహకారంతో పలు పాఠశాలలకు బల్బులు, ఫ్యాన్లు పంపిణీ చేశారు. సీఐ నాగరాజరావు, ఎస్ఐలు లక్ష్మయ్య, జగన్ మోహన్, దాతలు ప్రేమ్‌కుమార్ యాదవ్, స్కంద, రవీంద్ర స్కూల్ యజమాన్య సహకారంతో కస్తూరినగర్, విష్ణుటౌన్‌షిప్, వీకర్‌సెక్షన్ కాలనీ, కల్లూరు జడ్పీ హైస్కూల్, శరీన్‌నగర్‌లో ఉన్న రెండు ప్రభుత్వ పాఠశాలలో సుమారు రూ.50 వేలు విలువైన వస్తువులు అందించారు. అలాగే రవీంద్ర స్కూల్ యజమాన్యం ముజఫర్ నగర్‌లోని ఎలిమెంటరీ స్కూల్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చింది. సహకరించిన దాతలకు సీఐ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర టెన్నికాయిట్ పోటీలకు జిల్లా జట్లు

కర్నూలు(స్పోర్ట్స్): అనంతపురంలో ఎనికదిరిలో ఈనెల 19-21 వరకు జరిగే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలబాలికల టెన్నికాయిట్ చాంపియన్‌షిప్ పోటీలకు పాల్గొనే జిల్లా జట్లను ఆ సంఘం కార్యదర్శి ఎంఏ రవూఫ్ గురువారం ప్రకటించారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీజీ భరత్

బాలికల జట్టు: కే.గాయత్రి, కే.అక్షయ, ఎం.లక్ష్మి, డీ.దీపక్, ఎం.అనూష, టీ.సరోజమ్మ, ప్రణీత, డి.సంధ్య, ఎం.శిరీష, మేనేజర్ షాహీన్ కోచ్‌గా వ్యవహరిస్తారు

బాలుర జట్టు: టీ. జీ.జయంత్, ఎస్.సలీం, డి.రాహుల్, యశ్వంత్, ఎం.కళ్యాణ్, యు. మధు, కే.రాకేష్, కే.కార్తిక్, ఎస్‌కే రహీమాన్, బి.రవితేజ, మేనేజర్, రాహుల్ కోచ్‌గా వ్యవహరిస్తారు.

తైక్వాండో పోస్టర్ ఆవిష్కరణ

మౌర్యఇన్ ఆఫీస్‌లో యువపారి శ్రామిక వేత్త టీజీ భరత్ తైక్వాండో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తైక్వాండో మార్షల్స్ మంచి సాధనతో రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్‌లు సతీష్, తిమ్మారెడ్డి, రవి, వెంకట్, వీరేష్‌రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జంపాల శివయ్య కన్నుమూత

కర్నూలు (కల్చరల్): జిల్లా కేంద్రంలో నాటక రంగానికి చేయూత నిచ్చిన లలిత కళా సమితి స్థాపనలో ముఖ్య భూమిక పోషించిన కళా సంస్థ ఆర్గనైజర్, మాజీ కౌన్సిలర్ జంపాల శివయ్య (80) గురువారం సాయంత్రం కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభారంతో అనారోగ్యంగా ఉన్న శివయ్య బుధవారపేటలోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. లలిత కళా సమితి సంస్థను కర్నూలులో 1970లో స్థాపించిన వారిలో శివయ్య కూడా ఒకరు.

శివయ్య మృతిపట్ల టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, ప్రధాన కార్యదర్శి మహ్మద్ మియా, టీడీపీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు పి. హనుమంతరాయ చౌదరితోపాటు పలువురు రంగస్థల కళాకారులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

పండ్లు, బిస్కెట్లు పంపిణీ

కర్నూలు(న్యూసిటీ): జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమిశెట్టినగర్‌లోని


పండ్లు పంపిణీ చేస్తున్న జడ్జి శివకుమార్

మరియాద్ చారిటబుల్ ట్రస్టులోని మానసిక వికలాంగులకు గురువారం ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి ఆర్.శివకుమార్ పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మానసిక వికలాంగులను ఆదుకోవాలని సూచించారు. న్యాయసేవాధికార సంస్థ ద్వారా మానసిక వికలాంగులక మతిస్థిమితం లేని వారికి ఉచితంగా న్యాయసహాయం అందిస్తామని ఆయన తెలిపారు. వార్షిక ఆదాయం రూ. లక్షలోపు ఉన్నవారికి, ఎస్సీ, ఎస్టీలకు, మహిళలకు కూడా ఉచితంగా న్యాయసహాయం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో లోక్అదాలత్ సభ్యులు పి.శివసుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి క్షమాపణ చెప్పాలి

● ఎస్సీ, ఎస్టీ లాయర్స్ ఫోరం

కల్లూరు: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్రమంత్రి ఆదినారాయణరెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ లాయర్స్ ఫోరం అధ్యక్షుడు న్యాయవాది వై. జయరాజు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు దళితులను అవమానకరంగా మాట్లాడడం అగ్రకుల నేతలకు అలవాటుగా మారిందని విమర్శించారు. గడిచిన మూడు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు.

బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో జాతిని రక్షించేందుకు కలిసి రాకపోవడం శోచనీయమన్నారు. మంత్రి పదవి నుంచి ఆదినారాయణరెడ్డిని భర్తరఫ్ చేయాలని ఫోరం ప్రధాన కార్యదర్శులు మాదన్న, సుబ్బయ్య, దస్తగిరి, రామక్రిష్ణ, నాగప్ప, రవిరాజు డిమాండ్ చేశారు.

నేటి నుంచి వరుణయాగం


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కర్నూలు(సీ.క్యాంప్): ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం సమాఖ్య బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మూడు రోజులపాటు వరుణయాగం నిర్వహిస్తున్నట్లు సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి హెచ్‌కే మనోహర్‌రావు తెలిపారు. గురువారం స్థానిక సంకల్‌భాగ్ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే వరుణయాగం తుంగభద్రనది తీరాన వెలిసిన సంకల్‌భాగ్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తామన్నారు. మూడు రోజులు యాగాలు పూర్ణాహుతి చివరి రోజున స్వామి కల్యాణం జరిపిస్తామని తెలిపారు. 21 మంది వేద పండితులచే నిర్వహించే వరుణయాగంలో హిందూ, ముస్లిం, క్రైస్తవులు కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఈ యాగంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ యాగం బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు సంఘం నాయకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. సమావేశంలో సంఘం నాయకులు దుర్గాప్రసాద్, రాజశేఖర్, పరశురాం, ఆనందరావు పాల్గొన్నారు.

ఆ మంత్రిని శిక్షించాలి: దండోరా


మాట్లాడుతున్న అనంతరత్నం మాదిగ

కర్నూలు(సీ.క్యాంప్): రాష్ట్రమంత్రి హోదాలో ఉండి దళితులను అవమానకరంగా, చులకనగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని కఠినంగా శిక్షించాలని రాయలసీమ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు అనంతరత్నం మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని డ్రైవర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దండోరా ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దళితులపై దాడులు అధికమయ్యాయన్నారు. చట్టం ప్రకారమే దళితులకు భూములను పంపిణీ చేసే ప్రభుత్వాలు ఒకవైపు, మరోవైపు దళితుల భూములను కబ్జా చేసే ప్రజాప్రతినిధులు దళితులను హీనంగా మాట్లాడడం తగదన్నారు. ఎంతమంది ఎస్సీ, ఎస్టీలు ఉన్నత చదువులు చదివి దేశానికి సేవలు చేశారన్నారు. అధికార దాహంతో దళితుల పట్ల అనుచితంగా మాట్లాడితే ఎన్నికల్లో దళితుల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. సమావేశంలో దండోరా నాయకులు హేమంత్, నరేంద్ర, మల్లి, సుంకన్న పాల్గొన్నారు.



సేవ.. తీపిగుర్తు కావాలి

● సిల్వర్ జూబ్లీ కాలేజీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో ఐజీ ఇక్బాల్, ఆర్‌యూ వీసీ నరసింహులు

కర్నూలు(ఎడ్యుకేషన్): ప్రతి విద్యార్థి చదువుతో పాటు సేవా భావంను అలవర్చుకోవాలని, విద్యార్థి దశలో చేసిన సేవలు జీవితంలో తీపి గుర్తులుగా మిగలాలని రాయలసీమ ఐజీ ఇక్బాల్, ఆర్‌యూ వీసీ నరసింహులు సూచించారు. సేవా కార్యక్రమాలు మానసిక పరివర్తన, పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని కలిగిస్తాయని వారు అన్నారు. సిల్వర్‌జూబ్లీ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్-1, 2, 3



సమావేశంలో మాట్లాడుతున్న ఐజీ ఇక్బాల్

ఆధ్వర్యంలో కర్నూలు మండలంలోని మిలటరీ కాలనీలో స్పెషల్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ నరసింహులు మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థలో ఉండేలా చూడాలని అన్నారు. విద్యార్థులు గ్రామాల్లో పర్యటించి అక్కడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లాలని ఎన్‌సీసీ ఆఫీసర్ నాగరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డాక్టర్ లలితకుమారి, వీఆర్‌వో విజయారెడ్డి, వీఆర్‌వో పుల్లంరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలనాయుడు, గ్రామస్తులు 100 మంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మాటలకన్నా చేతలు మిన్న: ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కాస్త సమయాన్ని సమాజసేవకోసం వినియోగించాలని ఐజీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. దిన్నెదేవరపాడులో జరిగిన సిల్వర్ జూబ్లీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బాధ్యతాయుతమైన పౌరుడిగా, అధికారిగా ఎదగాల్సిన అవసరాన్ని విద్యార్థులకు ఆయన వివరించారు. మనల్ని మనం చూసుకోవటం కాకుండా ఎదుటివారి బాగు చూడటం చాలా ముఖ్యమని



సిల్వర్ జూబ్లీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో అధ్యాపకులు, ఆర్‌యూ వీసీ తదితరులు



మొక్కలు నాటుతున్న వలంటీర్లు

అన్నారు. అందుకు త్యాగం, సేవాభావం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మోహన్‌నాయక్, డాక్టర్ పార్వతీ, దేవి, డాక్టర్ జగన్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ బాలకృష్ణయ్యశెట్టి, గ్రామ సర్పంచ్ నాగన్న, గ్రామస్థులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యం ఫొటోగ్రాఫర్ల బాధ్యత: కలెక్టర్

● కలెక్టరేట్‌లో ఛాయచిత్ర ప్రదర్శన
● రేపు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

కర్నూలు(న్యూసిటీ): వాస్తవ పరిస్థితులను ఫొటోలుగా తీసి సమాజంలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ఫొటోగ్రాఫర్లపై ఉందని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. ఈ నెల 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాయాచిత్ర ప్రదర్శనను కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దినపత్రికల్లోని వార్తాంశాలకన్నా ఫొటోలకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. ఈ తరుణంలో సమాజంలోని వాస్తవ పరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా ఫొటోలు తీయాలని సూచించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మూడురోజులు పాటు నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్‌ను ప్రజలందరూ తిలకించాలని ఆయన కోరారు. కలెక్టర్ వెంట ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, కలెక్టరేట్ ఏవో, కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచారాధికారి శివహరినాయక్ తదితరులు ఉన్నారు.



ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

క్విజ్‌లో జీ పుల్లయ్య విద్యార్థుల ప్రతిభ

కర్నూలు(ఎడ్యుకేషన్): జాతీయ స్థాయిలో జరిగిన మాస్టర్ ఆరేటర్ ఛాంపియన్ షిప్‌లో జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచారు. బీటెక్ కంప్యూటర్స్ సైన్స్ తృతీయ సంవత్సరం విద్యార్థి ఫుర్ఖాన్ అహ్మద్ క్విజ్ పోటీలో విజేతగా నిలిచి ప్రథమ బహుమతి అందుకున్నాడు. వక్తృత్వ పోటీలలో బీటెక్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎస్.సుమ ద్వితీయ బహుమతి సాధించింది. సుమకు ఆపిల్ ఐ పాడ్‌ను నిర్వహకులు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలను కళాశాల ఛైర్మన్ జీవీఎం మోహన్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, డీన్ ప్రేమ్‌కుమార్ అభినందించారు.



విజేతలతో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తదితరులు

జీవనం దుర్భరం



మట్టి రోడ్డు పక్కన పారుతున్న మురుగునీరు

కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని 33వ వార్డు నరసింహారెడ్డి నగర్, గీతా నగర్, గురుబ్రహ్మ నగర్‌లో సమస్యలు తిష్ట వేశాయి. కాలనీలు ఏర్పడి 23 సంవత్సరాలు అవుతున్నా ప్రధాన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యం లేదు. కల్లూరు అర్బన్ కాలనీల్లో ఎక్కువ శాతం మట్టిరోడ్లు ఉన్నాయి. వాహనాల రాకపోకలతో గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిస్తే బురదమయం అవుతున్నాయి. డ్రైనేజీ కాలువలు లేక మురుగునీరు పేరుకుపోతోంది. శివారు కాలనీల అభివృద్ధి పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. పన్నుల వసూళ్లపై చూపే శ్రద్ధ సమస్యల పరిష్కారంపై చూపడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. **- కల్లూరు**

పారిశుధ్యం అధ్వాన్నం..



కాలనీలలో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైంది. ఇంటింటి చెత్త సేకరణ అమలు కావడం లేదు. చెత్తకుండీలు లేకపోవడంతో కాలనీవాసులు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తున్నారు.

- రమణమ్మ, స్థానికురాలు

రోడ్లు వేయండి ..



సంవత్సరాల తరబడి మట్టిరోడ్లపైనే తిరుగుతున్నాం. ప్రయాణం దారుణంగా ఉంది. అవసరం లేని చోట సీసీ రోడ్లు వేస్తున్నారు. నివాసప్రాంతాల్లో రోడ్లు వేయడం లేదు. రాత్రి వేళల్లో దొంగతనాలు ఎక్కువయ్యాయి. అధికారులకు మా బాధలు కనపడవు. ఇప్పటికైనా స్పందించి సీసీ రోడ్లు వేయాలి.

- రాముడు

పందులు, దోమల బెడద..



మురుగు నీటికాల్వలు చాలాచోట్ల ఏర్పాటు కాలేదు. మట్టి రోడ్లపై ఎక్కడికక్కడ నిలబడుతున్నాయి. దీంతో పందులు సంచారం ఎక్కువైంది. దీనికి తోడు దోమల బెడద ఎక్కువాగా ఉంది. ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో కంపచెట్లు పెరిగాయి. వర్షాలు పడితే పాములు ఇళ్లలోకి వస్తున్నాయి.

- నాగేశ్వరమ్మ, స్థానికురాలు



కాలనీలో కంపచెట్లు.. చెత్త కుప్పలు



వన్ బీ పత్రాలను రైతులకు అందిస్తున్న తహసీల్దారు

'భూమి సమస్యలు పరిష్కరిస్తాం'

కల్లూరు: మీ ఇంటికి మీ భూమిలో వచ్చిన సమస్యలను వందశాతం పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని తహసీల్దార్ వై.నరేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. లక్ష్మీపురంలో పరిష్కరించిన అర్జీల వివరాలను గురువారం రైతులకు తెలిపారు. సవరించిన వన్ బీ కాపీలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సత్యదీప్, వీఆర్వో శ్రీనివాసరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గులాబీ పురుగుతో జాగ్రత్త: ఏవో

కల్లూరు: రైతులు గులాబీ రంగు పురుగుతో అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్ సూచించారు. ఉల్లిందకొండ గ్రామంలో గులాబీ పురుగుపై రైతులకు గురువారం అవగాహన కల్పించారు. రైతు క్రిష్ణ పొలాన్ని సందర్శించారు. గులాబీ పురుగు నివారణ పద్ధతులను రైతులకు వివరించారు. అనంతరం గోడ పత్రిక విడుదల చేశారు. రైతులకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓలు వేణు, ప్రియ, మోహన్‌రెడ్డి, ఎంపీఈఓ యూసుఫ్ పాల్గొన్నారు

ఉపాధి కూలీలు జాబ్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి: ఏపీవో

సి.బెళగల్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు జాబ్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని ఏపీవో కేజీ నాయక్ తెలిపారు. దరఖాస్తుకు వ్యక్తిగత బ్యాంకు ఖాతా, ఆధార్ నెంబరు తప్పనిసరిగా జత చేయాలని కోరారు. వందరోజులు పనిదినాలు ముగిసిన కూలీలు కూడా నూతనంగా జాబ్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ లబ్ధిదారులు బ్యాంకులో ఆధార్ లింక్ కాకపోవడంతో వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ లబ్ధిదారులు తక్షణమే ఫీల్డ్ అసిస్టెంట్లకు బ్యాంకు ఖాతాకు ఆధార్ నెంబరు లింక్ చేసుకొని అందజేయాలని కోరారు.

బస్సు ప్రయాణం సురక్షితం

కర్నూలు డిపో-1 మేనేజర్ అజ్మతుల్లా


ఏటీబీ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న డీఎం

ఓర్వకల్లు: ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలంటే ఆర్టీసీ బస్సు ప్రయాణమే సురక్షితమని కర్నూలు -1 డిపో మేనేజర్ అజ్మతుల్లా అన్నారు. గురువారం ఓర్వకల్లు ఆర్టీసీ బస్టాండ్‌లో వనిత ఫ్యామిలీ కార్డు ప్రాధాన్యత పక్షోత్సవాల సందర్భంగా ప్రయాణికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓర్వకల్లులో ఏపీబీ ఏజెంటుగా వెంకటేశ్వర్లును నియమించినట్లు ఆయన తెలిపారు. ఏజెంట్‌కు మంజూరు పత్రాన్ని అందజేశారు. ప్రయాణికులు తిరుపతి, విజయవాడ, బెంగళూరు, హైదరాబాద్, మద్రాసు, విశాఖపట్నం తదితర సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఎక్స్‌ప్రెస్ ఏసీ, నాన్‌ఏసీ సర్వీసుల్లో ప్రయాణించేందుకు ఓర్వకల్లులోనే ఏజెంట్ వద్ద టికెట్ బుకింగ్ చేసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. ఏజెంట్‌ను 9866024205 నెంబరులో సంప్రదించవచ్చని తెలిపారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రయాణికులు ఆధార్‌కార్డు, ప్రయాణికుల పేరు ఇవ్వాలన్నారు. అలాగే 40 కిలో మీటర్లలోపు ప్రయాణికులకు లింక్ టికెట్ వసతి కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా ప్రయాణికులు ఆటోల్లో ప్రయాణించకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మద్దిలేటి, కంట్రోలర్ జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ పెద్దయ్య, ప్రయాణికులు పాల్గొన్నారు.

'అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా వ్యవహరించండి'



అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

కోడుమూరు(రూరల్): అగ్ని ప్రమాదాల పట్ల ఆందోళన చెందకుండా అప్రమత్తంగా వ్యవహరించి నష్టం జరగకుండా చూసుకోవాలని అగ్నిమాపక అధికారి బసివిరెడ్డి తెలిపారు. ఠాగూర్ బీఈడీ కళాశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అగ్ని ప్రమాదమైనా ఆందోళన, భయం చెందకుండా ఆలోచనా, అప్రమత్తతతో నివారించుకోవచ్చని పేర్కొన్నారు. పలు జాగ్రత్తలు సూచించారు. గ్యాస్, విద్యుత్, సాధారణ అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో సిబ్బంది చంద్రబాబునాయుడు, వెంకటేశ్‌నాయక్, తిమ్మోజీ, కళాశాల కరస్పాండెంట్ రాజేశ్వరి పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం


విగ్రహ పతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ నిర్మాణ దాత రాజ్‌కుమార్

గూడూరు: కె.నాగలాపురం సుంకులాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం ఆలయ నిర్మాణదాత రాజ్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్ ఆధ్వర్యంలో సకల దేవతా హోమాలు, శ్రీ నైవేద్య సుంకులాపరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, నాగదేవత ప్రతిష్ఠ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా ఆలయంలో హోమాలు, వర్షం కోసం వరుణ యాగాలు, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎండోమెంట్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి: ఎంపీడీవో


లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఎంపీడీవో

కోడుమూరు(రూరల్): ప్రతి ఇంటి యజమాని వ్యక్తిగత మరుగుదొడ్డి కలిగి ఉండాలని ఎంపీడీవో ఆదయ్య పేర్కొన్నారు. మండలంలోని వర్కూరులో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ దశలో ఉన్న లబ్ధిదారులతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కింద నిర్మించుకున్న వాటికి బిల్లులు వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు. ఇకపై నిర్మాణాలు చేపట్టే వాటికి నిధులు స్వచ్ఛభారత్ కింద మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. నిధుల సమస్య కూడా ఉండదని, లబ్ధిదారులు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ మేటీ కోటయ్య ఉన్నారు.

ఇరుకు రోడ్లతో ఇబ్బందులు

ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కరువు ● పట్టించుకోని అధికారులు


రద్దీగా ఉన్న పాతబస్టాండ్ ప్రాంతం

గూడూరు: గూడూరు పట్టణంలో ఇరుకు రోడ్లతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. పట్టణంలోని సంజీవయ్యనగర్ చెరువుదగ్గర 1996లో అప్పటి ప్రభుత్వం రూ. 20 లక్షలతో బస్‌స్టాండ్‌ను నిర్మించింది. అయితే ఆ బస్టాండ్ నిర్మాణం నాశిరకంగా ఉండడంతో ఆదరణ లేక శిథిలావస్థకు చేరుకుంది. దీంతో పాతబస్టాండ్ ప్రాంతంలోనే బస్సుల రాకపోకలు సాగిస్తున్నారు. మండల కేంద్రంగా ఉన్న గూడూరు నగర పంచాయతీగా ఏర్పడి దినదినాభివృద్ధి చెందుతోంది. నిత్యం వివిధ పనుల నిమిత్తం ఇక్కడికి మండల ప్రజలే కాక చుట్టుపక్కల మండలాలైన సి.బెళగల్, కోడుమూరు, కల్లూరు, కర్నూలు రూరల్ మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు కూడా వస్తుంటారు. పాతబస్టాండ్‌లో జన సంచారం ఎక్కువగా ఉండటంతో అటు ప్రయాణికులు, ఇటు వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. సాయంత్రం వేళల్లో ప్రయాణికులతో పాతబస్టాండ్ ప్రాంతంలో కిటకిటలాడుతోంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి కొత్తబస్టాండ్‌ను అభివృద్ధి చేయడంతో పాటు రోడ్డు విస్తరణ పనులను చేపట్టి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

బస్సుల కోసం వేచిఉండక తప్పదు:
మల్లికార్జున, సామాజిక కార్యకర్త



బస్సు సర్వీసుల కోసం ప్రతిరోజూ వేచి ఉండక తప్పదు. రహదారి బాగుచేసినప్పటికీ బస్సు సర్వీసులు మాత్రం అంతంత మాత్రంగానే తిరుగుతున్నాయి. ముఖ్యంగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఈ మార్గంలో ఏర్పాటు చేయాల్సి ఉంది. అప్పుడే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పుతాయి.

కొత్తబస్టాండ్‌ను అభివృద్ధి చేయాలి:
చరణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



ప్రయాణికుల సౌకర్యార్థం గూడూరు పట్టణంలోని కొత్తబస్టాండ్‌ను తీర్చిదిద్దాలి. అలాగే రోజు రోజుకూ ప్రయాణికులు, వాహనాల సంఖ్య పెరుగుతుండటంతో బస్టాండ్ ప్రాంతంలో కనీస సౌకర్యాలు కల్పించాలి. ముఖ్యంగా మరుగుదొడ్లు, మూత్రశాలల ఏర్పాటు చేయాల్సి ఉంది.

అనారోగ్యంతో బీజేపీ నాయకుడు వేణుగోపాల్‌రెడ్డి మృతి


వేణుగోపాల్‌రెడ్డి (ఫైల్)

ఓర్వకల్లు: మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు వేణుగోపాల్‌రెడ్డి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే బీజేపీ రాష్ట్ర నాయకులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, జిల్లా బీజేపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, నాయకులు పాలకొలను వేణుగోపాల్‌రెడ్డి, చదువుల సుధాకర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి అంత్యక్రియలు ఉయ్యాలవాడలో జరిగాయి.

'సాంప్రదాయాన్ని కాపాడుదాం'

కోడుమూరు(రూరల్): భారతీయ హిందూ సాంప్రదాయం సనాతనమైనదని, దానిని కాపాడేందుకు ప్రతి ఒక్క హిందూ నడుం కట్టాలని భారతీయ యోజనా ప్రముఖ్ సపన్ కుమార్ ముఖర్జీ అన్నారు. పట్టణంలోని తుమ్మిళ్ల వెంకటరామిరెడ్డి గుడిలో ఒకరోజు జనహిత కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సపన్‌కుమార్‌ముఖర్జీ మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం ప్రతి గ్రామంలో వారానికి ఒకసారి సత్సంగం ఏర్పాటు, భజనలు కొనసాగించడం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జనహిత ప్రముఖ్ రాఘవేందర్, రుషేంద్రబాబు, సుంకన్న, సిద్దన్న,సుధాకర్, మల్లయ్య, మల్లికార్జున పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన సీపీఐ బృందం


పంటలు పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

కోడుమూరు(రూరల్): తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో పంటలను దున్నేసిన పొలాల ను ప్రత్యేకంగా పరిశీలించేందుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో ఆ పార్టీ బృందం గురువారం మండలంలో పర్యటించింది. పట్టణానికి చెందిన రైతు కౌలుట్ల తన పొద్దుతిరుగుడు పంటను వర్షాభావ పరిస్థితుల్లో దున్నేశారు. అలాగే 80 రోజులు దాటినా ఏమాత్రం ఎదుగుదల లేని బావమ్మకు చెందిన పత్తి పొలాన్ని ప్రోగ్రాం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో ఇంత వరకు సరైన వర్షపాతం నమోదు కాకపోవడంతో వేసిన పంటలు తొలగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్యవర్గం సభ్యులు జగన్నాథం, తాలూకా కార్యదర్శి కృష్ణ, మండల కార్యదర్శి మాధవస్వామి, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: కమిషనర్


పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ నయూమ్ అహమ్మద్

గూడూరు: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా గుర్తించాలని కమిషనర్ నయూమ్ అహమ్మద్ అన్నారు. గురువారం గూడూరు నగర పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాలనీల్లో చెత్తకుండీల దగ్గర వేసిన వ్యర్థ పదార్థాలను ట్రాక్టర్ల ద్వారా తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇందుకోసం అవగాహన సదస్సులను నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌పీరా, వెంకటేశ్వర్లు, నగర పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

'వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

మంత్రాలయం: మండల ప్రజలందరూ తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎంపీడీవో మధుసుధన్‌రెడ్డి సూచించారు. గురువారం రచ్చుమర్రి గ్రామంలో పర్యటించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని వినియోగించాలని తెలిపారు. మరుగుదొడ్ల బిల్లులు కూడా త్వరితగతంగా చెల్లిస్తామన్నారు. ఎవరైనా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలనుకుంటే వెంటనే మంజూరు చేస్తామన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీరాములు, కార్యదర్శి హరికృష్ణ పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే..

- అధ్వానంగా గ్రామీణ రహదారులు
- కౌతాళం మండలంలో నేటికీ మట్టిరోడ్లే గతి..

హైటెక్ యుగంలోనూ గ్రామీణ ప్రాంతాలకు సరైన రోడ్డు సౌకర్యం లేదు. కౌతాళం మండలంలో నేటికీ మట్టి రోడ్లే గతి.. చినుకు పడితే చాలు బురదమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


కౌతాళం - హాల్వి రహదారి దుస్థితి

కౌతాళం: మండలంలోని గ్రామీణ రహదారులు ఆధ్వానంగా ఉన్నాయి. కొద్దిపాటి వర్షం వస్తేనే బురదమయంగా మారి వాహన చోదకులు, పాదచారులను ఇబ్బందులకు గురవున్నారు. ప్రధానంగా కౌతాళం-హాల్వి, బదినెమాల్-ఆదోని రహదారులు చిన్నపాటి వర్షానికే అధ్వానంగా మారుతున్నాయి. పలుచోట్ల గుంతలు పడటంతో చీకటి పడితే ఈ రోడ్డుపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. కుప్పగల్ క్రాస్ నుంచి కౌతాళం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 12కోట్ల నిధులు మంజూరు కాగా కౌతాళం - హాల్వి ప్రధాన రహదారిలో వంక వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి గతంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అయితే నేటి వరకూ నిధులు మంజూరు కాలేదు. ఈ రహదారి నుంచే కర్ణాటక బస్సులు ఉరుకుందకు చేరుకోవాల్సి ఉంది. అదేవిధంగా కౌతాళం నుంచి బదినెహాల్ మీదుగా ఆదోనికి వెళ్లే రోడ్డు సైతం పలుచోట్ల కోతలకు గురై గుంతలు పడింది. అయితే ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చినా వారు స్పందంటం లేదని గ్రామస్థులు, వాహనచోదకులు ఆరోపిస్తున్నారు.

వల్లూరుకు నేటికీ మట్టిరోడ్డే గతి..

మరో వైపు హాల్వి నుంచి వల్లూరు గ్రామానికి నేటికి మట్టిరోడ్డే గతి అయింది. ఇటీవలే ఈ రహదారిని పంచాయతీ రాజ్ నుంచి ఆర్అండ్‌బీ శాఖకు అధికారులు మార్పు చేశారు. శాఖ మారిన రాత మారలేదు. రహదారి నిర్మాణానికి మాత్రం నిధులు మంజూరు కాలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిదులు, అధికారులు స్పందించి రహదారి వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రహదారులను బాగు చేయాలి



మండలంలో గ్రామీణ రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ప్రభుత్వం స్పందించి రహదారుల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలి. స్థానిక సర్కిల్ నుంచి వంక వరకు సీసీ రోడ్డును నిర్మించాలి. **- రాజాబాబు, కౌతాళం**

లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోండి: ఏడీఏ


తిమ్మాపురంలో పొలాలను పరిశీలిస్తున్న ఏడీఏ జమ్మన్న

మంత్రాలయం: పత్తి ఎదిగే దశలో వచ్చే గులాబీ రంగు పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏడీఏ జమ్మన్న రైతులకు సూచించారు. గురువారం బసాపురం, రాంపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంతో పాటు తిమ్మాపురం గ్రామంలో కూడా పత్తి పంటకు సోకిన గులాబీ పురుగు సోకిన మొక్కలను పరిశీలించారు. గులాబీ రంగు నివారణ కోసం లింగాకర్షణ బుట్టలను ఎకరాకు 20 చొప్పున ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిప్సమ్, బోరాన్, జింకు, మేగ్నీషియం లోపాలు ఉంటే భూ పరీక్ష పత్రాలను చూపిస్తే మిశ్రమాన్ని ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

పెద్దకడుబూరులో..

పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగు నివారణకై రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏవో హేమలత సూచించారు. గురువారం మండల పరిధిలోని గవిగట్టు గ్రామంలో పత్తి పంటపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పురుగు నివారణకు ఎకరా పత్తి పొలంలో 4 నుంచి 6 లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పొలంలో ఉన్న గడ్డి పూలను గమనించి రైతులు తొలగించుకోవాలన్నారు. ముందుగా రైతులు ఈ పురుగు నివారణకు ఎకరాకు 5మి.లీ వేపనూనెను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. సర్పంచ్ లలితమ్మ, ఎంపీ ఈవో మధుసుధన్‌గౌడు, నాగరాజు, లక్ష్మీరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కోసిగి రూరల్‌లో..

పత్తి పంటను గులాబీ రంగు పురుగు నుండి కాపాడుకోటానికి లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని ఏవో గోపాల్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని కడదొడ్డి, కందుకూరు గ్రామాల్లోని రైతుల పొలాల్లో అవగాహన కల్పించారు. పొలంలో లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవడం గులాబీ రంగు పురుగు నుంచి పంటను కాపాడుకోవచ్చునన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం


తహసీల్దార్‌ను సత్కరిస్తున్న సిబ్బంది

కౌతాళం: తహసీల్దార్ షేక్షావలి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. దీంతో గురువారం కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది శాలువ, పూలమాలలతో సత్కరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఉద్యోగులంతా తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. డీటీ మల్లికార్జున, ఆర్ఐ భీమేష్, బాపురం వీరయ్యశెట్టి, వీఆర్వో పాల్గొన్నారు.

'పులికనుమను పూర్తి చేయడంలో విఫలం'

కోసిగి: పులికనుమ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బీజీ మాదన్న అన్నారు. గురువారం పులికనుమ ప్రాజెక్టును పరిశీలించి త్వరితగతినా పూర్తి చేయాలని నిరసన తెలిపారు. రూ. 268కోట్ల వ్యయంతో ప్రభుత్వం నిర్మించినా కోసిగి మండల రైతులకు తాగు, సాగునీరు అందించకపోడం విచాకరమన్నారు.

రమనీయం.. ప్రహ్లాదరాయల రథోత్సవం..

మంత్రాలయం : రాఘవేంద్రస్వామి మఠంలో గురువారం ప్రహ్లాదరాయల రథోత్సవం రమణీయంగా సాగింది. ఉదయం నుంచి స్వామి వారి నిజ బృందావనానికి పూజలు నిర్వహించి స్వర్ణ కవచాలు, పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో విశేషంగా ఆలంకరించారు. కనకాభిషేకం, పాదపూజ వంటి పూజలు నిర్వహించారు. సంస్థాన పూజల్లో భాగంగా పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. రాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రహ్లాదరాయులను విశేషంగా ఆలంకరించి స్వర్ణ, రజిత, గజ, చెక్క రథోత్సవాలపై అధిష్ఠించి ఆశేష భక్తుల నడుమ ఊరేగించారు.



స్వర్ణ పల్లకీపై ఊరేగిస్తున్న దృశ్యం.. ప్రసాదం కోసం బారులు తీరిన భక్తులు

మంత్రాయలంలో పోటెత్తిన భక్తజనం..

రాఘవేంద్రస్వామి దర్శనార్థం ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తాదులు తరలివచ్చారు. ముందుగా తుంగభద్ర నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం గ్రామ దేవత మంచాలమ్మ దేవిని, రాఘవేంద్ర స్వామి మూల బృందావన దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్‌లో నిలిచి ఉన్నారు. రాత్రి జరిగిన ప్రహ్లాదరా యల రథోత్సవంలో భక్తుల రద్దీ పెరగడంతో ప్రాకారం కిటకిటలాడింది. భక్తులకు పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థులు ఫల, పుష్ప, మంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

ఆర్డీటీ ఆధ్వర్యంలో బడి ఏర్పాటు


కుంతనహాల్‌లో ఏర్పాటు చేసిన సంఘం బడిలో విద్యార్థులు

కౌతాళం: మండలంలోని కుంతనహాల్ గ్రామంలో ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంఘం బడిని గురువారం కోసిగి ఏరియా కో ఆర్డినేటర్ భాస్కర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరూ చదువుకోవాలన్న లక్ష్యంతోనే వెనుకబడిన కౌతాళంలో పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. సంపూర్ణ అక్షరాస్యతకు ఆర్డీటీ కృషి చేస్తుందన్నారు. సంస్థ సభ్యులు శివ, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఉరుకుందలో వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్


దర్శనానికి వస్తున్న వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బీటీ నాయుడు

కౌతాళం: ఉరుకుందలో ఈరన్నను గురువారం రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బీటీ నాయుడు దర్శించుకొని పూజలు చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. బీటీ నాయుడు పూజలు చేశారు. అనంతరం ఆయన్ను శాలువ, పూలమాలలతో సత్కరించి స్వామి ప్రసాదం అందించార ఈవో మల్లికార్జున ప్రసాద్, పర్యవేక్షకుడు మల్లికార్జున పాల్గొన్నారు.

'గ్రామాల్లో అలజడి సృష్టిస్తే కేసులు'



ఎస్ఐ శ్రీనివాస నాయక్

మంత్రాలయం: మండలంలోని గ్రామాల్లో ఎవరైనా అలజడి సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రీనివాస నాయక్ హెచ్చరించారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ బూదూరు, సూగూరు, కల్లుదేవకుంట, తిమ్మాపురం గ్రామాల్లో 30మంది పైన బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా గ్రామాల్లో మద్యం సేవించి ఘర్షణలకు పాల్పాడితే చర్యలు తప్పని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో మెలగాలని సూచించారు.

'తాగునీటి కష్టాలను తీర్చండి సారూ'


ఊరి బయట ఉన్న నీటి పంపు నీటిని తెచ్చుకుంటున్న మహిళలు

కోసిగి రూరల్: జుమ్మాలదిన్నె గ్రామం ఎస్సీ కాలనీలో వంద కుటుంబాలు ఉన్నాయి. అయితే తాగునీటి సరఫరా లేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 15 రోజుల నుంచి నీటి సరఫరా లేకపోవటంతో దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. కాలనీలో బోరు పనిచేయటం లేదు, మరమ్మతులు చేయించాల్సిన అధికారులు పట్టించుకోవటంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గతంలో బోరు మరమ్మతులకు గురైతే ప్రతి ఇంటి నుంచి రూ.50 ఖర్చుచేసి మరమ్మతు చేయించామని, తిరిగి చెడిపోయిందని తెలిపారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

'వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి'

నందికొట్కూరురూరల్: సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ నాయకులు నవీన్ కుమార్, రాంబాబు డిమాండ్ చేశారు. హాస్టళ్లలో మరుగుదొడ్లు, మూత్రశాలలు శుభ్రం చేయకపోవడంతో దుర్గంధంగా తయారయ్యాయని అన్నారు. విద్యార్థులు వాటిని ఉపయోగించకుండా ఆరు బయటనే స్నానాలు చేయాల్సి వస్తోందని తెలిపారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, మెనూ ప్రకారం ఆహారం అందించాలని కోరారు. వసతి గృహం అధికారులు కూడా అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు.

స్వామిరెడ్డి ఆశయాలను కొనసాగించాలి'



స్వామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

నందికొట్కూరు రూరల్: స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్టు నాయకుడు యాల్లూరి స్వామిరెడ్డి ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ తాలుకా కార్యదర్శి రఘు రామ్మూర్తి కోరారు. ఏఐటీయూసీ కార్యాల యంలో గురువారం స్వామిరెడ్డి 36వ వర్ధంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారని, తుదిశ్వాస వరకు ప్రజల పక్షాన పోరాటాలను నిర్వహించారన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పనిచేసి గ్రంథాలయ అభివృద్ధికి ఎంతో కృషిచేశార న్నారు. భూములు లేని నిరుపేదలకు భూపంపిణీ చేసిన ఘనత స్వామిరెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీష్ బాబు, శ్రీనివాసులు, నరేష్ నవీణ్, వెంకటేశ్వర్లు, నాగస్వాములు పాల్గొన్నారు.

నంద్యాలలో మాండ్ర ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న మాండ్ర శివానందరెడ్డి

జూపాడుబంగ్లా: నంద్యాల ఉప ఎన్నిక ల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు కోసం నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని 14, 15వ వార్డుల్లో ఇంటింటికి తిరిగి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సీఎం చంద్రబాబునాయుడు రెండు వార్డులను మాండ్ర శివానందరెడ్డి అప్పగించారు. శివానందరెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు నియోజక వర్గంలోని ఆయా మండలాల టీడీపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి గిరీశ్వరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, ఎంపీపీ ప్రసాదరెడ్డి, పగిడ్యాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి, జూపాడుబంగ్లా మండల నాయకులు క్రిష్ణయ్యయాదవ్, జంగాల శేఖర్, ఎస్ఎండీ సలాం పాల్గొన్నారు.

నిరుపయోగంగా డిఫ్లోరిడేషన్ వాటర్ ప్లాంట్



తర్తూరులో శిథిలావస్థకు చేరిన వాటర్‌ప్లాంట్

జూపాడుబంగ్లా: మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో నిర్మించిన డిఫ్లోరిడేషన్ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా మారింది. గ్రామంలో ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉండడంతో దాదాపు 30ఏళ్ల కిందట నెదర్లాండ్ ఆర్థిక సాయంతో డిఫ్లోరిడేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. కొన్నేళ్లపాటు సక్రమంగా పనిచేసిన వాటర్‌ప్లాంట్ తర్వాత అధికారులు నిర్వహణ పట్టించుకోకపోవ డంతో మూతపడింది. దాదాపు 15ఏళ్లుగా ఈ ప్లాంట్ నిరుపయోగంగా ఉంది. డిఫ్లోరిడేషన్ ప్లాంట్‌లో నిర్మించిన ట్యాంకు, సింథటిక్ ట్యాంకులు, పరికరాలు శిథిలమవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా సాంకేతికత పెరిగి వాటర్‌ప్లాంట్‌లు ఏర్పడడంతో పాతవాటిని పట్టించుకోవడం లేదు.

చెత్త నిల్వ కేంద్రాల

నిర్మాణానికి స్థలాల కొరత



షెడ్ల నిర్మాణాలపై రెవెన్యూ అధికారులతో చర్చిస్తున్న తహసీల్దార్ కుమారస్వామి(ఫైల్)

పగిడ్యాల: గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగునకు ప్రభుత్వం చెత్త నిల్వ సేకరణ కేంద్రాల నిర్మాణానికి పూనుకుంది. అయితే స్థలాల కొరత ఉండడంతో పనులు ప్రారంభం కావడం లేదు. గ్రామాల్లో అవసరమైన స్థలాలను ఎంపిక చేసేందుకు పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులను సంప్రదించి ప్రభుత్వ స్థలాల కోసం అన్వేషణ చేయడంతోపాటు గ్రామాల్లోని దాతల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. మండల పరిధిలోని పగిడ్యాల, సంకిరేణిపల్లె, నెహ్రూనగర్, కొత్త, పాత ముచ్చుమర్రి, లక్ష్మాపురం, గణపురం గ్రామ పంచాయతీల్లో చెత్త నిల్వ కేంద్రాల నిర్మాణాలు చేపట్టేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. చెత్త నిల్వ సేకరణ కేంద్రాల వల్ల గ్రామాల్లో చెత్త చెదారాన్ని నిర్మూలించడంతోపాటు, పొడి, తడి చెత్తను వేరువేరుగా నిల్వ చేసి వాటిని రైతులు సేంద్రియ ఎరువులుగా ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయి. చెత్త నిల్వ సేకరణ కేంద్రాల నిర్మాణానికి గ్రామ పంచాయతీలో జనాభా ప్రాతిపదికన నిర్ణీత కొలతల్లో వీటి నిర్మాణం చేపట్టాల్సి ఉంది. నిర్మాణాలు చేపట్టేందుకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద గ్రామ పంచాయతీల్లో 2వేల నుంచి 5వేల వరకు జనాభా ఉంటే రూ.2.70 లక్షలు, 5వేల జనాభా నుంచి 9వేల జనాభా ఉంటే రూ.6.50లక్షలు, 9వేల పైబడి జనాభా ఉంటే రూ.9లక్షలు మంజూరు చేస్తారు. ఆయా పనులను మూడు పద్ధతుల్లో చేపట్టవచ్చని సంబంధితాధికారులు పేర్కొంటున్నారు. అయితే మండలంలో నీటిముంపు నిర్వాసిత గ్రామాలు కావడంతో ప్రభుత్వ భూమి లేకపోవడంతో ఇబ్బందిగా మారింది. అయితే ఎలాగైనా చెత్త నిల్వ సేకరణ కేంద్రాలు చేపట్టాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు ఉండడంతో మండల స్థాయి అధికారులు తలలు పట్టుకుంటున్నారు. స్థలాల ఎంపిక కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. నెహ్రూనగర్, గణపురం గ్రామాల్లో స్థలాలు ఎంపిక చేయడంతో త్వరలోనే పనులు చేపట్టే అవకాశాలు ఉన్నాయి.

ప్రారంభం కాని పనులు
తలలు పట్టుకుంటున్న అధికారులు

స్థలం కొరతతో జాప్యం



చెత్త నిల్వ కేంద్రాల ఏర్పాటుకు గ్రామాల్లో స్థలం కొరత ఉండడంతో పనుల్లో జాప్యం జరుగుతుంది. స్థలాలను ఎంపిక చేసేందుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ భూములు లేకపోవడంతో స్థల దాతల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఖాళీ స్థలాల కోసం రెవెన్యూ అధికారులను సంప్రదించి త్వరలోనే ఎంపిక చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

- చంద్రశేఖర్, ఈవోఆర్డీ

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



పట్టణంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు పట్టణంలో యాదవ సంఘం, త్రైత సిద్ధాంత ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు గురువారం ముగిశాయి. నాలుగు రోజుల పాటు శ్రీకృష్ణుడికి పూజలు, చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల ముగింపు సందర్భంగా కృష్ణుడి విగ్రహాన్ని పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

'తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు'

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నట్లు మున్సిపాలిటీ డీఈ నాగభూషణం రెడ్డి తెలిపారు. సమ్మర్‌స్టోరేజీ ట్యాంకులో నీరు అడుగంటిపోవడంతో సరఫరా నిలిపోయిందని, బోర్లలో కూడా భూగర్భ జలాలు ఇంకిపోవడంతో పట్టణంలోని అన్ని వార్డులకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో నీటి వనరులన్నింటిని వినియోగించుకొని జీఎల్ఎస్ఆర్ ట్యాంకులు, మంచినీటి పథకాల ద్వారా కొళాయిలకు నీటిని విడుదల చేస్తామని తెలిపారు. మల్యాల నీటి పథకం వద్ద ఐదు బోర్లలో నీరు అడుగంటిపోయిందని, ఉన్న మూడు బోర్ల ద్వారా పట్టణానికి నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. నీటి ఎద్దడి ఉన్న వార్డులు, కాలనీల ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామన్నారు.

పట్టణంలో పైపులైన్ నిర్మాణం కోసం రూ.43లక్షలతో కలెక్టర్‌కు నివేదిక పంపామన్నారు. నిధులు మంజూరైన వెంటనే పైపులైన్ నిర్మాణ పనులు చేపడతామన్నారు. అవసరమైన చోట కొత్త బోర్లు వేసి నీటి ఎద్దడిని నివారించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

'తాగునీటి సమస్యను పరిష్కరించండి'

పగిడ్యాల: పగిడ్యాల మజరా గ్రామమైన పాలమర్రిలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. సంకిరేణిపల్లె గ్రామం నుంచి నీరు సరఫరా అవుతుండడంతో ముందుగా పగిడ్యాలలోని కాలనీలకు నీరు అందుతుందని, తమకు కేవలం గంట మాత్రమే సరఫరా అవుతుండడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. దీంతో ఇతర కాలనీలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. నీటి సమస్య పరిష్కరించాలని సర్పంచు, అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొని తమకు నీరు అందేలా చూడాలని కోరుతున్నారు.

సినిమా గైడ్
నందికొట్కూరు

శాంతి	: లై
శివశంకర్	: నేనే రాజు.. నేనే మంత్రి
అప్సర	: ఫిదా
శ్రీరామ	: జయ జానకి నాయకా
శ్రీకృష్ణ	: నక్షత్రం

నేడు సీమ ప్రయోజనాలపై సదస్సు: బొజ్జా

నంద్యాల టౌన్: రాయలసీమకు ప్రత్యేక సాగు నీటి కమిషన్ ఏర్పాటు చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరధరామిరెడ్డి అన్నారు. నంద్యాల సుస్థిరత అభివృద్ధి దీర్ఘకాలిక ప్రయోజనాలు అనే అంశంపై అన్ని పార్టీల నాయకులతో శుక్రవారం సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 854 అడుగుల నుంచి 834 అడుగులకు తగ్గిస్తూ విడుదలైన జీవో 69ని రద్దు చేయాలని, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులను పూర్తి చేయాలని తదితర అంశాలపై ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు స్పష్టమైన విధానాన్ని వెల్లడించేందుకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధిని చూసి టీడీపీకి ఓటు వేయండి: సుజల


ఇంటింటి ప్రచారంలో సుజల

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎంపీ ఎస్‌పీవై రెడ్డి కుమార్తె, నంది గ్రూపు సంస్థల ఎండీ సజ్జల సుజల అన్నారు. ఎన్నికల ప్రచారంలో గురువారం మండలంలోని కాంతినగర్‌లో సుజల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని ఆశీర్వదించి టీడీపీకి పట్టం కట్టాలని ఆమె అభ్యర్థించారు. అభివృద్ధి నిరోధకులకు ఓటు వేస్తే 10 ఏళ్ల నంద్యాల అభివృద్ధిలో వెనక్కు పోతుందని చెప్పారు. నంద్యాలను నందనవనం చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో రైతునగరం సర్పంచ్ కొండారెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వర్షంలో సైతం

- 38వ వార్డులో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ప్రచారం
- హారతులు ఇచ్చి.. తిలకం దిద్ది.. ఘన స్వాగతం పలికిన ప్రజలు



నంద్యాల (ఎడ్యుకేషన్): వర్షాన్ని సైతం లెక్క చేయకుండా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రజలు కూడా వర్షంలో తడుస్తూనే అభ్యర్థిని ఆశీర్వదించారు. గురువారం సాయంత్రం పట్టణంలోని 38వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. వార్డు మహిళలు అభ్యర్థి భూమాకు హారతులు పట్టారు. వీర తిలకం దిద్ది ఆశీర్వదించారు. ఓ పక్క వర్షం పడుతున్నా వర్షంలోనే ప్రచారం ర్యాలీ భారీ ఎత్తున జరిగింది. వర్షంలో ప్రజలు ఉపయోగించిన పసుపు పచ్చ గొడుగులు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటు తనకు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయకుడికి సహనం ఉండాలి

వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

నంద్యాల టౌన్: ప్రజా నాయకుడికి సహనం ఉండాలని వైసీపీ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో బాలకృష్ణ నంద్యాల ప్రచారంలో కార్యకర్తపై చేయి చేసుకోవడం శోచనీయమన్నారు. ఇలాంటి చర్యల వల్ల నాయకుడు అనిపించుకోడని అన్నారు. నారా లోకేష్ కృత్రిమంగా తయారు చేసిన నాయకుడన్నారు. భూమా కుటుంబానికి బద్ధ శత్రువు అయిన గంగుల ప్రతాప్‌రెడ్డిని టీడీపీలో చేర్చుకోవడంతో చంద్రబాబు నైజం ఏమిటో అర్థమవుతోందన్నారు. రాజకీయ విలువల కోసం రాజీనామా చేసిన శిల్పా చక్రపాణిరెడ్డిని విమర్శించడం తగదన్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఓటుతో ఉరి తీయాల్సింది ఎవరిని?

కరపత్రాలు విడుదల చేసిన మంత్రులు అమర్‌నాథ్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు

నంద్యాల: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునా.. తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని లక్ష కోట్ల అక్రమ ఆస్తులు సంపాదించిన జగన్‌నా.. ఓటుతో ఉరి తీయాల్సింది ఎవరినని రాష్ట్ర మంత్రులు ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు ప్రశ్నించారు. ఓటుతో ఉరి తీయాల్సింది.. నడిరోడ్డులో కాల్చాల్సింది.. కొట్టాల్సింది ఎవరిని, చైతన్యవంతులైన నంద్యాల ప్రజలకు విజ్ఞప్తి పేరుతో పలువురు జడ్పీటీసీ సభ్యులు ముద్రించిన కరపత్రాలను మంత్రులు విడుదల చేశారు. నంద్యాల మంచికి మారుపేరని, నవనందులు వెలిసిన ఆధ్యాత్మిక క్షేత్రమని, మతసామరస్యానికి ప్రతీక అని, ఎంతో మంది స్వాతంత్ర్య సమర యోధులను అందించిన ఘనచరిత్ర నంద్యాలకు ఉందని వారు పేర్కొన్నారు. ఇంతటి ఘనచరిత్ర కలిగిన నంద్యాలను పులివెందుల లాగా మారుస్తానని జగన్ అంటుంటే చైతన్యవంతులైన నంద్యాల ప్రజలు ఒప్పుకోరని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని చెప్పులతో, చీపుర్లతో కొట్టండి, నడిరోడ్డుపై కాల్చండి, ఉరి తీయండి అంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలందరూ గమనిస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధికి ఓటు వేసి చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు నంద్యాల ప్రజలు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు మీనిగె లక్ష్మీదేవి, వాల్మీకి సరస్వతి, పద్మావతి, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, నారాయణమ్మ, రాంభీమ్ నాయుడు, బోయ చంద్రశేఖర్, లాలుస్వామి, ఎంపీపీ రామచంద్రనాయుడు, నాయకులు వలసల రామకృష్ణ, వెంకటేశ్వర్లు, బోయ రామాంజనేయులు, మీనిగె లక్ష్మయ్య పాల్గొన్నారు.

వైసీపీకి ఓటు వేసి గెలిపించండి

శిల్పా నాగినిరెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా నాగినిరెడ్డి

నంద్యాల టౌన్: వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి కోడలు శిల్పా నాగినిరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఎన్‌జీఓ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా నాగినిరెడ్డి ప్రచారం నిర్వహిస్తూ శిల్పా మోహన్‌రెడ్డి ప్రజా సేవలో భాగంగా శిల్పా సహకార్, శిల్పా సేవా సమితి ఏర్పాటు చేసి పేద ప్రజలకు అండగా ఉన్నారన్నారు. పేద ప్రజలకు అతితక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు, వడ్డీలేని రుణాలు, ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి శిల్పా మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నాడని ప్రచారం నిర్వహించారు. వైసీపీకి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రత్యేక హోదా సాధనకు కృషి చేస్తాం

కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్


ఓట్లను అభ్యర్థిస్తున్న అబ్దుల్ ఖాదర్

నంద్యాల రూరల్: రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ అన్నారు. గురువారం నంద్యాల మండల పరిధిలోని కానాల, రైతునగర్, గోస్పాడు గ్రామంలో ఉప ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నామని అధికార తెలుగుదేశం పార్టీ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరాలు అవుతున్నా రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేదని ఆరోపించారు. ఉప ఎన్నిక రావడంతోనే నంద్యాలలో అభివృద్ధి అనే నాటకానికి తెరలేపారని అన్నారు. ఈ నాటకంలో పేద, మధ్య తరగతి వర్గాలు సమిధలయ్యారన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన వైసీపీ నాయకులు అధికార దాహంతో ఏమి చేస్తున్నారో కూడా అర్థం కావడం లేదన్నారు. వీరి ఇద్దరికి తోడు కేంద్రంలో అధికారం సాగిస్తున్న బీజేపీ కలిసి ప్రజా ముసుగులో నియంత పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. పూర్తి స్థాయి అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.

శిథిల శివాలయం కూల్చివేత


శివాలయాన్ని కూల్చి వేస్తున్న ఎక్స్‌కవేటర్

గడివేముల: గడివేముల మండలంలోని బుజునూరు గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న శివాలయాన్ని గురువారం దేవాదాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమక్షంలో కూల్చివేశారు. ఈ శివాలయ పునర్నిర్మాణం కోసం సీజీ 7 నిధుల కింద 2014లో రూ.24.56 లక్షలు మంజూరు అయిందని ఆలయ నిర్వహణ అధికారి నాగాప్రసాద్ తెలిపారు. ఈ ఆలయ నిర్మాణానికి ఎంసీ అంకిరెడ్డి అండ్‌కో సంస్థ పనులు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగక్కల్యాణి, ఎస్ఐ రామాంజనేయరెడ్డి, మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం: ఎంపీ ఎస్‌పీవై రెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): టీడీపీ ప్రభుత్వంతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని నంద్యాల ఎంపీ ఎస్‌పీవై రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీ ఎస్‌పీవై రెడ్డి గురువారం పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్‌లో క్లబ్ ప్రతినిధులు, సభ్యులతో సమావేశమయ్యారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీకి మద్దతు తెలపాలని కోరారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. అభివృద్ధి నిరోధకుడైన వైసీపీ అభ్యర్థి శిల్పాకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడినోవా ఎండీ రామచంద్ర, సాయినాథ్‌రెడ్డి, టీడీపీ నాయకులు, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

'ఓటుతో రాయలసీమ పౌరుషం చూపించాలి'

నంద్యాల టౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటుతో రాయలసీమ పౌరుషం చూపించాలని రాయలసీమ పరిరక్షణ సమితి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గోస్పాడు మండలం యాళ్లూరులో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ జలదోపిడీకి గురవుతున్నదని, శ్రీశైలం రిజర్వాయర్ నీటి జలాలు దిగువ ప్రాంతానికి తీసుకుని వెళ్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: ఎస్‌ఐ

మద్దికెర: వినాయక విగ్రహాల ఏర్పాటు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్‌ఐ అబ్దుల్‌జహీర్ తెలిపారు. గురువారం విలేఖర్లతో మాట్లాడుతూ మండలంలో వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు మీసేవలో చలాన కట్టి ఆ రసీదులను పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాలని ఎస్‌ఐ అబ్బుల్ జహీర్ తెలిపారు.

'నష్టపోయిన రైతులను ఆదుకోవాలి'



వినతి పత్రం ఇస్తున్న నాయకులు

తుగ్గలి: నిత్యం కరువు కటకాలతో అల్లాడుతున్న నియోజకవర్గాన్ని శాశ్వత కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సీపీఐ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, లోక్‌సత్తా పార్టీ నాయకులు ఆనందాచారి, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రంగారెడ్డి కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రంగస్వామి, వీఆర్వో నాగేంద్రకు వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ 2017లో నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని, అలాగే పంటలు సాగు చేసిన నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేలు, సాగు చేయని రైతులకు రూ.10వేలు పరిహారం అందించాలని కోరారు. అలాగే రైతులకు విత్తనాలను ఉచితంగా అందించాలన్నారు. 60ఏళ్లు పైబడిన రైతులందరికీ ప్రతి నెల ఒక్కొక్కరికి రూ.10వేలు పెన్షన్ అందించాలని కోరారు. రైతులు వర్షాభావ పరిస్థితుల వల్ల అల్లాడుతుంటే ప్రభుత్వం కనీస సహాయక కచర్యలు కూడా చేపట్టకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో విపక్ష నాయకులు గురుదాసు, ఉమాపతి, శ్రీరాములు, నెట్టికంఠయ్య, తిమ్మయ్య, సూరారెడ్డి పాల్గొన్నారు.

'నాణ్యమైన భోజనం అందించాలి'

దేవనకొండ: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని మధ్యాహ్న భోజన త్రిసభ్య కమిటీ సభ్యులు ఎంపీడీవో మహబూబ్‌బాషా, ఇన్‌చార్జి తహసీల్దార్ పుల్లయ్య, ఎంఈవో యోగానంద నిర్వాహకులను హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వివిధ గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంట ఏజెన్సీ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల, పాఠశాలల హెచ్ఎం, వంట నిర్వాహకులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ కేంద్రాలు సకాలంలో తెరవాలి'



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ తులసమ్మ

మద్దికెర: అంగన్‌వాడీ కేంద్రాలు సకాలంలో తెరవాలని, లేకపోతే చర్యలు తప్పవని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తులసమ్మ హెచ్చరించారు. గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అంగన్‌వాడీ చిన్నారుల పేర్లను ఆధార్‌తొ లింక్ చేయాలని సూచించారు. అలాగే గర్భిణులు, బాలింతల జాబితాలు తయారు చేసి ఆధార్‌లింక్ చేయాలని ఆమె సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సరుకులు ఎంత నిలువ ఉన్నాయో ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. ఉదయం నుంచి సాయంత్రం 4గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రాలు తెరవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోకు సన్మానం

మద్దికెర: ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్‌రాజును పెరవలి సర్పంచ్ వెంకటవర్మ, కార్యదర్శి బొఖారియా గురువారం సన్మానించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో ఉత్తమ అదిధికారిగా ఎంపిక కావడంతో పంచాయతీ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిత్యం సేవలు అందించిన వారికి ఉత్తమ ఫలితాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి'

పత్తికొండటౌన్: పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తోందని, ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో కబీర్ సూచించారు. స్థానిక మన్రోపేట బాలుర పాఠశాలలో ప్రభుత్వం అందించిన నూతన దుస్తులను గురువారం విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదండురలు కూడా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందిస్తోందని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లు, మధ్యాహ్న భోజన పథకాన్ని కల్పించి విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. విద్యార్థులకు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందిరావతి, సౌభాగ్య, కౌలుట్లయ్య, ఇక్బాల్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

బోర్లు వేయడానికి అనుమతి తీసుకోవాలి

● తహసీల్దార్ నరసింహులు

మద్దికెర: మండలంలో వ్యవసాయ రైతులు, గృహ యజమానులు బోర్లు వేయడానికి రెవెన్యూ అధికారుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని తహసీల్దార్ నరసింహులు తెలిపారు. గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ బోర్ల అనుమతి తీసుకోవడం వల్ల రైతులకు మంచి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బోర్లు వేసి నీళ్లు పడకపోతే అలాగే వదిలి వేయడం వల్ల చిన్నారులు అందులో పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఎవరైన సరే బోర్లు వేసిన వెంటనే నీరు పడకపోతే వెంటనే పూడ్చాలని ఆదేశించారు. బోర్లు వేయడానికి వీఆర్వోను సంప్రదించాలని తెలిపారు.

'ప్రజలు సహకరించాలి'

మద్దికెర: మండల కేంద్రంలో గృహాలపై పంచాయతీ సిబ్బంది సర్వే చేస్తున్నారని, ప్రజలు సహకరించాలని ఉప సర్పంచ్ నాగేశ్వరరెడ్డి, కార్యదర్శి నాగభూషణం కోరారు. గురువారం గ్రామసచివాలయంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఇంటిని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది ప్రతి రోజు తమ ఇళ్ల కొలతలను సర్వే చేస్తారని తెలిపారు. పంచాయతీకి ఆదాయాలు సమకూర్చే ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు. ఇప్పటి వరకు 1500 గృహాలకు జియోట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. పంచాయతీ సిబ్బంది వచ్చినప్పుడు గృహ యజమానులు సహకరిస్తే సర్వే మరింత వేగవంతం అవుతుందని అన్నారు. పంచాయతీ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పంచాయతీ నిధులతో అదనపు గదులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

'రాళ్ల సీమగా మార్చిన పాలకులు'



పత్తి పంటను పరిశీలిస్తున్న కరువు బృందం

దేవనకొండ: రాయలసీమను రతనాల సీమగా చేస్తామన్న పాలకులు రాళ్లసీమగా మర్చారని సీపీఐ మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య ఆరోపించారు. కరువు పరిస్థితుల పరిశీలనలో భాగంగా గురువారం అలారుదిన్నె గ్రామ పరిసర ప్రాంతాల్లో పంటలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు అంటే ఇంత నిర్లక్ష్యమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి నంద్యాల ఉప ఎన్నికల్లో ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే కరువు నివారణ చర్యలు చేపట్టి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.20వేలు, పంట సాగు చేయని రైతులకు ఎకరాకు రూ.10వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శి జగన్నాథం, గిడ్డయ్య, రైతు సంఘం నాయకులు జగదీష్, సీపీఐ నాయకులు మద్దిలేటి శెట్టి, శేఖర్, వెంకటేశ్వర్లు, శాంతకుమార్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు'



ఫ్లెక్సీని సీఐకి అందిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

పత్తికొండటౌన్: పిల్లల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులేనని సీఐ విక్రమ్‌సింహ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమఅవార్డునను అందుకున్న సీఐ విక్రమ్‌సింహకు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సీఐ మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో దినదిన అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ప్రపంచంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. ఎస్టీయూ రాష్ట్ర సమితి సభ్యుడు సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు కుంపటి నారాయణ మాట్లాడుతూ సీఐ విక్రమసింహ పత్తికొండలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పోలీస్‌శాఖకే పరిమితం కాకుండా పట్టణంలో ప్రయాణికుల సౌకర్యార్థం, ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు, ఆర్టిస్టు రంగ ప్రచురించిన చట్టం ఎవరి చుట్టం కాదు కానేరాదు అన్న నినాదంతో కూడిన ఫ్లెక్సీని సీఐకి బహూకరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, పేర్లప్ప, నాగేశ్వరరావు, రాజునాయక్, వీరేష్, చెన్నకేశవ, మధుస్వామి, సురేష్ పాల్గొన్నారు.

'ప్రజల ప్రశంసలే నిజమైన అవార్డులు'

పత్తికొండటౌన్: నిజాయితీగా పనిచేసినప్పుడు ప్రజలు మనకు అందించే ప్రశంసలే నిజమైన అవార్డులని తహసీల్దార్ పుల్లయ్య అన్నారు. ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న తహసీల్దార్ పుల్లయ్యను వీఆర్వోలు, డీలర్లు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పుల్లయ్య మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థంగా, బాధ్యతాహితంగా పనిచేసినప్పుడు వారి చూపించే ప్రేమ ఆదరాభిమానాలే మనకు గొప్ప అవార్డులని అన్నారు. అవార్డులతో బాధ్యత మరింత పెరుగుతుందని తహసీల్దార్ పుల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు టీఎండీ హుసేన్, ఆర్ఐ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంతరెడ్డి, వీఆర్వోలు సుధాకర్, సాగర్ రెడ్డి, రంగస్వామి, ఉమన్న, నాగేంద్ర, రామాంజినాయక్, డీలర్లు ప్రసాద్, సోమశేఖర్, భాస్కర్, వీఆర్ఏలు రంగయ్య, కేశన్న, లింగన్న, గోపాల్ పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: ఎస్ఐ

మద్దికెర: వినాయక విగ్రహాల ఏర్పాటు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ అబ్దుల్‌జహీర్ తెలిపారు. గురువారం విలేఖర్లతో మాట్లాడుతూ మండలంలో వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు మీసేవలో చలాన కట్టి ఆ రసీదులను పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాలని ఎస్ఐ అబ్బుల్ జహీర్ తెలిపారు.

'నష్టపోయిన రైతులను ఆదుకోవాలి'



వినతి పత్రం ఇస్తున్న నాయకులు

తుగ్గలి: నిత్యం కరువు కటకాలతో అల్లాడుతున్న నియోజకవర్గాన్ని శాశ్వత కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సీపీఐ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, లోక్‌సత్తా పార్టీ నాయకులు ఆనందాచారి, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రంగారెడ్డి కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రంగస్వామి, వీఆర్వో నాగేంద్రకు వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ 2017లో నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని, అలాగే పంటలు సాగు చేసిన నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేలు, సాగు చేయని రైతులకు రూ.10వేలు పరిహారం అందించాలని కోరారు. అలాగే రైతులకు విత్తనాలను ఉచితంగా అందించాలన్నారు. 60ఏళ్లు పైబడిన రైతులందరికీ ప్రతి నెల ఒక్కొక్కరికి రూ.10వేలు పెన్షన్ అందించాలని కోరారు. రైతులు వర్షాభావ పరిస్థితుల వల్ల అల్లాడుతుంటే ప్రభుత్వం కనీస సహాయక కచర్యాలు కూడా చేపట్టకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో విపక్ష నాయకులు గురుదాసు, ఉమాపతి, శ్రీరాములు, నెట్టికంఠయ్య, తిమ్మయ్య, సూరారెడ్డి పాల్గొన్నారు.

'నాణ్యమైన భోజనం అందించాలి'

దేవనకొండ: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని మధ్యాహ్న భోజన త్రిసభ్య కమిటీ సభ్యులు ఎంపీడీవో మహబూబ్‌బాషా, ఇన్‌చార్జి తహసీల్దార్ పుల్లయ్య, ఎంఈవో యోగానంద నిర్వాహకులను హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వివిధ గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంట ఏజెన్సీ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల, పాఠశాలల హెచ్ఎం, వంట నిర్వాహకులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ కేంద్రాలు సకాలంలో తెరవాలి'

మద్దికెర: అంగన్‌వాడీ కేంద్రాలు సకాలంలో తెరవాలని, లేకపోతే చర్యలు తప్పవని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తులసమ్మ హెచ్చరించారు. గురువారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అంగన్‌వాడీ చిన్నారుల పేర్లను ఆధార్‌తో లింక్ చేయాలని సూచించారు. అలాగే గర్భిణులు, బాలింతల జాబితాలు తయారు చేసి ఆధార్‌లింక్ చేయాలని ఆమె సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సరుకులు ఎంత నిలువ ఉన్నాయో ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. ఉదయం నుంచి సాయంత్రం 4గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రాలు తెరవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ తులసమ్మ

ఇన్‌చార్జి ఎంపీడీవోకు సన్మానం

మద్దికెర: ఇన్‌చార్జి ఎంపీడీవో సుధాకర్‌రాజును పెరవలి సర్పంచ్ వెంకటవర్మ, కార్యదర్శి బొఖారియా గురువారం సన్మానించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో ఉత్తమ అదిధికారిగా ఎంపిక కావడంతో పంచాయతీ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిత్యం సేవలు అందించిన వారికి ఉత్తమ ఫలితాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి'

పత్తికొండటౌన్: పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తోందని, ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో కబీర్ సూచించారు. స్థానిక మన్రోపేట బాలుర పాఠశాలలో ప్రభుత్వం అందించిన నూతన దుస్తులను గురువారం విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదండురలు కూడా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందిస్తోందని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లు, మధ్యాహ్న భోజన పథకాన్ని కల్పించి విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. విద్యార్థులకు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందిరావతి, సౌభాగ్య, కౌలుట్లయ్య, ఇక్బాల్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

బోర్లు వేయడానికి అనుమతి తీసుకోవాలి

● తహసీల్దార్ నరసింహులు

మద్దికెర: మండలంలో వ్యవసాయ రైతులు, గృహ యజమానులు బోర్లు వేయడానికి రెవెన్యూ అధికారుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని తహసీల్దార్ నరసింహులు తెలిపారు. గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ బోర్ల అనుమతి తీసుకోవడం వల్ల రైతులకు మంచి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బోర్లు వేసి నీళ్లు పడకపోతే అలాగే వదిలి వేయడం వల్ల చిన్నారులు అందులో పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఎవరైన సరే బోర్లు వేసిన వెంటనే నీరు పడకపోతే వెంటనే పూడ్చాలని ఆదేశించారు. బోర్లు వేయడానికి వీఆర్వోను సంప్రదించాలని తెలిపారు.

'ప్రజలు సహకరించాలి'

మద్దికెర: మండల కేంద్రంలో గృహాలపై పంచాయతీ సిబ్బంది సర్వే చేస్తున్నారని, ప్రజలు సహకరించాలని ఉప సర్పంచ్ నాగేశ్వరరెడ్డి, కార్యదర్శి నాగభూషణం కోరారు. గురువారం గ్రామసచివాలయంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఇంటిని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది ప్రతి రోజు తమ ఇళ్ల కొలతలను సర్వే చేస్తారని తెలిపారు. పంచాయతీకి ఆదాయాలు సమకూర్చే ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు. ఇప్పటి వరకు 1500 గృహాలకు జియోట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. పంచాయతీ సిబ్బంది వచ్చినప్పుడు గృహ యజమానులు సహకరిస్తే సర్వే మరింత వేగవంతం అవుతుందని అన్నారు. పంచాయతీ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పంచాయతీ నిధులతో అదనపు గదులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

'రాళ్ల సీమగా మార్చిన పాలకులు'



పత్తి పంటను పరిశీలిస్తున్న కరువు బృందం

దేవనకొండ: రాయలసీమను రతనాల సీమగా చేస్తామన్న పాలకులు రాళ్లసీమగా మర్చారని సీపీఐ మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య ఆరోపించారు. కరువు పరిస్థితుల పరిశీలనలో భాగంగా గురువారం అలారుదిన్నె గ్రామ పరిసర ప్రాంతాల్లో పంటలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు అంటే ఇంత నిర్లక్ష్యమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి నంద్యాల ఉప ఎన్నికల్లో ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే కరువు నివారణ చర్యలు చేపట్టి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.20వేలు, పంట సాగు చేయని రైతులకు ఎకరాకు రూ.10వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శి జగన్నాథం, గిడ్డయ్య, రైతు సంఘం నాయకులు జగదీష్, సీపీఐ నాయకులు మద్దిలేటి శెట్టి, శేఖర్, వెంకటేశ్వర్లు, శాంతకుమార్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు'



ఫ్లెక్సీని సీఐకి అందిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

పత్తికొండటౌన్: పిల్లల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులేనని సీఐ విక్రమ్‌సింహ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమఅవార్డునను అందుకున్న సీఐ విక్రమ్‌సింహకు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సీఐ మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో దినదిన అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ప్రపంచంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. ఎస్టీయూ రాష్ట్ర సమితి సభ్యుడు సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు కుంపటి నారాయణ మాట్లాడుతూ సీఐ విక్రమసింహ పత్తికొండలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పోలీస్‌శాఖకే పరిమితం కాకుండా పట్టణంలో ప్రయాణికుల సౌకర్యార్థం, ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు, ఆర్టిస్టు రంగ ప్రచురించిన చట్టం ఎవరి చుట్టం కాదు కానేరాదు అన్న నినాదంతో కూడిన ఫ్లెక్సీని సీఐకి బహూకరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, పేర్లప్ప, నాగేశ్వరరావు, రాజునాయక్, వీరేష్, చెన్నకేశవ, మధుస్వామి, సురేష్ పాల్గొన్నారు.

'ప్రజల ప్రశంసలే నిజమైన అవార్డులు'

పత్తికొండటౌన్: నిజాయితీగా పనిచేసినప్పుడు ప్రజలు మనకు అందించే ప్రశంసలే నిజమైన అవార్డులని తహసీల్దార్ పుల్లయ్య అన్నారు. ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న తహసీల్దార్ పుల్లయ్యను వీఆర్వోలు, డీలర్లు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పుల్లయ్య మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థంగా, బాధ్యతాహితంగా పనిచేసినప్పుడు వారి చూపించే ప్రేమ ఆదరాభిమానాలే మనకు గొప్ప అవార్డులని అన్నారు. అవార్డులతో బాధ్యత మరింత పెరుగుతుందని తహసీల్దార్ పుల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు టీఎండీ హుసేన్, ఆర్ఐ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంతరెడ్డి, వీఆర్వోలు సుధాకర్, సాగర్ రెడ్డి, రంగస్వామి, ఉమన్న, నాగేంద్ర, రామాంజినాయక్, డీలర్లు ప్రసాద్, సోమశేఖర్, భాస్కర్, వీఆర్ఏలు రంగయ్య, కేశన్న, లింగన్న, గోపాల్ పాల్గొన్నారు.

'ఆదినారాయణరెడ్డిని తొలగించాలి'

నందవరం: దళితులపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని పార్టీ నుంచి తొలగించాలని దళిత సంఘం నాయకులు సుందరరాజు, కృష్ణయ్య, భాస్కర్, రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం వారు విలేఖరులతో మాట్లాడుతూ దళితులు శుభ్రంగా ఉండరని, వారు అభివృద్ధి కాకపోవడానికి వారే కారణమన్న మంత్రి వ్యాఖ్యలు సరైనవి కావని అనానరు. గత ఎన్నికల్లో దళితులే వీరికి అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించారని, అటువంటి దళితులను విమర్శించడం సరి కాదన్నారు. వెంటనే మంత్రిని సీఎం, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అరుణ్, రాజులు పాల్గొన్నారు.

మట్టి ప్రతిమలే మేలు..

ఎమ్మిగనూరుటౌన్: వినాయక విగ్రహాలను హానికర రసాయనాలతో తయారు చేస్తుండడంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. వాటిలో వాడిన రసాయనాలు భూగర్భజలాలు, నదుల్లోని నీటిపై ప్రభావం చూపుతుంది. అందుకే ప్రస్తుతం పర్యావరణవేత్తలు మట్టి విగ్రహాలను పూజించాలంటున్నారు. మట్టితో చేసిన విఘ్నేశ్వరుడిని పూజించాలని వేదపండితులు చెబుతున్నారు. పంచ భూతాల్లో ఒకటైన మట్టితో చేసి విగ్రహాలను ప్రాణప్రతిష్ట చేసి పూజలు చేస్తే ఫలితం ఉంటుందని పేర్కొంటున్నారు. పీఓపీతో తయారు చేసిన విగ్రహాలతో సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల కాలుష్యం ఏర్పడే అవకాశముదంటున్నారు.



అమ్మకానికి సిద్దంగా ఉంచిన వినాయక విగ్రహాలు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేటు..

అందరి మేలుకోరి పూజలు చేయాలి. అలాంటిది గణపతికి హానికర రసాయనాలను పూసి పూజలు చేస్తున్నాం. నవరాత్రి ఉత్సవాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇనుము తదితర వస్తువులతో విగ్రహాలను తయారు చేస్తున్నారు, విషతు ల్యమైన రంగులు వేస్తున్నారు. పూజల అనంతరం సమీపంలో ఉన్న చెరువులు, వంకలు, కాలువల్లో నిమజ్జనం చేస్తున్నారు. ఈ విగ్రహాలు నీటిలో కరగకపోగా వాటి నుండి వెలువడే విషపదార్థాలు నీటిలోనే పేరుకుపోతున్నాయి. రంగులు, నీటిని కలుషితం చేస్తున్నాయి. పీఓపీలో లెడ్, కాపర్‌క్లోమియం, క్యాడ్మియం, పాదరసం వంటి హానికర రసాయనాలను కలిపి విగ్రహాలను తయా రు చేస్తున్నారు. విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేసినపుడు ఘన పదార్థాలు వాటిలో పేరుకుపోతున్నాయి. వీటివల్ల అనర్థాలు ఏర్పడే అవకాశం ఉంది.

- రసాయన విగ్రహాలతో పర్యావరణానికి ముపలు
- మట్టి విగ్రహాలే మేలంటున్న నిపుణులు

పీవోపీ విగ్రహాలతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం



ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలతో సమస్యలు. ఈ విగ్రహాలను చెరువులు, వంకలు, వాగుల్లో నిమజ్జనం చేయడం ద్వారా ఆ నీరు విషతుల్యమవుతుంది. ఆ నీటిని తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మట్టి విగ్రహాలను తయారు చేసి వాటికి పూజలు చేసి నిమజ్జనం చేయాలి.

- డాక్టర్ మాలకొండయ్య, ఎమ్మిగనూరు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

మట్టి విగ్రహాలను తయారు చేసేలా స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ప్లాస్టర్‌ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలు వాటివల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించి చైతన్యం తీసుకువచ్చేలా కృషి చేయాల్సిన అవసరముంది.

'సీఐ దైవప్రసాద్ సేవలకు గుర్తింపు


కలెక్టర్, ఎస్పీ నుంచి ప్రశంసా పత్రం అందుకున్న సీఐ

ఎమ్మిగనూరు టౌన్: ప్రజలకుసేవలందించిన ఎమ్మిగనూరు సీఐ ప్రసాద్‌కు కలెక్టర్‌చే ప్రశంసా పత్రం లభించింది. క్రికెట్ బెట్టింగ్, మట్కా నిర్వాహకులను అరెస్టు చేయడమే గాక నకిలీ సర్టిఫికెట్ల కుంభకోణం బయటపెట్టడంలో కీలకపాత్ర వహించినందుకు సీఐకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్‌జెట్టి అవార్డు అందజేసి సత్కరించారు. సీఐ ప్రసాద్ మాట్లాడుతూ అవార్డు రావడం తన బాధ్యతలను మరింత పెంచిందని, భవిష్యత్తులో నిబద్ధతగా పనిచేసి పోలీసుశాఖకు వన్నె తెస్తానన్నారు.

'కౌశ్యప పథకాన్ని వినియోగించుకోండి'

ఎమ్మిగనూరు టౌన్: బ్రహ్మణ కార్పోరేషన్ ప్రవేశపెట్టిన కౌశ్యప పథకాన్ని బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అసెంబ్లీ కో ఆర్డినేటర్ కరుణం నాగభూషణరావు కోరారు. 60సంవత్సరాల నుంచి ఈ పథకం వర్తింస్తుందన్నారు. కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఫోటోలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా కన్వీనర్ కరుణం గురు రాఘవేంద్ర, బ్రాహ్మణ పురోహిత సంఘం కోశాధికారి వేణుగోపాల్, పార్లపల్లి నాగభూషణం పాల్గొన్నారు.

'కరువు రైతును ఆదుకోవాలి'

గోనెగండ్ల: ఖరీఫ్ సీజన్‌లో పంటలను సాగు చేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం అదుకోవాలని సీపీఐ కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం గాజుల దిన్నె ప్రాజెక్టును సందర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పంటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడీపీలో వరద నీరు లేకపోవడంతో సాగునీరందు తుందో లేదో ఆయన అందోళన వ్యక్తం చేశారు. కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు ఆదుకోవాలని కోరారు. నాయకులు రామచంద్ర, మద్దిలేటినాయుడు, జంగం చంద్రయ్య పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

ఎమ్మిగనూరు రూరల్: మండల పరిధిలోని గుడికల్లు గ్రామంలో వెలసిన శ్రీసద్గురు అల్లిపీర దర్గాలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మండలంలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు. స్వామివారికి ఉదయం నుంచే దర్గా నిర్వాహకులు స్వామివారి సమాధిని ప్రత్యేక వస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు.

'వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలి'


ఎంపీడీవో నాగరాజు

గోనెగండ్ల: మండలంలోని ప్రజలందరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో నాగరాజు కోరారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ ఈ ఏడాది డిసెంబర్ నాటికి 8వేల మరుగుదొడ్లు నిర్మించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని, అల్వాల, గోనెగండ్ల, ఐరన్‌బండ, కులమాల, పెద్దమర్రివీడు, ఆగ్రహారం, పెద్దనేల టూరు, గంజహాళ్లిలోమరుగుదొడ్లు నిర్మించు కోవాలన్నారు. ఒక మరుగు దొడ్డి నిర్మాణానికి రూ. 15వేలు మంజూరు చేస్తామన్నారు. మరుగుదొడ్డి నిర్మిం చుకోలేని వారి కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తామని వినియోగించుకోవాలని కోరారు.

'గులాబీ పురుగు నుంచి పత్తిని కాపాడుకోవాలి'



గోనెగండ్ల, నందవరం మండలాల్లో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గోనెగండ్ల/నందవరం: నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో పత్తి సాగు చేశారని పంటలపై గులాబీ రంగు పురుగు సోకిందని ఏడీఏ జమ్మన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దనేలటూరు, కులమాల గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు పంట పొలాల్లో పరిశీలించారు. వారు మాట్లాడుతూ లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకుంటే వీటిని నివారించ వచ్చునన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వేరుశనగ దెబ్బతిందని, వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తే దిగుబడి సాధించవచ్చునన్నారు. అనంతరం లింగాకర్షక బుట్ట పనితీరును చూపించారు. ఏవో సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

నందవరంలో..

పత్తిలో గులాబీ పురుగు సోకకుండా జాగ్రత్త వహించాలని ఏఓ శ్రీనివాసులు రైతులకు సూచించారు. గురువారం పొనకలదిన్నెలో అవగాహన కల్పించారు. పురుగులు సోకకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఏఈవో సురేంద్రగౌడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

'ఉద్యాన పంటలతో ఆర్థిక స్వావలంబన'

గోనెగండ్ల: రైతులు ఉద్యానవన పంటలతో ఆర్థిక స్వాలంభన సాధించవచ్చునని హార్టికల్చర్ ఏవో మంగమ్మ పేర్కొన్నారు. గురువారం గోనెగండ్లలోని హార్టికల్చర్ పొలాల్లో ఆమె రైతులతో సమావేశమైయ్యారు. ముందు జాగ్రత్తలు తీసుకోని పండ్ల తోటలను సాగు చేసుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చునన్నారు. ప్రభుత్వం ప్రోత్సాహం కూడా ఉంటుందని తెలిపారు.

'పోస్టల్ సమస్యలు పరిష్కరించాలి'



సమ్మె చేస్తున్న పోస్టల్ సిబ్బంది

నందవరం: గ్రామీణ ప్రాంత తపాల సిబ్బంది సమస్యలు పరిష్కరించాలంటూ హనుమంతరెడ్డి, రామలింగప్ప, మల్లికార్జున డిమాండ్ చేశారు. గురువారం సమ్మెలో మాట్లాడుతూ ఏఐజీడీహెచ్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలన్నారు. జీడీఎస్‌లకు 8గంటల పని కల్పించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కమలేష్ చంద్ర రిపోర్టును వెంటనే అమలు చేయాలన్నారు.

'విద్యారంగ పరిరక్షణకు ఉద్యమించాలి'

గోనెగండ్ల: విద్యారంగ పరిరక్షణ కోసం విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు రంగస్వామి నాయుడు, కార్యవర్గ సభ్యుడు విజేంద్ర పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, మధ్యాహ్న భోజనం వండేందుకు వంట గదులు లేవన్నారు. దంతో అపరిశుభ్రమైన ఆహారం తిని విదార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోని విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా మహాబూబ్ బాష, అధ్యక్షుడిగా వెంకటే శ్వర్లు, ఉపాధ్యక్షుడిగా హారికృష్ణ, హారిశేఖర్, రఘు, సురేష్, ప్రధాన కార్యదర్శిగా అమృతలతో సభ్యులను ఎన్నుకున్నారు. ఆశోక్, మాలిక్, యల్లప్ప పాల్గొన్నారు.

కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి

- రూ.20వేల పరిహారం ఇవ్వాలి
- సీపీఐ నాయకుల డిమాండ్


ఎండిపోయిన మొక్కలను చూపుతున్న నాయకులు

ఎమ్మిగనూరు: వర్షాలు లేక రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులను అదుకునేందుకు జిల్లా కరువు జిల్లాగా ప్రకటించి అదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ పీజె చంద్రశేఖర్‌రావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు యాత్రలో భాగంగా గురువారం కోడుమూరు, దేవనకొండ, అలూరు, ఆదోని, గోనెగండ్ల మండలాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు జగన్నాథం, గిడ్డయ్య, శ్రీరాములు, మునిస్వామిగౌడు పర్యటించి పంటలను పరిశీలించారు. పట్టణంలో రాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో విలేఖరులతో మాట్లాడుతూ వర్షభావ పరిస్థితులు వల్ల జిల్లాలో రైతులు సాగు చేసిన పంటలన్నీ ఎండిపోతున్నాయని, దీంతో రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. పంటలు సాగు చేసిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 20వేలు, సాగు చేయని రైతుకు ఎకరాకు రూ. 10వేలు నష్ట పరిహారంగా అందించాలని డిమాండ్ చేశారు. సీఎం పర్యటించి కరువు పరిస్థితులను చూడాలన్నారు. ఉప ఎన్నికలు జరుగుతున్న నంద్యాలపై ఉన్న శ్రద్ధ అన్నం పెట్టే రైతు బాగోగులపై ప్రభుత్వానికి లేదని విమర్శించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఈనెల 21న మాజీ ఎంపీ వడ్డె సోభనాథేశ్వరరావు అధ్యక్షతన రాష్ట్రంలోని రైతు సంఘాలు సమావేశమై రైతు రక్షణ కోసం భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయిస్తామన్నారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగన్న, స్థానిక నాయకులు విజేంద్ర, రంగస్వామి పాల్గొన్నారు.

'ఆదినారాయణరెడ్డిని తొలగించాలి'

నందవరం: దళితులపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని పార్టీ నుంచి తొలగించాలని దళిత సంఘం నాయకులు సుందరరాజు, కృష్ణయ్య, భాస్కర్, రవికుమార్ డిమాండ్ చేశారు. గురువారం వారు విలేఖరులతో మాట్లాడుతూ దళితులు శుభ్రంగా ఉండరని, వారు అభివృద్ధి కాకపోవడానికి వారే కారణమన్న మంత్రి వ్యాఖ్యలు సరైనవి కావని అనానరు. గత ఎన్నికల్లో దళితులే వీరికి అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించారని, అటువంటి దళితులను విమర్శించడం సరి కాదన్నారు. వెంటనే మంత్రిని సీఎం, టీడీపీ అధ్యక్షుడు చంద్ర బాబు పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అరుణ్, రాజులు పాల్గొన్నారు.

మట్టి ప్రతిమలే మేలు..

ఎమ్మిగనూరుటౌన్: వినాయక విగ్రహాలను హానికర రసాయనాలతో తయారు చేస్తుండడంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. వాటిలో వాడిన రసాయనాలు భూగర్భజలాలు, నదుల్లోని నీటిపై ప్రభావం చూపుతుంది. అందుకే ప్రస్తుతం పర్యావరణవేత్తలు మట్టి విగ్రహాలను పూజించాలంటున్నారు. మట్టితో చేసిన విఘ్నేశ్వరుడిని పూజించాలని వేదపండితులు చెబుతున్నారు. పంచ భూతాల్లో ఒకటైన మట్టితో చేసి విగ్రహాలను ప్రాణప్రతిష్ఠ చేసి పూజలు చేస్తే ఫలితం ఉంటుందని పేర్కొంటున్నారు. పీఓపీతో తయారు చేసిన విగ్రహాలతో సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల కాలుష్యం ఏర్పడే అవకాశముదంటున్నారు.


అమ్మకానికి సిద్దంగా ఉంచిన వినాయక విగ్రహాలు

- రసాయన విగ్రహాలతో పర్యావరణానికి ముపలు
- మట్టి విగ్రహాలే మేలంటున్న నిపుణులు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేటు..

అందరి మేలుకోరి పూజలు చేయాలి. అలాంటిది గణపతికి హానికర రసాయనాలను పూసి పూజలు చేస్తున్నాం. నవరాత్రి ఉత్సవాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇనుము తదితర వస్తువులతో విగ్రహాలను తయారు చేస్తున్నారు, విషతు ల్యమైన రంగులు వేస్తున్నారు. పూజల అనంతరం సమీపంలో ఉన్న చెరువులు, వంకలు, కాలువల్లో నిమజ్జనం చేస్తున్నారు. ఈ విగ్రహాలు నీటిలో కరగకపోగా వాటి నుండి వెలువడే విషపదార్థాలు నీటిలోనే పేరుకుపోతున్నాయి. రంగులు, నీటిని కలుషితం చేస్తున్నాయి. పీఓపీలో లెడ్, కాపర్‌క్లోమియం, క్యాడ్మియం, పాదరసం వంటి హానికర రసాయనాలను కలిపి విగ్రహాలను తయా రు చేస్తున్నారు. విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేసినపుడు ఘన పదార్థాలు వాటిలో పేరుకుపోతున్నాయి. వీటివల్ల అనర్థాలు ఏర్పడే అవకాశం ఉంది.

పీవోపీ విగ్రహాలతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం



ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలతో సమస్యలు. ఈ విగ్రహాలను చెరువులు, వంకలు, వాగుల్లో నిమజ్జనం చేయడం ద్వారా ఆ నీరు విషతుల్యమవుతుంది. ఆ నీటిని తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మట్టి విగ్రహాలను తయారు చేసి వాటికి పూజలు చేసి నిమజ్జనం చేయాలి.

- డాక్టర్ మాలకొండయ్య, ఎమ్మిగనూరు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

మట్టి విగ్రహాలను తయారు చేసేలా స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ప్లాస్టర్‌ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలు వాటివల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించి చైతన్యం తీసుకువచ్చేలా కృషి చేయాల్సిన అవసరముంది.

'కరువు రైతును ఆదుకోవాలి'

గోనెగండ్ల: ఖరీఫ్ సీజన్‌లో పంటలను సాగు చేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం అదుకోవాలని సీపీఐ కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం గాజుల దిన్నె ప్రాజెక్టును సందర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పంటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడీపీలో వరద నీరు లేకపోవడంతో సాగునీరందు తుందో లేదో ఆయన అందోళన వ్యక్తం చేశారు. కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు ఆదుకోవాలని కోరారు. నాయకులు రామచంద్ర, మద్దిలేటినాయుడు, జంగం చంద్రయ్య పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

ఎమ్మిగనూరు రూరల్: మండల పరిధిలోని గుడికల్లు గ్రామంలో వెలసిన శ్రీసద్గురు అల్లిపీర దర్గాలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మండలంలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు. స్వామివారికి ఉదయం నుంచే దర్గా నిర్వాహకులు స్వామివారి సమాధిని ప్రత్యేక వస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు.

'వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలి'


ఎంపీడీవో నాగరాజు

గోనెగండ్ల: మండలంలోని ప్రజలందరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో నాగరాజు కోరారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ ఈ ఏడాది డిసెంబర్ నాటికి 8వేల మరుగుదొడ్లు నిర్మించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని, అల్వాల, గోనెగండ్ల, ఐరన్‌బండ, కులమాల, పెద్దమర్రివీడు, ఆగ్రహారం, పెద్దనేల టూరు, గంజహాళ్లిలోమరుగుదొడ్లు నిర్మించు కోవాలన్నారు. ఒక మరుగు దొడ్డి నిర్మాణానికి రూ. 15వేలు మంజూరు చేస్తామన్నారు. మరుగుదొడ్డి నిర్మిం చుకోలేని వారి కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తామని వినియోగించుకోవాలని కోరారు.

'గులాబీ పురుగు నుంచి పత్తిని కాపాడుకోవాలి'


గోనెగండ్ల, నందవరం మండలాల్లో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గోనెగండ్ల/నందవరం: నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో పత్తి సాగు చేశారని పంటలపై గులాబీ రంగు పురుగు సోకిందని ఏడీఏ జమ్మన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దనేలటూరు, కులమాల గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు పంట పొలాల్లో పరిశీలించారు. వారు మాట్లాడుతూ లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకుంటే వీటిని నివారించ వచ్చునన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వేరుశనగ దెబ్బతిందని, వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తే దిగుబడి సాధించవచ్చునన్నారు. అనంతరం లింగాకర్షక బుట్ట పనితీరును చూపించారు. ఏవో సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

నందవరంలో..

పత్తిలో గులాబీ పురుగు సోకకుండా జాగ్రత్త వహించాలని ఏఓ శ్రీనివాసులు రైతులకు సూచించారు. గురువారం పొనకలదిన్నెలో అవగాహన కల్పించారు. పురుగులు సోకకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఏఈవో సురేంద్రగౌడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి

- రూ.20వేల పరిహారం ఇవ్వాలి
- సీపీఐ నాయకుల డిమాండ్


ఎండిపోయిన మొక్కలను చూపుతున్న నాయకులు

ఎమ్మిగనూరు: వర్షాలు లేక రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులను అదుకునేందుకు జిల్లా కరువు జిల్లాగా ప్రకటించి అదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ పీజె చంద్రశేఖర్‌రావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు యాత్రలో భాగంగా గురువారం కోడుమూరు, దేవనకొండ, అలూరు, ఆదోని, గోనెగండ్ల మండలాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు జగన్నాథం, గిడ్డయ్య, శ్రీరాములు, మునిస్వామిగౌడు పర్యటించి పంటలను పరిశీలించారు. పట్టణంలో రాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో విలేఖరులతో మాట్లాడుతూ వర్షభావ పరిస్థితులు వల్ల జిల్లాలో రైతులు సాగు చేసిన పంటలన్నీ ఎండిపోతున్నాయని, దీంతో రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. పంటలు సాగు చేసిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 20వేలు, సాగు చేయని రైతుకు ఎకరాకు రూ. 10వేలు నష్ట పరిహారంగా అందించాలని డిమాండ్ చేశారు. సీఎం పర్యటించి కరువు పరిస్థితులను చూడాలన్నారు. ఉప ఎన్నికలు జరుగుతున్న నంద్యాలపై ఉన్న శ్రద్ధ అన్నం పెట్టే రైతు బాగోగులపై ప్రభుత్వానికి లేదని విమర్శించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఈనెల 21న మాజీ ఎంపీ వడ్డె సోభనాధేశ్వరరావు అధ్యక్షతన రాష్ట్రంలోని రైతు సంఘాలు సమావేశమై రైతు రక్షణ కోసం భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయిస్తామన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగన్న, స్థానిక నాయకులు విజేంద్ర, రంగస్వామి పాల్గొన్నారు.

సీఐ దైవప్రసాద్ సేవలకు గుర్తింపు


కలెక్టర్, ఎస్పీ నుంచి ప్రశంసా పత్రం అందుకున్న సీఐ

ఎమ్మిగనూరు టౌన్: ప్రజలకుసేవలందించిన ఎమ్మిగనూరు సీఐ ప్రసాద్‌కు కలెక్టర్‌చే ప్రశంసా పత్రం లభించింది. క్రికెట్ బెట్టింగ్, మట్కా నిర్వాహకులను అరెస్టు చేయడమే గాక నకిలీ సర్టిఫికెట్ల కుంభకోణం బయటపెట్టడంలో కీలకపాత్ర వహించినందుకు సీఐకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్‌జెట్టి అవార్డు అందజేసి సత్కరించారు. సీఐ ప్రసాద్ మాట్లాడుతూ అవార్డు రావడం తన బాధ్యతలను మరింత పెంచిందని, భవిష్యత్తులో నిబద్ధతగా పనిచేసి పోలీసుశాఖకు వన్నె తెస్తానన్నారు.

'కౌశ్యప పథకాన్ని వినియోగించుకోండి'

ఎమ్మిగనూరు టౌన్: బ్రహ్మణ కార్పోరేషన్ ప్రవేశపెట్టిన కౌశ్యప పథకాన్ని బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని ఎపీ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అసెంబ్లీ కో ఆర్డినేటర్ కరుణం నాగభూషణరావు కోరారు. 60సంవత్సరాల నుంచి ఈ పథకం వర్తిస్తుందన్నారు. కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఫోటోలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా కన్వీనర్ కరుణం గురు రాఘవేంద్ర, బ్రాహ్మణ పురోహిత సంఘం కోశాధికారి వేణుగోపాల్, పార్లపల్లి నాగభూషణం పాల్గొన్నారు.

'ఉద్యాన పంటలతో ఆర్థిక స్వావలంబన'

గోనెగండ్ల: రైతులు ఉద్యానవన పంటలతో ఆర్థిక స్వాలంభన సాధించవచ్చునని హార్టికల్చర్ ఏవో మంగమ్మ పేర్కొన్నారు. గురువారం గోనెగండ్లలోని హార్టికల్చర్ పొలాల్లో ఆమె రైతులతో సమావేశమైయ్యారు. ముందు జాగ్రత్తలు తీసుకోని పండ్ల తోటలను సాగు చేసుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చునన్నారు. ప్రభుత్వం ప్రోత్సాహం కూడా ఉంటుందని తెలిపారు.

'పోస్టల్ సమస్యలు పరిష్కరించాలి'


సమ్మె చేస్తున్న పోస్టల్ సిబ్బంది

నందవరం: గ్రామీణ ప్రాంత తపాల సిబ్బంది సమస్యలు పరిష్కరించాలంటూ హనుమంతరెడ్డి, రామలింగప్ప, మల్లికార్జున డిమాండ్ చేశారు. గురువారం సమ్మెలో మాట్లాడుతూ ఏఐజీడీహెచ్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలన్నారు. జీడీఎస్‌లకు 8గంటల పని కల్పించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కమలేష్ చంద్ర రిపోర్టును వెంటనే అమలు చేయాలన్నారు.

'విద్యారంగ పరిరక్షణకు ఉద్యమించాలి'

గోనెగండ్ల: విద్యారంగ పరిరక్షణ కోసం విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు రంగస్వామి నాయుడు, కార్యవర్గ సభ్యుడు విజేంద్ర పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, మధ్యాహ్న భోజనం వండేందుకు వంట గదులు లేవన్నారు. దంతో అపరిశుభ్రమైన ఆహారం తిని విదార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకోని విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా మహబూబ్ బాష, అధ్యక్షుడిగా వెంకటే శ్వర్లు, ఉపాధ్యక్షుడిగా హరికృష్ణ, హరిశేఖర్, రఘు, సురేష్, ప్రధాన కార్యదర్శిగా అమృతలతో సభ్యులను ఎన్నుకున్నారు. ఆశోక్, మాలిక్, యల్లప్ప పాల్గొన్నారు.